అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 16-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 135 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

నోయిడాలో కిసాన్ మహాపంచాయత్



వివరాలు 6లో

ఢిల్లీకి కర్నాటకం

సీఎం పదవిపై వీడని సస్పెన్స్ రేసులో డీకే, సిద్ధరామయ్య



- హస్తినలోనే సిద్ధరామయ్య మకాం
- నేడు ఢిల్లీకి ట్రబుల్ షూటర్?

న్యూఢిల్లీ : కర్నాటక తదుపరి సీఎం ఎవరనేదానిపై ఇంకా సస్పెన్స్ వీడలేదు. సీఎం ఎంపిక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానాన్ని చేసింది. దీంతో కర్నాటక రాజకీయం ఢిల్లీకి మారింది. సీఎం ఎంపిక విషయంలో రాష్ట్రానికి వచ్చి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్న పార్టీ కేంద్ర పరిశీలకులు నివేదికతో ఢిల్లీ వెళ్లారు. ఆ నివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అందజేసినట్టు తెలిసింది. అయితే సీఎం ఎంపికను ఖరారు చేయడానికి ఖర్గే.. యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలవనున్నారు. నేటి (మంగళవారం) సాయంత్రం వరకు సీఎం ఎవరనేదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

సిద్ధరామయ్య ప్రయత్నాలు

ప్రస్తుతం సీఎం రేసులో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్నాటక పీసీసీ చీఫ్ డి.కె. శివకుమార్‌లు ఉన్నారు. కాగా, కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని కలవడానికి సిద్ధరామయ్య సోమవారం మధ్యాహ్నమే బెంగళూరులోని తన నివాసం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోనే ఉన్నారు. కాంగ్రెస్ నాయకుడు సుబోధ్ కాంత్ సహాయ్‌తో ఆయన సమావేశమయ్యారు. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య తన వంతు 2లో..

కాయ్ రాజా కాయ్

నెట్టింట బెట్టింగ్ దందా

బీసీసీఐ ప్రెసిడెంట్‌గా రోజర్ బిన్ని, సెక్రటరీగా హోంమంత్రి అమిత్ షా కుమారుడు జై షా బాధ్యతలు స్వీకరించాక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 16వ సీజన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పంట పండుతోంది. రూ.కోట్లలో బెట్టింగ్‌లకు పాల్పడుతూ యువత గుల్లవుతోంది. చివరికి మహిళలు సైతం బెట్టింగ్ ఊబిలో కూరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆఫ్‌లైన్ బెట్టింగ్‌రాయుళ్లపై పోలీసు నిఘా ఉన్నా ఆన్‌లైన్ యాప్‌లపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో యువత చిత్తవుతున్నారు. రూ.లక్షల్లో అప్పులు తెచ్చి మరీ ఈ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. పైగా ఈ యాప్‌లను ప్రముఖ క్రికెటర్లు ప్రమోట్ చేస్తుండటంతో వెర్రి వ్యామోహంలో యూత్ కొట్టుకుపోతుంది. యూపీఐ, జీ పే, ఫోన్ పే, పేటీఎం, వీసా, మాస్టర్ కార్డు.. ద్వారా డిజిటల్ బెట్టింగ్ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉండటంతో బెట్టింగ్ మోజులో పడి యూత్ లూటీ అవుతోంది. ఖమ్మం, కరీంనగర్ వంటి ప్రధాన పట్టణాలతోపాటు ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలన్నీ ఈ బెట్టింగ్‌లకు కేంద్రాలుగా మారాయి.

- బిన్ని, జై షా హయాంలో ఆన్‌లైన్ క్రికెట్ యాప్‌ల జోరు
- ఐపీఎల్‌లో కాసుల గలగల... కోట్లలో దోపిడీ
- పోలీసుల నిఘా వైఫల్యం
- మెట్రోసిటీల్లో బుకీలు
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎలా వీలైతే అలా..





నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గెట్ బోనస్ పేరుతో అనేక యాప్‌లు పుట్టుకొచ్చాయి. ఒకింత బెట్టింగ్ పెట్టి.. మూడింతలు సంపాదించొచ్చనే ప్రచారంతో ఆకట్టుకుంటున్నాయి. 10 క్రిక్, 7 క్రిక్, ఫ్లే స్ట్రెయిర్, లీఆన్, కాసినో దేస్, క్రిక్‌బాబా, 4రాబెట్, విన్‌డాడీ, రాజా బెట్స్, మెగా పారీ, 22 బెట్, బ్లూ చిప్, బెట్ టిల్ట్, బెట్ వే, పారీ మ్యాచ్, 1ఎక్స్‌బెట్, బెట్ 818, గురుబాయ్, డ్రీమ్ 11.. ఇవే కాదు ఇంకా వందల సంస్థలు రకరకాల బెట్టింగ్ ఆఫర్‌లతో యూత్‌ను మాయచేసి దోచేస్తున్నాయి. రోజువారీ కూలి పనిచేసుకునే యువత మొదలు ప్రభుత్వ, ప్రయివేటు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరకు ఈ బెట్టింగ్ మాయలో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. చైన్‌సిస్టమ్ ద్వారా ఒకరి నుంచి మరొకరు ఐడీలు తీసుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. ఇవన్నీ అధికారిక బెట్టింగ్ సంస్థలు కావడంతో యువత ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకొని రూ.వందల నుంచి రూ.లక్షల వరకు కోల్పోతున్నారు.

బురిడీ కొట్టిస్తున్న బుకీలు

ముఖ్యంగా బెట్టింగ్‌లో బుకీల మాయాజాలం కొనసాగుతోంది. బాల్ బాల్‌కు బెట్టింగ్.. మ్యాచ్ ఎవరు గెలుస్తారు..? ఏ బ్యాట్స్‌మెన్ ఎన్ని పరుగులు చేస్తాడు..? ఏ బౌలర్ ఎన్ని వికెట్లు పడగొడతాడు..? ఏ ఓవర్‌లో వికెట్ పడుతుంది..? మొదట బ్యాటింగ్ చేసిన జట్టు ఎన్ని పరుగులు చేస్తుంది..? ఇలా ఒకటేమిటి ఒక్క మ్యాచ్‌కు సంబంధించే అనేక రకాలుగా బెట్టింగ్ తంతు కొనసాగుతోంది. ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు రూపాయికి పది రూపాయలు ఇస్తామని చెప్పి బెట్టింగ్ ఊబీలోకి దించుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత పొద్దస్తమానం కష్టపడి సాయంత్రమైతే చాలు బెట్టింగ్ 2లో..

గల్లీ నుంచి ఢిల్లీకి పాకిన దందా...

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్‌గా పేరొందిన ఐపీఎల్... ఆటగాళ్లకు, ఫ్రాంఛైజీలకు కాసుల వర్షం కురిపిస్తుండగా క్రికెట్‌ను ఆరాధించే యువత పాలిట శాపంగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఇది పాకింది. ఎక్కడో ముంబై, ఢిల్లీ, పుణెలాంటి రాష్ట్రాల్లో కూర్చుని మన రెండు తెలుగు రాష్ట్రాల్లోని వారితో ఫోన్‌లో సంభాషిస్తూ రూ. కోట్లలో గుట్టు చప్పుడు కాకుండా ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా బుకీలు కాజేస్తున్నారు. బెట్టింగ్ ద్వారా బుకీలు దోచుకోవడం తప్ప ఒక్కరూ సంపాదించింది లేదు.

యాప్‌లను నియంత్రించలేం..

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ ఏదైనా నిఘా పెడుతున్నాం. మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటున్నాం. అయితే బెట్టింగ్ యాప్‌లపై పోలీసు నియంత్రణ ఏమీ ఉండదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలో ఇవి ఉంటాయి కాబట్టి మేము ఏమీ చేయలేం.

- వై.వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ, ఖమ్మం

నిరుద్యోగులను మోసం చేసిందే మోడీ

తొమ్మిదేండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఏవీ..?

- బీజేపీ నాయకులకు దమ్ముంటే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ సుస్థిరపాలనతో పెట్టుబడుల వెల్లువ
- రాబోయే ఎన్నికల్లో 100 సీట్లతో హ్యాట్రిక్ పక్కా
- ఫ్యాక్స్‌కాన్ కంపెనీతో 40 వేల మందికి ఉపాధి : ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్
- రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఫ్యాక్స్‌కాన్ కంపెనీ నిర్మాణాలకు శంకుస్థాపన



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, తొమ్మిదేండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ మార్చ్ చేస్తున్న బీజేపీ నాయకులు దమ్ముంటే మోడీపై నిరుద్యోగ ...5లో

కార్పొరేట్, మత శక్తులకు గుణపాఠం

- కర్నాటక ఫలితాలపై ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- 'ఉపాధి', ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగు కోసం దేశవ్యాప్త ఉద్యమం



వివరాలు 5లో..

17న బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశాన్ని మే 17న (బుధవారం) నిర్వహించనున్నది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభాపక్షం, పార్లమెంటరీ పార్టీ సమావేశం కానున్నాయి. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు హాజరు కానున్నారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరిపేలా.. ఆ సమావేశంలో కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలపై చర్చించే అవకాశం ఉంది. నవంబర్ లేదా డిసెంబర్ నెలలో ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఎన్నికల రోడ్ మ్యాప్‌పై చర్చించవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

ఆ ఘర్షణలు బీజేపీ కుట్రే

లీసెస్టర్‌లో మైనారిటీలపై దాడులకు ప్రేరేపించారు

- దుష్ప్రచారాలతో విద్వేషాలు రేకెత్తించారు
- 'డెయిలీ మెయిల్' సంచలన కథనం



లండన్ : గత సంవత్సరం బ్రిటన్‌లోని లీసెస్టర్‌లో జరిగిన హింసాత్మక జాతి ఘర్షణలకు బీజేపీయే కారణమంటూ డెయిలీ మెయిల్ పత్రిక సంచలనాత్మక కథనాన్ని ప్రచురించింది. వారాంతంలో ప్రచురితమైన ఈ వార్త ప్రకారం... బీజేపీ ప్రవచించే హిందూ జాతీయతావాదం, మతపరమైన, జాతిపరమైన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటోంది. సమాజంలో తీవ్ర అశాంతిని సృష్టిస్తున్నది. దీనిలో భాగంగానే... గత వేసవిలో ముస్లిం యువతతో ఘర్షణలకు దిగాల్సిందిగా బీజేపీకి సన్నిహితంగా ఉండే శక్తులు బ్రిటన్‌లోని హిందువులను ప్రేరేపించారు. ఈ శక్తులు క్లోజ్ వాట్సప్ గ్రూపులను ఉపయోగించుకొని, హిందూ నిరసనకారులను సమీకరించి, వారు వీధుల్లోకి వచ్చేలా ప్రోత్సహించారనడానికి ఆధారాలు ఉన్నాయని బ్రిటన్ భద్రతా దళానికి చెందిన సభ్యుడొకరు తెలిపారు. భారత హిందూ జాతీయతావాదులు ప్రైవేటు సోషల్ మీడియా పోస్టులను వినియోగించడం బ్రిటన్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే అవుతుందని ఆయన హెచ్చరించారు. 'ఇప్పటి వరకూ ఈ తరహా రాజకీయాలు గుజరాత్‌కే పరిమితమయ్యాయి. తమ పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీలు ఈ ఎత్తుగడలు అవలంబించాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ...5లో

ఖర్గేకు సమన్లు

భజరంగ్‌దళ్ కేసులో జారీచేసిన పంజాబ్ కోర్టు



పంజాబ్ : రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పంజాబ్ కోర్టు సమన్లు జారీ చేసింది. జులై 10న కోర్టు ముందు హాజరుకావాలని సంగ్రూర్ జిల్లా కోర్టు ఖర్గేను ఆదేశించింది. ఇటీవల జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ విశ్వహిందూ పరిషత్ యువజన విభాగమైన భజరంగ్ దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. భజరంగ్ దళ్ అని పేరు పెట్టి, కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో మెజారిటీ లేదా మైనారిటీ వర్గాల మధ్య శత్రుత్వం లేదా ద్వేషాన్ని ప్రోత్సహించే సంస్థలను నిషేధిస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిషేధిత ఇస్లామిక్ సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో భజరంగ్‌దళ్‌ను పోల్చినందుకు 5లో..

మండుటెండలు

45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

భానుడి ప్రతాపంతో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్ర ఉక్కపోత ఉండటంతో వాతావరణ శాఖ చెబుతున్నదానికంటే ఒకటెండ్రు డిగ్రీల ఎండ ఎక్కువే ఉన్న భావన కలుగుతున్నది. సోమవారం నాడు నల్లగొండ జిల్లా దామరచర్లలో అత్యధికంగా 45.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. రాబోయే ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే రీతిలో ఉంటాయనీ, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటడంతో మధ్యాహ్నం పూట వేడిగాల్పులు వీస్తున్నాయి. వీటి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశముంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాల్లో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే గానీ పనుల మీద బయటకు వెళ్లొద్దనీ, చిన్నపిల్లలు, వృద్ధులు విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఓవైపు విపరీతమైన ఎండలు, మరోవైపు తీవ్ర ఉక్కపోతతో వడదెబ్బ కేసులు పెరుగుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో ఓ కానిస్టేబుల్ వడదెబ్బతో చనిపోయారు.

పేదల ఇండ్లు నేలమట్టం

ఐలాపురం, ఐలాపురం తండాలో వెయ్యి ఇండ్ల కూల్చివేత

- కొనుక్కున్న స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలు
- ఇంటి నెంబర్ ఇచ్చి పన్ను వసూలు చేసిన గ్రామ పంచాయతీలు
- ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలేసి ఇంటికి మీటర్లు పెట్టిన విద్యుత్ శాఖ
- అసైన్డ్ భూమైతే.. అనుమతులెట్లా ఇచ్చారని బాధితుల ప్రశ్న..



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వారంతా పేదలు.. కయాకష్టం చేసి దాచుకున్న డబ్బుతో ఇంటి స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు.. వారికి గ్రామ పంచాయతీ ఇంటి నెంబర్లు ఇచ్చింది.. ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారు. విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలేసింది. దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఇంటి మీటర్లు ఇచ్చారు. కాలనీల్లో రోడ్లు వేశారు. గుడి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. అసైన్డ్ భూమిని వెంచర్లు చేసి ప్లాట్లు అమ్మే సంగతి పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ, వీఆర్ఏలకే కాదు సర్పంచ్, రెవెన్యూ అధికారులు, పోలీసులు, ఎమ్మెల్యే వరకు అందరికీ తెలుసు. ఎనిమిదేండ్లు కావస్తున్నా ఏనాడూ అడ్డుకోని అధికార యంత్రాంగం అర్ధరాత్రి వచ్చి ఇండ్లను నేలమట్టం చేసింది. దాంతో 2లో..

వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు...

కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిబంధనలు బేఖాతర్

- నారాయణ కాలేజీ యాజమాన్యం మరింత దూకుడు
- ఫస్టియర్ విద్యార్థులకూ బోధన షురూ
- చోద్యం చూస్తున్న ఇంటర్ బోర్డు
- గుర్తింపు రద్దు చేయాల్సిందే : ఎస్ఎఫ్ఐ డిమాండ్







నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు పాతరేస్తున్నాయి. వేసవి సెలవుల్లో ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించొద్దంటూ ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. కానీ వాటిని కార్పొరేట్ విద్యాసంస్థలు బేఖాతర్ చేస్తున్నాయి. వేసవి సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా తరగతులను నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్‌లోని దిల్‌షుక్‌నగర్, హిమాయత్‌నగర్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని కాలేజీల్లో తరగతులు సాగుతున్నట్టు సమాచారం. ఈ విషయంలో కాలేజీ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నది. అక్రమ పద్ధతులకు పాల్పడుతున్నది. వేసవి సెలవుల్లో ఆడుతూ పాడుతూ గడపాల్సిన విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నది. మానసిక ఉల్లాసం లేకుండా చేస్తున్నది. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. కానీ నారాయణ విద్యాసంస్థలో అడ్మిషన్ల ప్రక్రియ గతేడాది డిసెంబర్ నుంచే ప్రారంభమైంది. ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ విద్యార్థులకు గాలం వేస్తున్నది. ముందే సీటు రిజర్వ్ చేసుకుంటే రాయితీలు కల్పిస్తామంటూ పీఆర్వోల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నది. దీంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీట్లను ముందే రిజర్వ్ చేసుకుంటున్నారు. అయితే పదో తరగతి ఫలితాలు రాకముందు నుంచే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిసింది. గతంలోనూ వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించిన కాలేజీలపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకున్నది. అయినా ఏటా నిబంధనలకు విరుద్ధంగా తరగతులను నిర్వహించడం షరామామూలుగా సాగుతున్నది. బోర్డు నిబంధనలను, ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముందుకు సాగుతుండడం గమనార్హం. నిబంధనలను 5లో..

పేదల ఇండ్లు నేలమట్టం

(మొదటిపేజీ తరువాయి)

ప్లాట్‌కొని ఇండ్లు కట్టుకున్న వేలాది మంది రోడ్డున పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం, ఐలాపురం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 119లో సుమారు 1200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గిరిజనులకు అప్పట్లో కొంత భూమిని అసైన్డ్ చేయగా.. వారు ఆ భూముల్ని సాగు చేసుకున్నారు. అమీన్‌పూర్ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. మున్సిపాలిటీ పక్కనే ఐలాపురం, ఐలాపురం తండా గ్రామాలున్నాయి. అక్కడ గజం స్థలం ధర రూ.50 వేలపైనే ఉంది. గిరిజనులు తమకు అసైన్డ్ చేసిన భూముల్ని కుటుంబ ఆర్థిక అవసరాలు బాగలేక పిల్లల చదువులు, పెళ్లిండ్ల కోసం అమ్ముకున్నారు. వాటిని కొందరు రియల్టర్లు ప్లాట్లుగా చేసి విక్రయించారు. ఎనిమిదేండ్లుగా ఆ రెండు గ్రామ పంచాయతీల పరిధిలో ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. మొదట్లో గజం ధర రూ.2 వేలుండేది. ఇప్పుడు రూ.10 వేలైంది. ఏపీ, తెలంగాణకు చెందిన పలు జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వలసలొచ్చి బతుకుతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లు, చిరువ్యాపారాలు చేసే వాళ్ళు, కంపెనీలు, ఇండ్లల్లో పనిచేసే వాళ్లు అక్కడ ఇంటి స్థలం కొనుగోలు చేశారు. చాలా ఏండ్ల పాటు ఎవరూ అభ్యంతరం తెలపలేదు. దాంతో వారంతా స్వంత ఇండ్లను నిర్మించుకున్నారు. ఇండ్లు కట్టుకున్న వారిలో 60 శాతం మంది పాలమూరు ప్రాంతానికి చెందిన పేదలే ఉన్నారు.

చీకట్లో ఇండ్లు నేలమట్టం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్ ఆదేశాల మేరకు అమీన్‌పూర్ తహసీల్దార్ దశరథతో పాటు మరో పది మంది తహసీల్దార్లు, పోలీసులు గత శనివారం రాత్రి జేసీబీ, ఇటాచీలను పెట్టి పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చి వేశారు. ఎలాంటి నోటీసులూ, ముందుస్తు సమాచారం ఇవ్వకుండానే ఇండ్లను కూల్చివేయడంతో నివాసముండే వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఐలాపురం రోడ్డు వైపున ఉన్న ఇండ్లన్నీ ప్రస్తుతం నేలమట్టమయ్యాయి. ఐలాపురం తండాలో ఇండ్లు కట్టుకున్న నిరుపేదల్లో. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆటో, క్యాబ్, ఇతర వాహన డ్రైవర్లు ఉన్నారు. వారి సొంత ఊర్లో ఉన్న భూములు ప్రాజెక్టు కింద ముంపునకు పోవడంతో ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం డబ్బులు తెచ్చి ప్లాట్లు కొని ఇండ్లు కట్టుకున్నారు. వాళ్ల ఇండ్లను నేలమట్టం చేసే సరికి గుండెలవిసేలా రోధిస్తున్నారు.

ఎనిమిదేండ్లుగా అందరికీ తెలిసే జరుగుతుంది

ఐలాపురం, ఐలాపురం తండా గ్రామ పంచాయతీల్లో అసైన్డ్ భూముల్ని వెంచర్లు చేసి అమ్ముతున్న విషయం అందరికీ తెలుసు. స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, అధికార పార్టీ నాయకులు ముందుండి గిరిజన రైతుల భూముల్ని అమ్మిచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. మధ్యవర్తులు రియల్టర్లుగా మారి వివిధ ప్రాంతాల నుంచి వలసొచ్చి బతుకుతున్న పేదలను నమ్మించి తక్కువ ధరకే ఇస్తున్నామంటూ కట్టబెట్టారు. పట్టా భూములు గజం ధర రూ.50 వేలు ఉండగా అసైన్డ్ భూముల్లో పది వేలకే వస్తుందన్న ఆశతో పేదలు కష్టపడి పోగేసుకున్న సొమ్ముతో ప్లాట్లు కొన్నారు. భూములు మావే అంటూ రైతులు, మేం అండగా ఉంటాం ఎవరూ రారని చెప్పి స్థానిక నాయకులను నమ్మించి ప్లాట్లను కట్టబెట్టారు. వీఆర్‌ఓ, వీఆర్‌ఎలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అసైన్డ్ భూముల అమ్మకాలు జరుగుతుంటే ఏనాడూ అడ్డుకోలేదు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే వరకు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ప్లాట్ల క్రయవిక్రయాలు జరిగాయని వారు చెబుతున్నారు.

అసైన్డ్ భూమైతే అనుమతులెట్లిచ్చిండ్రు

అసైన్డ్ భూముల్లో ఇండ్లు కట్టుకోవడం నేరమని అధికారులు మా ఇండ్లు కూల్చివేశారు. అసైన్డ్ భూములైతే అనుమతులు ఎట్లా ఇచ్చారని బాధితులు నిలదీస్తున్నారు. ఎనిమిదేండ్లుగా ప్లాట్ల కొనుగోళ్లు జరుగుతున్నా పట్టించుకోలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో అసైన్డ్ భూముల్లో కట్టుకున్న ఇండ్లకు గ్రామ పంచాయతీ నుంచి ఇంటి నెంబర్ ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శి పంచాయతీ రికార్డుల్లో పేరు నమోదు చేశారు. అట్టి నెంబర్‌తో ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. ఇల్లు కట్టుకుని కరెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ శాఖ అధికారులు ఐలాపురం తండాలో ట్రాన్స్‌ఫార్మర్ వేశారు. కరెంట్ స్తంబాలు నాటి విద్యుత్ లైన్ వేశారు. కాలనీలో రోడ్లు వేసింద్రు.. అని వివరించారు.

59 జీవో కింద క్రమబద్ధీకరణ చేయాలి: నర్సింహ, బాధితుడు, ఐలాపురం తండా

ప్రభుత్వం 59 జీవో కింద తమ ప్లాట్లను కూడా క్రమబద్ధీకరణ చేయాలి. ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకుంటే నామినల్ ఫీజుతో రెగ్యులర్ చేస్తున్న ప్రభుత్వం తమ ఇండ్లను మాత్రం ఎందుకు కూల్చి వేస్తుంది. నిరుపేదలమైన తాము తక్కువ ధరకు ప్లాట్లు ఇస్తుంటే కొనుగోలు చేశాం. అప్పులు చేసి ఇళ్ల కట్టుకున్నం. అర్ధరాత్రి వచ్చి కూలగొట్టి రోడ్డున పడేసింద్రు. మాకు కోర్టు వివాదాలు తెల్వదు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలి. వందల కుటుంబాలు వీధిన పడ్డాయి. జీవితాంతం కష్టపడి పోగేసిన సొమ్ముతో కట్టిన ఇంటిని నేలపాలు చేసింద్రు. మా కుటుంబాలు బతికేదెట్ల. అప్పుడే వద్దని చెబితే మేం కొనేవాళ్లం కాదు.

ఎటువంటి అనుమతుల్లేవు: దశరథ, తహసీల్దార్, అమీన్‌పూర్

ఐలాపూర్, తండా భూములు కోర్టు పరిధిలో ఉన్నాయి. అక్కడ ఎలాంటి నిర్మాణాలూ చేయడానికి వీల్లేదు. అక్రమ లేవుట్లలో ప్లాట్లు కొని ప్రజలు ఇబ్బంది పడొద్దు. వివాదాస్పద భూముల్లో ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

బాధితులకు న్యాయం చేయాలి: నర్సింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

ఐలాపురం, ఐలాపురం తండాలోని అసైన్డ్ భూముల్లో ప్లాట్లుకొని ఇండ్లు కట్టుకున్న పేదలకు న్యాయం చేయాలి. అక్కడ ప్లాట్ల విక్రయాలు జరిగింది. ఇండ్లు కట్టుకున్న విషయాలన్నీ అధికారులకు తెలుసు. ఎప్పటి నుంచో నిర్మాణాలు జరుగుతున్నా ఏనాడూ అడ్డుకోలేదు. పైగా ఇంటి నెంబర్, కరెంట్ మీటర్లు ఇచ్చింద్రు. మధ్యవర్తుల మాటలు నమ్మి పేదలు ఇండ్లు కట్టుకున్నారు. వారి ఇండ్లను కూల్చివేయడం వల్ల లక్షల్లో నష్టపోయారు. వారందరికీ న్యాయం చేయాలి. ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠినంగా ఉండటమంటే ఇండ్లు కట్టిన తర్వాత కూల్చివేయడం కాదు. ముందే భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలి. పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మరో పక్క కట్టుకున్న ఇండ్లను కూల్చివేయడం అన్యాయం.

కాయ్ రాజా కాయ్

(మొదటిపేజీ తరువాయి)

వైపు చూస్తోంది. ఆన్‌లైన్‌లో పరిచయమైన ఫ్రెండ్స్ ద్వారా తెలిసిన బుకీలు.. మొబైల్ నంబర్‌లకు ఫోన్లు చేసి ఆ రోజు గేమ్ స్వరూపంపై విశ్లేషణ చేసి బెట్టింగ్‌కు దించుతున్నారు. బెట్టింగ్‌లో అనుభవజ్ఞులైన కొందరికి వీరే తొలుత పెట్టుబడి పెడుతున్నారని సమాచారం. రూ.50వేలు, రూ.లక్ష వరకు బెట్టింగ్‌కు పాల్పడే వ్యక్తి సామర్థ్యానికి అనుగుణంగా ముందస్తు అప్పులు ఇస్తున్నారని తెలిసింది. బెట్టింగ్‌కు పాల్పడిన వ్యక్తి ఆ రోజు మ్యాచ్‌కు రూ.5వేల బెట్టింగ్ పెట్టి రూ.10వేల వరకు రాబడితే దానిలో ఫిఫ్టీ ఫిఫ్టీ ప్రాతిపదికన వీరు ముందస్తు పెట్టుబడి పెడుతున్నట్టు సమాచారం. అది కోల్పోతే మాత్రం ఆ తర్వాత సొమ్మును వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఇలాంటి ఒప్పందాల కారణంగా స్థానిక యువత అప్పుల పాలవుతున్నట్టు సమాచారం.

సెట్టింటే సర్వం..!

శాస్త్రసాంకేతికత అభివృద్ధి దృష్ట్యా గడిచిన కొన్నేండ్లుగా ఆన్‌లైన్‌లోనే సర్వం కానిచ్చేస్తున్నారు. ఒకప్పుడు సంపన్న వర్గాలకే పరిమితమైన ఈ బెట్టింగ్ వ్యసనం ఇప్పుడు పేద, మధ్యతరగతి వర్గాలకూ పాకింది. రోజు కూలీ రూ. 300 నుంచి 500 వరకు సంపాదించే సామాన్యుడు కూడా ఈ రొంపిలో చిక్కుకున్నాడు. రూ. వందకు వెయ్యి... వెయ్యికి పదివేలు అనే బుకీల మాయ మాటలకు ప్రలోభ పడి అప్పుల పాలవుతున్నారు. స్నేహితులు, వడ్డీ వ్యాపారస్తులు, ఆన్‌లైన్ యాప్‌ల్లో అప్పులు తీసుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఉదంతాలున్నాయి. ఖమ్మంలోని కమాన్‌బజార్, కస్బాబజార్‌లోని పలు దుకాణాల్లో పనిచేస్తున్న సేల్స్ గర్ల్స్, కొత్తగూడెం, ఇల్లెందు సింగరేణి పారిశ్రామిక ప్రాంతాల్లోని మహిళలు కొందరు బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు పోలీసు వర్గాల సమాచారం.

ఢిల్లీకి కర్నాటకీయం

(మొదటిపేజీ తరువాయి) : ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

పార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుంది : డి.కె శివకుమార్

సోమవారం పుట్టినరోజు జరుపుకుంటున్న కర్నాటక కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డి.కె శివకుమార్ సైతం ఢిల్లీకి వెళ్లడానికి సిద్ధమయ్యారు. అయితే, చివరి నిమిషయంలో తన పర్యటనను ఆయన రద్దు చేసుకున్నారు. అనారోగ్యం కారణంగానే ఢిల్లీకి వెళ్లటం లేదని ఆయన చెప్పారు. దీంతో ఆయన ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకోవటం రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. ఆ తర్వాత తాను నేడు (మంగళవారం) ఢిల్లీకి వెళ్లడానికి ప్రయత్నిస్తానని బెంగళూరులో ఆయన చెప్పారు. తామంతా ఒకటేననీ, అంతా కలిసే పని చేస్తామని డి.కె శివకుమార్ తెలిపారు. సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేసినందున అధిష్టానమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని డి.కె శివకుమార్ అన్నారు. తన కర్తవ్యాన్ని నిర్వర్తించానని చెప్పారు. నా నాయకత్వంలో 135 స్థానాలు సాధించానని తెలిపారు. కాగా, సోమవారం రాత్రి ఢిల్లీలోని ఖర్గే నివాసానికి డి.కె శివకుమార్ సోదరుడు డి.కె సురేశ్ చేరుకున్నారు.

సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం

సీల్పీ సమావేశం ఆదివారం రాత్రి బెంగళూరులోని ఒక హెూటల్‌లో జరిగింది. సోమవారం ఉదయం 1.30 గంటల వరకు ఈ సమావేశం సాగింది. ఈ సమావేశానికి 135 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే, పార్టీ నాయకులు జితేంద్ర సింగ్, దీపక్ బబరియా లు పరిశీలకులుగా హాజరయ్యారు. పార్టీ నాయకులు సిద్ధరామయ్య, డి.కె శివకుమార్, కె.సి వేణుగోపాల్, జైరాం రమేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సమావేశానికి హాజరాయ్యరు. అయితే, డి.కె శివకుమార్ మద్దతుదారులు సమావేశం జరుగుతున్న హెూటల్ బయట 'డి.కె శివకుమార్ సీఎంగా కావాలి' అంటూ నినాదాలు చేశారు. సీఎం ప్రమాణస్వీకారానికి తేదీని ఈనెల 18గా డేట్ ఫిక్స్ చేసిన విషయం విదితమే. దీంతో నిర్దేశిత తేదీ దగ్గర పడుతున్న తరుణంలో సీఎం ఎంపిక ఇంకా ఖరారు కాకపోవటం తీవ్ర ఉత్కంఠను రేపుతున్నది.

నేటినుంచి మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలకు మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉంటాయని వివరించారు. మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 25వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. పూర్తి షెడ్యూల్‌తోపాటు సమాచారం కోసం **www.tsmodelschools.com** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

గ్రూప్ సీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ విభాగాల్లో ఉన్న లోయర్ డివిజన్ క్లర్క్, జూనియర్ సెక్రటరియేట్ అసిస్టెంట్, డాటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు సోమవారం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. అర్హత, ఫీజు చెల్లింపు తదితర వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్‌లో చూడొచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ ఎనిమిది వరకు గడువుండగా, అదే నెల 10 వరకు ఫీజు చెల్లించవచ్చు.

MARUTI SECURITIES LIMITED

Regd. office: Plot No.66, Parkview Enclave, Manovikas Nagar, Secunderabad-500 009. CIN : L67120TG1994PLC018087

31-03-2023తో ముగిసిన 4వ త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన 3 నెలలకు 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన 3 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 3 నెలలకు 31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	0.07	Nil	0.06	0.07
2	పన్ను తరువాత సాధారణ కార్యక్రమాల నుండి లాభం/నష్టం	(43.53)	(7.06)	(0.28)	(64.50)
3	పన్ను తరువాత కాలవ్యవధిలో లాభం/నష్టం (అసాధారణ ఐటెంల తరువాత)	(43.53)	(7.06)	(0.28)	(64.50)
4	ఈక్విటీ వాటా మూలధనం	500.03	500.03	500.03	500.03
5	రిజర్వులు (గత సంవత్సరపు యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)				(3878.36)
6	వాటా ఒక్కింటికి రాబడులు (అసాధారణ ఐటెంలకు ముందు) (రూ.10/-చొప్పున) బేసిక్ (రూ): డైల్యూటెడ్ (రూ):	(0.87) (0.87)	(0.14) (0.14)	(0.01) (0.01)	(1.29) (1.29)

గమనిక : సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్,2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉంటాయి.

For Maruti Securities Limited
సం/-(బి.శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 15-05-2023

In The Court of Hon'ble Principal Senior Civil Judge: Tirupati
I.A.No. 756/2016
O.S.No.263/2016

Sri C.Mallikarjuna Reddy & others ...Petitioners/Plaintiffs
V/s
Smt Ganji Varalakshmi & Others ...Respondents/Defendants

I.A.Notice to Respondent No.3

Smt Akkala Padmaja, W/o A.Seetha Ramanjaneya Vara Prasad, D.No.1-185-2B, Snehapuri Colony, Borubanda, Hyderabad, Telangana.

Please take notice that the petitioners filed the above interlocutory application seeking relief of temporary injunction in the above suit and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **22.06.2023** at 10.30 AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided ex-parte.

Hearing Date: 22.06.2023
(By Order of the Court)
M.Vijaya Sekhar
Karnam Neeladri
Advocate for Petitoners/plaintiffs, Tirupati. Cell: 9948241251

In The Court of Hon'ble Principal Senior Civil Judge: Tirupati
O.S.No.263/2016

Sri C.Mallikarjuna Reddy & others ...Plaintiffs
V/s
Smt Ganji Varalakshmi & Others ...Defendants

Suit Summons to Defendant No.3

Smt Akkala Padmaja, W/o A.Seetha Ramanjaneya Vara Prasad, D.No.1-185-2B, Snehapuri Colony, Borubanda, Hyderabad, Telangana.

Please take notice that the Plaintiffs herein filed the above suit for partition and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **22.06.2023** at 10.30 AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided ex-parte.

Hearing Date: 22.06.2023
(By Order of the Court)
M.Vijaya Sekhar
Karnam Neeladri
Advocate for plaintiffs, Tirupati Cell: 9948241251

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే,

దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఎం వి హిమావంత్/ లీల్లా శ్రీదేవి/ LBHYD00002578721	ఇరిగేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, అంజనేయనగర్, కూకట్‌పల్లి గ్రామం, బాలానగర్‌మండలం, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి తాలుకా పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వేనెం.లు 1011/5, 6, 7ఏ, 8, 9 మరియు 11లోని 335చ.గ.లకుగాను 47.21చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మరియు 70చ.అ.ల ఒక కార్ పార్కింగ్ స్థలంతోసహా (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతోకలిపి) 1050చ.అ.ల నిర్మితమైన ఏరియాగల ప్లాట్ నెం.232పై "అక్రిత్ రెసిడెన్సీ" యొక్క 3వ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.302 మొత్తం మరియు సరిహద్దులు, పూర్తి ఆవరణకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.229 & 13.8 ప్యాసెజ్, దక్షిణం: ప్లాట్ నెం.233, తూర్పు: 33' వెడల్పురోడ్డు, పడమర: ఐ.డి.ఎల్.ఫ్యాక్టరీ. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ & ఫ్లాట్ నెం.301/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 10.05.2023	04.01.2023 Rs. 31,08,079.00/-	హైదరాబాద్
2.	చిట్ట నాగలక్ష్మి/ అద్దంకి తన్విత సత్య/ అద్దంకి నాగవెంకట దుర్గ LBHYD00005388656	చందానగర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా వద్దగల 'శ్రీ వెంకటేశ్వర టవర్స్' యొక్క సర్వేనెం.197లోని ప్లాట్ నెం.లు 6, 7 & 8పై నిర్మించిన (971.54చ.గ.లకుగాను) 46.02చ.గ.ల విస్తీర్ణపు స్థలం విడదీయలేని భాగంతోసహా (ఉమ్మడి ఏరియాలతోకలిపి) 1055చ.అ.ల నిర్మితమైన ఏరియాతో (3వ అంతస్తులోని) అసంపూర్తి ఫ్లాట్ నెం.301 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు మరియు సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: రవీందర్‌బాబు & ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం:30-0" వెడల్పు రోడ్, తూర్పు: 20-0" వెడల్పురోడ్, పడమర: ప్లాట్ నెం.5. (1055 చ.అ.ల విస్తీర్ణపు ఏరియా (ఉమ్మడి ఏరియాతోకలిపి) (971.54చ.గ.లకుగాను) సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నెం.302, పడమర: ఓపన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 10.05.2023	06.01.2023 Rs. 41,13,784.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: మే 16, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీరు (పిహెచ్)
కొటేషన్ ప్రకటన

కొటేషన్ నోటీసు నెం.777/టిబి/డి2/ఇఇ.ఎ/పార్క్స్/2023-24, తేది: 15.05.2023

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పిహెచ్), రంగారెడ్డి డివిజన్ క్రింద వివిధ పనులకు గాజెబో సప్లయ్, చిల్డ్రన్ ప్లే ఇక్విప్‌మెంట్స్, ఓపెన్ జిమ్ ఇక్విప్‌మెంట్స్, సిట్టింగ్ బెంచులు మరియు గ్రేనైట్ ఐటంలకు కోటేషన్లను ప్రముఖ తయారీదారులు లేదా సప్లయర్స్ నుండి ఆహ్వానిస్తున్నారు. పై ఐటం కొరకు కోటేషన్లను 03 రోజుల్లోపు అనగా 18.05.2023న సా.04.30గం.లకు దిగువ ఈ కార్యాలయపు చిరునామాలో పోస్టుద్వారా లేదా eephhyd@yahoo.com ఇమెయిల్ ద్వారా చేరవేయవలెను. ఈ ఐంక్షన్‌లో ధరావత్తు చెల్లించరాదు. ఫోన్ నెం.040-23307466 & మొబైల్ నెం.8008889332. తదుపరి వివరాలకు కార్యాలయంలో సంప్రదించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పిహెచ్) డివిజన్, రంగారెడ్డి

DIPR R.O.No.367-DP/CL/ADVT/1/2023-24

ఫారం జి

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు (ఫారం జి తేది. 24.08.2021తో అనుసరించి చదవగలరు) ఛత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్ (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN తోసహా	కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6247P CIN: U41000TG2009PTC062890
2.	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఏ/431/ఏ, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్‌ఎల్	https://kskwater.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	1. పంపింగ్ స్టేషన్లు- (1 ఆపరేషనల్, 2 ఇంకా కమీషన్ చేయబడలేదు) 2. సరియరా, ఛత్తీస్‌ఘడ్‌లో బసంత్‌పూర్ నుండి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు 60కిమీ.ల పైప్‌లైన్ ప్రారంభం
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.134.34 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	6
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూల్స్‌తో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును.	తదుపరి వివరాలను అభ్యర్థనలపై రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును ip.kskwipl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తులను తేది.23 ఆగష్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణలో ఆహ్వానంను అనుసరించి గుర్తించారు ఇక్కడ లభించును - https://kskwater.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది 7 సెప్టెంబర్, 2021 తదుపరి ఏలాంటి పొడగింపులు లేవు
11.	స్వీకృత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	13 సెప్టెంబర్, 2021న జారీచేయబడినది
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	18 సెప్టెంబర్, 2021
13.	ఇఓఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.kskwipl@ibcprofessionalsolutions.com
14.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	15 జూన్, 2023 (ఇదివరకే 15 మే, 2023 తేది నుండి పొడగించబడినది) (అనుమతించదగిన పొడగింపులకు లోబడి)
15.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్ సమర్పించు విధానం	ఫారం-జి తేది.23.08.2021ను అనుసరించి స్వీకృత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితాలో పేరు గుర్తించబడిన అట్టి రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు మాత్రమే రిజొల్యూషన్ ప్లాన్(అర్థికల్ అర్హత) కొరకు అభ్యర్థనలో ఇవ్వబడిన విధానంలో రిజొల్యూషన్ ప్లాన్‌ను సమర్పించాలి.

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

సం/-
వి. వెంకటాచలం
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిష్టర్డు చిరునామా: నెం.12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017

తేది: 15-05-2023
ప్రదేశం: హైదరాబాద్

NATCO Pharma Limited

Registered Office: Natco House, Road No 2, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India

Telephone No.: 040-23547532; **Fax No.** 040-23548243, **CIN:** L24230TG1981PLC003201; **Website:** www.natcopharma.co.in
Contact Person: Chekuri Venkat Ramesh, Company Secretary and Compliance Officer, **E-mail:** investors@natcopharma.co.in

PUBLIC ANNOUNCEMENT

POST BUYBACK PUBLIC ANNOUNCEMENT FOR THE ATTENTION OF EQUITY SHAREHOLDERS/ BENEFICIAL OWNERS OF EQUITY SHARES OF NATCO PHARMA LIMITED

This post buyback public announcement ("Post Buyback Public Announcement") is being made pursuant to the provisions of Regulation 24(vi) of the Securities and Exchange Board of India (Buy-back of Securities) Regulations, 2018, as amended (the "Buyback Regulations"). This Post Buyback Public Announcement should be read in conjunction with the public announcement dated March 9, 2023, published on March 10, 2023 (the "Public Announcement"). The terms used but not defined in this Post Buyback Public Announcement shall have the same meanings as assigned in the Public Announcement.

1. THE BUYBACK

1.1. Pursuant to the provisions of Sections 68, 69, 70, 179 and all other applicable provisions, if any, of the Companies Act, 2013, as amended ("**Companies Act**" or the "**Act**"), the Companies (Share Capital and Debentures) Rules, 2014 ("**Share Capital Rules**"), the Companies (Management and Administration) Rules, 2014 ("**Management Rules**"), and the provisions of the Buyback Regulations, Articles of Association of the Company and pursuant to the resolutions passed by the Board of Directors of the Company (hereinafter referred to as the "Board" or the "Board of Directors") at its meeting held on March 8, 2023 ("**Board Meeting**"), the Board approved the buyback of the Company's fully paid-up equity shares of the face value of ₹ 2/- (Rupees Two only) each ("**Equity Shares**") from its shareholders / beneficial owners excluding promoters, promoter group and persons who are in control of the Company, via the 'open market' route through the stock exchange, for a total amount not exceeding ₹ 210,00,00,000/- (Rupees Two Hundred and Ten Crores only) ("**Maximum Buyback Size**"), and at a price not exceeding ₹ 700 (Rupees Seven Hundred only) per Equity Share ("**Maximum Buyback Price**"), payable in cash (the process being referred hereinafter as "**Buyback**"). The Maximum Buyback Size shall not include any expenses incurred or to be incurred for the Buyback like filing fees payable to SEBI, advisors' fees, stock exchange fees, brokerage, costs, fees, turnover charges, applicable taxes including inter alia securities transaction tax, goods and services tax, stamp duty, etc., Public Announcement publication expenses and other incidental and related expenses and charges ("**Transaction Costs**"). The Maximum Buyback Size represents 5.13% and 5.04% of the aggregate of the total paid-up capital and free reserves of the Company based on the audited standalone and consolidated financial statements of the Company as at March 31, 2022, respectively (being the latest available audited financial statements of the Company).

1.2. The Buyback commenced on Tuesday, March 21, 2023. The Buyback Committee, duly constituted and authorised by the Board, at its meeting held on Friday, May 12, 2023, approved the closure of the Buyback with effect from closure of trading hours on Friday, May 12, 2023, accordingly the Buyback closed on Friday, May 12, 2023.

2. DETAILS OF BUYBACK

2.1. Till the date of closure of the Buyback, the Company has bought back 34,47,295 (Thirty Four Lakhs Forty Seven Thousand Two Hundred Ninety Five) Equity Shares (representing 1.89% of pre Buyback outstanding Equity Shares of the Company) at an volume weighted average price of ₹ 609.1712/- (Rupees Six Hundred Nine and Paisa One Seven One Two only) per Equity Share. The price at which the Equity Shares were bought back was dependent on the price quoted on the Stock Exchanges. The highest price at which the Equity Shares were bought back was ₹ 641.8102 (Rupees Six Hundred Forty One and Paisa Eight One Zero Two only) per Equity Share while the lowest price was ₹ 539.6988 (Rupees Five Hundred Thirty Nine and Paisa Six Nine Eight Eight only) per Equity Share. These prices, which are rounded off to the nearest paisa, are based on contract notes issued by DAM Capital Advisors Limited ("**Company's Broker**") and exclude the Transaction Costs.

2.2. The total amount utilized in the Buyback is ₹ 209,99,92,885.33 (Rupees Two Hundred Nine Crores Ninety Nine Lakhs Ninety Two Thousand Eight Hundred Eighty Five Rupees and paisa Three Three only) excluding Transaction Costs.

2.3. The pay-out formalities shall be completed as per settlement mechanism applicable to the respective Stock Exchange. As on May 15, 2023, the Company has extinguished 8,58,579 (Eight Lakhs Fifty Eight Thousand Five Hundred and Seventy Nine) Equity Shares bought back under the Buyback and is in the process of extinguishing the remaining 25,88,716 (Twenty Five Lakhs Eighty Eight Thousand Seven Hundred and Sixteen) Equity Shares bought back.

2.4. All Equity Shares bought back were in the dematerialized segment from the Stock Exchanges. As the Buyback was conducted by way of open market purchases through the Stock Exchange(s), the identity of the shareholders, if any, from whom Equity Shares exceeding 1% (one percent) of the total Equity Shares were bought in the Buyback is not known.

3. CAPITAL STRUCTURE AND SHAREHOLDING PATTERN

3.1 The capital structure of the Company, pre and post Buyback is as under:

Particulars	Pre Buyback as on the date of Public Announcement	Post Buyback*
Authorised share capital	₹ 40,00,00,000/- (20,00,00,000 Equity Shares of ₹ 2/- each)	₹ 40,00,00,000/- (20,00,00,000 Equity Shares of ₹ 2/- each)
Issued, subscribed and fully paid-up share capital	₹ 36,51,14,330 (18,25,57,165 Equity Shares of ₹ 2/- each)	₹ 35,82,19,740 (17,91,09,870 Equity Shares of ₹ 2/- each)

** The Company shall extinguish the balance of 25,88,716 (Twenty Five Lakhs Eighty Eight Thousand Seven Hundred and Sixteen) Equity Shares out of the total of 34,47,295 (Thirty Four Lakhs Forty Seven Thousand Two Hundred Ninety Five) Equity Shares bought back in accordance with the Buyback Regulations. The post Buyback equity share capital is assuming extinguishment of all Equity Shares bought back by the Company until closure of the Buyback.*

3.2 The shareholding pattern of the Company pre and post Buyback is as under:

Category	Pre-Buyback as on the date of Public Announcement		Post Buyback*	
	No. of Equity Shares	%	No. of Equity Shares	%
(A) Promoter & Promoter Group	8,91,20,575	48.82	8,91,20,575	49.76
(B) Public	9,34,36,590	51.18	8,99,89,295	50.24
(C1) Shares underlying DRs	-	-	-	-
(C2) Shares held by Employee Trust	-	-	-	-
(C) Non-Promoter-Non Public (C1+C2)	-	-	-	-
Total (A+B+C)	18,25,57,165	100.00	17,91,09,870	100.00

**The Company shall extinguish the balance of 25,88,716 (Twenty Five Lakhs Eighty Eight Thousand Seven Hundred and Sixteen) Equity Shares out of the total of 34,47,295 (Thirty Four Lakhs Forty Seven Thousand Two Hundred Ninety Five) Equity Shares bought back in accordance with the Buyback Regulations. The post Buyback equity share capital is assuming extinguishment of all Equity Shares bought back by the Company until closure of the Buyback.*

4. MANAGER TO THE BUYBACK OFFER

DAM CAPITAL

DAM Capital Advisors Limited
One BKC, Tower C, 15th Floor, Unit No. 1511, Bandra Kurla Complex, Bandra (East), Mumbai 400 051, Maharashtra, India
Tel: +91 22 4202 2500
Fax: +91 22 4202 2504
Contact Person: Chandresh Sharma
E-mail: natco.buyback@damcapital.in
Website: www.damcapital.in
SEBI Registration Number: MB/INM000011336
Validity Period: Permanent
CIN: U99999MH1993PLC071865

5. DIRECTORS' RESPONSIBILITY

As per Regulation 24(i)(a) of the Buyback Regulations, the Board of Directors of the Company accept full responsibility for the information contained in this Post Buyback Public Announcement and confirms that information in this Post Buyback Public Announcement contain true, factual and material information and does not contain any misleading information.

For and on behalf of the Board of Directors of
Natco Pharma Limited

Sd/-	Sd/-	Sd/-
V.C. Nannapaneni Managing Director **DIN:** 00183315	P S R K Prasad Director & Executive Vice President (Corp Engineering Services) **DIN:** 07011140	Chekuri Venkat Ramesh Company Secretary and Compliance Officer **ICSI Membership Number:** A41964

Date: May 15, 2023
Place: Hyderabad

వ్యవసాయంలో పరిశోధనలు పెరగాలి

- మార్కెట్‌కు టెక్నాలజీని అనుసంధానించాలి:

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వ్యవసాయ రంగంలో శాస్త్ర పరిశోధనలు పెరగాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు. వృద్ధి చెందుతున్న సాంకేతికతను మార్కెట్‌కు అనుసంధానిస్తే, అద్భుత ఆవిష్కరణలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన విస్తరణ విద్యాసంస్థ(ఈఈఐ) ఆడిటోరియాన్ని ఆయన ప్రారంభించారు. దేశంలో వ్యవసాయరంగం దిగుమతులు చేసుకునే స్థాయి నుంచి ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగిందనీ, దీనివెనుక శాస్త్రవేత్తల కృషి ఎనలేనిదని చెప్పారు. పెరుగుతున్న జనాభా అవసరాలని తీర్చడానికి ప్రణాళికలు రూపొందించాలనీ, పరిశోధనా ఫలాల్ని మారుమూల ప్రాంతాల్లోని సన్న, చిన్న కారు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పంటల ఉత్పత్తి, ఉత్పాదకతల్ని పెంచేందుకు, నష్టాల్ని తగ్గించేందుకు, మార్కెట్ అనుసంధానానికి టెక్నాలజీలని వినియోగించాలన్నారు. దానికోసం రైతాంగానికి శిక్షణ ఇవ్వాలన్నారు. సేంద్రియ, సహజ వ్యవసాయ విధానాలకి కేంద్రం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని వివరించారు. కాళేశ్వరం వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతరం ఉచిత విద్యుత్తు, రైతుబంధు, ఏఈవోల నియామకం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వ్యవసాయరంగానికి కేంద్రం సాయం చేయాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకి అనుగుణంగా నూతన వంగడాలని రూపొందించాలని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహుజా, యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎమ్ రఘునందన్‌రావు, డైరెక్టర్ డాక్టర్ సుధారాణి, రిజిస్ట్రార్ ఎస్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీ-20 ఏర్పాట్లు పూర్తిచేయండి

హైదరాబాద్‌లో జూన్ 15 నుంచి 17వ తేదీ వరకు జరిగే జీ-20 అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ అధికారుల్ని ఆదేశించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమవారంనాడాయన మాదాపూర్ హెచ్‌ఐసీసీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. జీ20 సదస్సు ద్వారా తెలంగాణతో పాటు, భారత విశిష్టతను చాటి చెప్పేందుకు కేంద్రంతో కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి రాష్ట్ర మంత్రికి సూచించారు. ఈ సందర్భంగా జీ-20 అంతర్జాతీయ సదస్సును తాము ఆహ్వానిస్తున్నట్టు రాష్ట్ర మంత్రి నిరంజన్‌రెడ్డి చెప్పారు. పూర్తి సహాయ సహకారాలు అంది స్తామన్నారు. ఈ సదస్సులో పోషక ఆహార భద్రత, వాతావరణ మార్పుల ప్రభావంపై జీ-20 సభ్య దేశాలు చర్చిస్తాయనీ, దానిలో తాము భాగస్వాములం అవుతామని వివరించారు. సమీక్షా సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహుజా, రాష్ట్ర అడిషనల్ డీజీ శ్రీమతి అభిలాష్ బిస్త్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన ఏపీ సీఎం జగన్

- బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీ సీఎం జగన్ తనను నమ్మిన ప్రజలను నట్టేట ముంచారనీ, వైకాపా పాలన అవినీతిమయమైందని బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తోట మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక, గంజాయి మాఫియా పెట్రేగిపోతున్నదనీ, వైకాపా నాయకుల ప్రోద్భలంతో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యమౌతున్నదని తెలిపారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో గంజాయి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా విలసిల్లుతోందని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనన్ని మద్యం బ్రాండ్లు ఏపీలో దొరుకుతాయన్నాయని ఎద్దేవా చేశారు.

సంపాదకీయం

తాను తీసుకున్న గోతిలోనే..

విద్వేష,మత రాజకీయాలతో దేశంలో పరిపాలన సాగిస్తున్న బీజేపీ నియంతృత్వానికి దక్షిణాదిన చావుదెబ్బ తగిలింది. కర్నాటకను ఆధారం చేసుకుని దక్షిణాదిన విస్తరిద్దామనుకున్న కాషాయపార్టీ భారీ ఓటమిని చవిచూసింది.అయితే లౌకికవాద స్ఫూర్తితో కన్నడ ఓటర్లు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ అధికారాన్ని 'చే'జిక్కించుకుంది. ఇంత పెద్దఎత్తున పరాజయం పాలవడం బీజేపీ కేంద్రనాయకత్వానికి మింగుడుపడని అంశం.

ఇద్దరు ప్రముఖ నేతలు కర్నాటకలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' ప్రాముఖ్యతపై పాఠాలు చదువుతుండగా, మణిపూర్‌లో 'లా అండ్ ఆర్డర్'కు ఆటంకం ఏర్పడింది. అక్కడి వర్గాల మధ్య రగిలిన చిచ్చుకు బీజేపీనే ఆజ్యం పోసింది. ఈ చిచ్చులో 60మందికి పైగా అధికారికంగా ప్రాణాలు కోల్పోయిన మోడీ, షా పట్టించుకోలేదు. అక్కడ రాష్ట్రం దగ్ధమవుతుంటే ఇక్కడ వారు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీంతో హింసాకాండ పెరిగి 35వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

బలాబలాలు, ఎత్తుగడలు, వ్యూహాలు ఒక ఎత్తయితే అంతకుమించి హిందూమతోన్మాదం పేరుతో రెచ్చగొడుతున్న బీజేపీకీ ఈ ఓటమి చెంపపెట్టు లాంటింది. సర్వేలు, అంచనాలతో రాష్ట్రం చేజారిపోతుందని గ్రహించి మోడీ, అమిత్‌షా, నడ్డా లాంటి ప్రముఖులు ప్రచారం చేసినా ఓటర్లు కాంగ్రెస్‌వైపే మొగ్గారు. ఇక్కడ హింసా, విద్వేషాలకు తావులేదని తేల్చిచెప్పారు కన్నడిగులు.

అయితే బీజేపీ తాను తీసుకున్న గోతిలోనే తానే పడింది. ఆ పార్టీ నిర్ణయాలే ఓటమిని దరిచేర్చాయి. ప్రచార కాలమంతా కూడా మత, విద్వేషాలతోనే సాగింది. ఈవీఎం నొక్కి ఓటు వేసేటప్పుడు గట్టిగా 'జై భజరంగభళి' అనాలని స్వయంగా ప్రధానియే ఓటర్లను పిలుపునివ్వడమంటే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడమే. 'కేరళ స్టోరీ' పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టాలని చేసిన మంత్రాంగం కూడా ఫలించలేదు. దీనికితోడు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కాంగ్రెస్ టెర్రరిస్టులతో కలిసి పని చేస్తోందని, అది గెలిస్తే అల్లర్లు జరుగుతాయని, ఇండియా మరో పాకిస్థాన్ అవుతుందని చేసిన విద్వేష ప్రచారం ప్రజల్లో పెనుదుమారం రేపింది. ఈ విద్వేష ప్రకటనలు, చర్యలపై కాంగ్రెస్, ఇతర పక్షాలు ఫిర్యాదులు చేసినా ఎలక్షన్ కమిషన్ విస్మరించింది. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను రద్దు చేయాలనే నిర్ణయంతో ఎన్నికల ముందు బీజేపీ తన ప్రచారాన్ని ప్రారంభించింది.ఈ చర్య భిన్నత్వంలో ఏకత్వంలా ఉన్న హిందూ, ముస్లింలను రెచ్చగొట్టడమే కదా! రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో బీజేపీ ప్రభుత్వం అనవసర కేసులు, ఇతర ప్రతీకార చర్యల ద్వారా పౌర సమాజ గొంతులను నొక్కడానికి అన్నివిధాలుగా ప్రయత్నించింది. హిందూత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియా పోస్ట్ చేసినందుకు నటుడు చేతన్ కుమార్‌ను అరెస్టు చేసింది. అతని ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఒసిఐ) కార్డును రద్దు చేసింది.



కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గుజరాత్ కోర్టు తీర్పుతో లోక్‌సభ నుంచి ఉద్వాసనకు గురయ్యారు. రాహుల్ విషయంలో న్యాయస్థానం, లోక్‌సభ సెక్రెటరీ, స్పీకర్ శీఘ్ర నిర్ణయాలు తీసుకోవటం బీజేపీకే బెడిసి కొట్టింది. ప్రచార సమయంలో అదానీ అవినీతి సమస్యపై మోడీ మౌనం నిరాటంకంగా కొనసాగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం '40 పర్సంటేజీ సర్కారు' అన్న ప్రతిపక్షాల ప్రచారం జనాల్లో బలంగా నాటుకు పోయింది. ఇంకా ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఇన్‌కమ్ ట్యాక్స్ (ఐటి) డిపార్ట్‌మెంట్, ఇతర కేంద్ర ఏజెన్సీల ద్వారా ప్రతిపక్షంతో సంబంధం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం నిరాటంకంగా కొనసాగింది. ఈ సంస్థల కీలక పదవులకు ఎంపికైన వ్యక్తులు సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు అనేకం. ఎన్నికలకు రెండు రోజుల ముందు ప్రజా ప్రభుత్వమైన ఢిల్లీ, వర్గ చీలికతో సంక్షోభంలో మునిగిన మహారాష్ట్రల పట్ల గవర్నర్ల సహాయంతో కేంద్రం వ్యవహరించిన తీరు కూడా విద్యావంతుల్లో ఆలోచన కలిగించింది. అజ్ఞాత ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సేకరించిన నిధులను బీజేపీ పెద్దఎత్తున కుమ్మరించింది. ఈ రకమైన ఎలక్టోరల్ బాండ్ల రాజ్యాంగ బద్ధత సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేస్తూనే ఉన్నది.

ఇద్దరు ప్రముఖ నేతలు కర్నాటకలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' ప్రాముఖ్యతపై పాఠాలు చదువుతుండగా, మణిపూర్‌లో 'లా అండ్ ఆర్డర్'కు ఆటంకం ఏర్పడింది. అక్కడి వర్గాల మధ్య రగిలిన చిచ్చుకు బీజేపీనే ఆజ్యం పోసింది. ఈ చిచ్చులో 60మందికి పైగా అధికారికంగా ప్రాణాలు కోల్పోయిన మోడీ, షా పట్టించుకోలేదు. అక్కడ రాష్ట్రం దగ్ధమవుతుంటే ఇక్కడ వారు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీంతో హింసాకాండ పెరిగి 35వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. అదే సమయంలో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడుల కారణంగా భారతసైన్యానికి చెందిన ఐదుగురు స్పెషల్ ఫోర్సెస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రచారంలో మునిగిన మోడీ వారి మరణాలను గుర్తించకపోవడం వారి అధికార దాహానికి మచ్చుతునక. అన్నిటికీ మించి బీజేపీ ప్రభుత్వం అనుసరించిన అవినీతి, ప్రజాస్వామిక విధానాలు, కన్నడ ప్రజల ఆగ్రహానికి గురైనాయి. అయితే గమనించాల్సిన విషయం ఏమిటంటే మత విద్వే షాలు లేకుండా ప్రజా సమస్యలు తీసుకునే పార్టీలు, నాయకులు ప్రత్యామ్నాయ పరిష్కార వేదికగా, లౌకిక వాద స్ఫూర్తితో ముందుకెళ్తే గనుక విజయం వారి వెంటే ఉంటుందని నిరూపించారు కన్నడ ప్రజలు. హ్యాట్సాఫ్ టూ కర్నాటక.



PEOPLE'S DEMOCRACY

పత్రికా స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి...
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఎలా ఉందో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ కచ్చితంగా తెలియచేసింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవమైన మే 3వ తేదీన ఈ ఏడాది సూచీ విడుదల చేశారు. రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్) ఈ సూచీని సిద్ధం చేసింది. మొత్తంగా 180దేశాల జాబితాలో భారత్‌కు 161వ స్థానాన్ని ఇచ్చింది. గతేడాది ఈ సూచీలో భారత్ 150వ స్థానంలో ఉంది. కానీ ఈసారి 11స్థానాలు కిందకి దిగ జారడం ఆందోళన కలిగించే వాస్తవం. "జర్నలిస్టులపై హింస, రాజకీయ పక్షపాతంతో కూడిన మీడియా, మీడియా యాజమాన్యాల కేంద్రీకరణ ఇవన్నీ కలిసి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేచ్ఛ సంక్షోభంలో ఉందని తెలియచేస్తున్నాయి." ప్రభుత్వ అణచివేత, బెదిరింపులు అనేవి పత్రికా స్వేచ్ఛకు అతి పెద్ద ముప్పుగా ఉన్నాయి. మీడియాను కుదించడానికి, స్వతంత్ర మీడియా సంస్థలను, జర్నలిస్టులను అణచివేయడానికి మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది ఏవో చర్యలు తీసుకుంటూనే వస్తోంది.

గతేడాది మలయాళం వార్తా చానెల్ 'మీడియా వన్'పై నిషేధం విధించారు. అప్ లింక్, డౌన్ లింక్ లైసెన్స్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. జాతీయ భద్రతను సాకుగా చూపింది. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని, ఆ ఆదేశాలను రద్దు చేయడంతో చానెల్‌పై నిషేధం తొలగిపోయింది. మీడియా సంస్థలపై దాడులకు ఈడీ, ఆదాయ పన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, వాటిని వెంటాడి వేధించింది. ఇది మీడియాను భయపెట్టడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న మరో ఎత్తుగడ. 2002 గుజరాత్ నరమేధంపై ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసిన వెంటనే బిబిసి వార్తా చానెల్ కార్యాలయాల్లో ఐ.టి సోదాలు మొదలయ్యాయి. దానికి ముందు, బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కాకుండా నిరోధించేందుకు ఐ.టి చట్టాన్ని ప్రయోగించింది.

కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏదన్నా వార్త ప్రచురితమైందని భావిస్తే చాలు. దేశద్రోహంతో సహా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని వివిధ క్లాజుల కింద జర్నలిస్టులను అరెస్టు చేసే ధోరణి పెరుగుతోంది. రత్నగిరిలో శశికాంత్ వారిషె వంటి క్రిమినల్, మాఫియా కార్యకలాపాల గురించి బట్ట బయలు చేస్తే జర్నలిస్టులు హత్యలకు గురవు తున్నారు. అందువల్లే మొత్తం 180 దేశాల్లో చిట్టచివరి 31స్థానాల్లో ఉన్న దేశాల్లో జర్నలిస్టుల పరిస్థితి 'చాలా దారుణంగా' ఉందని సూచీ పేర్కొంది. భారత్ కూడా ఈ కేటగిరీలోనే ఉంది.

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారి కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వచ్చినప్పటి నుండి అక్కడ మీడియా అణచివేత, సెన్సార్‌షిప్ బాగా పెరిగిపోయింది. కాశ్మీర్‌లో స్థానిక వార్తాపత్రికలపై, ఆన్‌లైన్ మీడియాపై పదేపదే దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఇక అక్కడ స్వతంత్ర మీడియాకు స్థానం లేకుండా పోయింది. ఏవో కొన్ని మాత్రమే వార్తా సంస్థలు ఉన్నప్పటికీ వాటిపై భారీగా ఆంక్షలు, సెన్సార్‌షిప్ విధించారు. ఈ ఏడాది మార్చిలో, ఇర్ఫాన్ మెహరాజ్ అనే జర్నలిస్టును ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. యుఎపిఎ లోని ఒక క్లాజుతో సహా ఐపిసి లోని వివిధ నిబంధనల కింద అభియోగాలు మోపారు. ప్రస్తుతం జైల్లో నలుగురు జర్నలిస్టులు ఉన్నారు. వారందరూ ప్రజా భద్రతాచట్టం లేదా యుఎపిఎ కింద నిర్బంధంలో ఉన్నారు.

ప్రధాన స్రవంతిలోని వార్తాపత్రికలు, టెలివిజన్ చానెళ్ళను లొంగదీసుకున్న తర్వాత, ఇక చిన్న స్వతంత్ర వార్తా వెబ్‌సైట్‌లు, డిజిటల్ మీడియాపై దాడిని కేంద్రీకరించింది. 2021లో సమాచార సాంకేతిక పరిజ్ఞానం (మధ్యం తర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) కింద నిబంధనలు రూపొందించారు. వార్తా వెబ్‌సైట్లను, డిజిటల్ మీడియాను నియంత్రించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వశాఖను ఈ నిబంధనలు అనుమతిస్తాయి. వార్తలు, సమాచార ప్రసారాలపై ప్రభుత్వ నియంత్రణను మరింత కఠినతరం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన వార్తల్లో ఏది బూటకమైన వార్త, ఏది కాదు అని నిర్ణయించే అధికారాన్ని, వాస్తవాలను తనిఖీ చేసే అధికారాన్ని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలోని కమిటీకి ఇచ్చారు.

కొద్దిమంది కార్పొరేట్లు మీడియాను గుప్పెట్లో పెట్టుకోవడం పత్రికా స్వేచ్ఛకు రెండో పెద్ద ముప్పుగా పరిణమించిందని పత్రికా స్వేచ్ఛ సూచీ నివేదిక పేర్కొంది. ప్రింట్, విజువల్ మీడియాపై ఆధిపత్యం చెలాయిస్తున్న కార్పొరేట్ మీడియా మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ, గోడీ (ఇంటి పెంపుడు కుక్క) మీడియాగా మారిపోయింది. ఈ కార్పొరేట్ల అధీనంలోని టెలివిజన్ చానెళ్ళు మోడీ ప్రభుత్వానికి, కరడుగట్టిన హిందూత్వ రాజకీయ ప్రచార బాకాలుగా మారిపోయాయి. ఆ దారిలో వెళ్లకుండా స్వతంత్రంగా వ్యవహరించిన వారిపై దాడులు, వేధింపులు తప్పవు. లేదా అదానీ వంటి మోడీ ఆశ్రిత పెట్టుబడుదారులు ఎన్‌డి టీవీని కబళించిన విధంగానే కబళిస్తాయి.

ఫలితంగా స్వతంత్ర జర్నలిజానికి లభించే స్థానం కుంచించుకుపోతోంది. అధికారంలో ఉన్నవారి తప్పులను ఎత్తిచూపించగల పరిశోధనాత్మక జర్నలిజం మనుగడలో లేకుండా పోతోంది. ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా ఉండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించ గలమన్న ధీమాతో ప్రభుత్వం ఉంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తల పెడుతూ... మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందిం చడానికి సాయపడటంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు... ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినంది స్తున్నామని హోం మంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం.

భారతదేశంలో జర్నలిజం ఉన్న ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో అన్ని రకాల బెదిరింపులు, ఒత్తిళ్ళను తట్టుకుని నిలబడి ధైర్య సాహసాలతో, నిజాయితీతో తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు, మీడియా సిబ్బందికి శాల్యూట్ చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పత్రికా స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం భాగం కావాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రజాభిప్రాయం-సామ్రాజ్యవాదం



ప్రభాత్ పట్నాయక్

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఒకానొక సంస్థ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సర్వే చేసి విడుదల చేసిన నివేదికలో వెల్లడైన విషయాలను 'న్యూయార్క్ టైమ్స్' న్యూస్ సర్వీస్ ప్రచురించింది. "అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండే" తూర్పు ఆసియా, యూరప్ దేశాలతోబాటు అమెరికాలో ప్రజల సెంటిమెంటు ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా, చైనాలకు వ్యతిరేకంగాను, అమెరికాకు అనుకూలంగాను అంతకంతకూ బలపడుతున్నట్టు సదరు సర్వేలో వెల్లడైంది. అదే సమయంలో తక్కిన దేశాలలో ప్రజాభిప్రాయం దీనికి పూర్తి విరుద్ధంగా ఉన్నట్టు ఆ సర్వే వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు ఒక దశాబ్దం నుంచీ యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలలో ప్రజాభిప్రాయం రష్యాకు అనుకూలంగా మారుతూ వచ్చింది. అదే సమయంలో పశ్చిమ (సామ్రాజ్యవాద) దేశాలలో మరింత వ్యతిరేకంగా ఉంటూ వచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రజాభిప్రాయంలో కొత్తగా కలిగిన మార్పు ప్రత్యేకంగా ఏదీ లేదు. చైనా పట్ల ప్రజాభిప్రాయం విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

ఇలా ప్రపంచంలోని రెండు భాగాలలోని ప్రజల సానుభూతి చెరోవైపూ ఎందుకు చీలిపోయి ఉందనే దానికి చెపుతున్న కారణం మాత్రం చాలా పేలవంగా ఉంది. సంపన్న పశ్చిమ దేశాల్లోని అభివృద్ధి చెందిన సమాజాలలో 'ప్రజాతంత్ర, ఉదారవాద భావాలు' కలిగివున్న పాలన ఉందని, మూడో ప్రపంచ దేశాలు 'ప్రజలను అణచివేసే నియంతృత్వ ప్రభుత్వాల' పాలనలో ఉన్నాయని, ఈ రెండు తరహాల ప్రభుత్వాల దృక్పధాలలోనే పూర్తి తేడా ఉందని ఆ నివేదిక పేర్కొంది. అంతేగాక, అవి పాటించే 'మౌలిక విలువలలోనే' పూర్తి తేడా ఉందని చెప్పింది. మూడో ప్రపంచ దేశాల ప్రజలు ప్రజాస్వామ్యం, పౌరహక్కులు, లౌకిక విధానం తదితర విలువల ప్రాధాన్యతను గుర్తించలేరని, అందుచేతనే వారంతా రష్యా, చైనాలను బలపరుస్తున్నారని ఆ నివేదిక తెలిపింది.

ఈ నిర్ధారణను ప్రాతిపదికగా చేసుకుంటే టర్కీ, ఇండియా వంటి "ఔదార్యం లోపించిన" దేశాలను దూరంగా పెట్టేబదులు, వాటిని తనవైపు ఆకట్టుకునేవిధంగా అమెరికా విదేశాంగ విధానం ఉండాలని ఆ నివేదిక సూచించింది. ఈ సూచన సారాంశం బట్టి టర్కీ, ఇండియా వంటి దేశాలలోని ప్రభుత్వాలు పశ్చిమదేశాల విలువలకు భిన్నమైన విలువలను అనుసరిస్తాయని, అంతేగాక, ఆ ప్రభుత్వాలు తమ తమ దేశాల ప్రజానీకపు మనోభావాలకు అనుగుణంగా నడుస్తాయని అనుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ దేశాల ప్రభుత్వాలను అమెరికా ఏనాడూ దూరంగా ఉంచినది లేదు. అంతేకాదు, ఈ మూడో ప్రపంచదేశాలలోని ప్రజలు తమమనోభావాలను ప్రతిబింబించే ప్రభుత్వాలను ఎప్పుడైనా ఎన్నుకుంటే, ఆ ప్రభుత్వాలను కూలదోయడానికి అమెరికా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతీసారీ ప్రయత్నిస్తూనేవచ్చింది. మనకు వెంటనే గుర్తుకొచ్చే కొన్ని సందర్భాలు-గ్వాటెమాలా (ఆర్బెంజ్ ప్రభుత్వం), ఇరాన్ (మొస్సాద్ ప్రభుత్వం) ఇండోనేషియా (సుకర్నో), చిలీ (అలెండీ) బ్రెజిల్ (గౌలార్ట్) కాంగో (లుముంబా) బుర్కినా ఫాసో (సంకరా). అంతేకాదు, తమ తమ దేశాలలో జాతీయ విముక్తి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాదరణ కలిగిన నాయకులను హత్యగావించడానికి కుట్రలు పన్నిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎడ్వర్డో మాండ్లేన్, అమిల్కర్ కాబ్రాల్ వంటి నేతలు ఆ విధంగానే హత్యలకు గురయ్యారు.

ఈ వాస్తవాలతో సంబంధం లేని విశ్లేషణను ఆ సర్వే నివేదిక ప్రకటించింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకానికి పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత ఉండడానికి కారణం ఏమిటన్న ప్రశ్నను ఈ విశ్లేషణ పూర్తిగా విస్మరించింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంతో సహా మొత్తంగానే పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల మూడవ ప్రపంచదేశాల ప్రజలలో వ్యతిరేకత ఉండడానికి కారణం ఆ దేశాల ప్రజలు పశ్చిమదేశాల సామ్రాజ్యవాద దోపిడీకి ప్రత్యక్షంగా గురవుతూ ఉండడమే. ఆ అనుభవాలే వారిలో ఆ వ్యతిరేకతకు కారణమయ్యాయి. ఆ కారణంగానే ఆ దేశాలలోని ప్రభుత్వాలు సైతం, అవెంత నియంతృత్వ లక్షణాలతో ఉన్నప్పటికీ, అవి అమెరికాకు ఎంత సానుకూలమైన వైఖరిని తీసుకుంటున్నప్పటికీ, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యాపట్ల సానుభూతి ప్రకటించవలసి వస్తోంది.

అదే పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలలోనైతే, కార్పొరేట్‌ల పెత్తనంలో నడిచే మీడియా నిరంతరం సాగించే ప్రచార హోరు కారణంగా అక్కడి ప్రజానీకం సామ్రాజ్యవాదం తీసుకున్న వైఖరిని సమర్థించే విధంగా ప్రభావితం చేయబడుతున్నారు.

కాని ఆ ప్రజల వాస్తవ జీవితానుభవాల కారణంగా వారి అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయినకారణంగా జీవన ప్రమాణాలు దిగజారిపోయి నానా యాతనలూ పడుతున్న యూరోపియన్ కార్మికవర్గం ఆ ద్రవ్యోల్బణానికి కారణం ఉక్రెయిన్ యుద్ధమే అంటూ విమర్శిస్తున్నారు. ఆ యుద్ధం ఇంతకాలం పాటు సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం తమ ప్రభుత్వాలు అనుసరించిన వైఖరే కారణమంటూ నిందిస్తున్నారు.

అయితే, ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటుంది. పశ్చిమదేశాల్లోని రాజకీయ పార్టీలు దాదాపు అన్నీ గుండుగుత్తగా అమెరికన్ ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నాయి. రష్యా నుండి జర్మనీకి భవిష్యత్తులో సహజవాయువు సరఫరా జరగకుండా ఉండేందుకు ఆ ఇరుదేశాలనూ కలిపే నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్‌ను పేల్చివేయడం వెనుక అమెరికన్ ప్రభుత్వ కుట్ర ఉంది. ఈ వాస్తవాన్ని అమెరికన్ సెనేటర్ సైమోర్ హెర్ష్ స్వయంగా బైట పెట్టాడు. కాని అది ఏవిధమైన కలకలానికీ దారి తీయనేలేదు. ఆ వార్తను అమెరికన్ మీడియాలోనే గాక యూరపియన్ మీడియాలో సైతం పొక్కనివ్వకుండా తొక్కిపెట్టారు. అక్కడి రాజకీయపార్టీల వైఖరికి ఈ ఉదంతం ఒక మచ్చుతునక.


తాము శ్రామికవర్గ ప్రజానీకపు ప్రతినిధులుగా వ్యవహరిస్తామని చెప్పుకునే పార్టీలు, ఆ కార్మికవర్గపు మద్దతును గణనీయంగా పొందగలుగుతున్న పార్టీలు సైతం ప్రజల ప్రయోజనాలను ఈ విధంగా పూర్తిగా విస్మరించి వ్యవహరించడం మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభపుకాలాన్ని గుర్తుకు తెస్తోంది. రెండవ ఇంటర్నేషనల్‌లోని పార్టీలు (సోషల్ డెమాక్రటిక్ పార్టీలు) తమ తమ దేశాలలోని బూర్జువావర్గం చేస్తున్న యుద్ధ ప్రయత్నాలను పూర్తిగా సమర్థించాయి. 1914లో యుద్ధం ఖర్చుల నిమిత్తం రుణాలను పొందడానికి సంబంధించిన నిర్ణయంపై ఓటింగ్ జరుగుతున్నప్పుడు అప్పటికి చాలా బలంగా ఉండిన జర్మన్ సోషల్ డెమాక్రటిక్ పార్టీ (ఆ పార్టీకి ఏకంగా 86దినపత్రికలు ఉండేవి) ఆ బిల్లును బలపరిచింది. ఒకే ఒక్క సభ్యుడు కార్ల్ లీబ్నెక్ట్ మాత్రమే ఆ పార్టీనుండి బిల్లును వ్యతిరేకించి ఓటు చేశాడు. అతడే ఆ తర్వాత కాలంలో జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించాడు. అనంతరకాలంలో రోజా లక్సెంబర్గ్ తోబాటు అమరుడయ్యాడు.

ప్రస్తుతం రష్యాకు వ్యతిరేకంగా జర్మన్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు అందిస్తున్న మద్దతును బలపరుస్తున్నది కేవలం సోషల్ డెమాక్రాట్లే కాదు, రాడికల్ వామపక్షపార్టీలుగా పరిగణించబడే యూరోపియన్ లెఫ్ట్ పార్టీలు కూడా చాలానే ఉన్నాయి. ఈ యుద్ధం రష్యన్ సామ్రాజ్యవాదపు దుందుడుకు వైఖరి ఫలితంగా వచ్చిందని, అందుకే రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దత్తునివ్వడమే సరైనదని వాళ్ళు వాదిస్తున్నారు. ఈ యుద్ధం అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యం విస్తరింపజేయడం కోసం మొదలైందనే విషయాన్ని వాళ్ళు విస్మరిస్తున్నారు.

నిజానికి ఈ యుద్ధానికి పూర్వరంగం అమెరికన్ పెత్తందారీ వర్గం పన్నిన కుట్రలు. ఉక్రెయిన్‌లో ప్రజలెన్నుకున్న దేశాధ్యక్షుడు విక్టర్ యానుకోవిచ్‌ని 2014లో ఆ కుట్రలతోనే పదవీచ్యుతుడిని చేశారు. ఆ తర్వాత తూర్పు ఉక్రెయిన్‌లో రష్యన్ భాషను మాట్లాడే ప్రజలు మెజారిటీగా ఉన్న ప్రాంతంలో వారిని అణచివేయడానికి పూనుకున్న నేపథ్యంలో ఘర్షణలు తలెత్తాయి. ఆ తర్వాత మిన్స్క్‌లో రష్యాకు ఉక్రెయిన్‌కు మధ్య కుదిరిన ఒప్పందం గనుక అమలులోకి వచ్చివుంటే ఈ యుద్ధమే జరిగివుండేది కాదు. ఆ ఒప్పందానికి అప్పుడు రష్యా కట్టుబడివున్నప్పటికీ, దానిని అమలుకానివ్వకుండా చెడగొట్టింది బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలే. ఆ మిన్స్క్ ఒప్పందం చేసుకున్నది దానిని అమలు చేయడానికి కాదని, రష్యాతో యుద్ధం చేయడానికి తగిన సన్నాహాలు చేసుకోవడానికి ఉక్రెయిన్‌కు కావలసిన వ్యవధిని తీసుకోవడం కోసమే ఆ ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఏంజెలా మెర్కెల్ (అప్పట్లో జర్మనీ అధ్యక్షురాలు) బహిరంగంగానే ఒప్పుకున్నారు (ఆ తర్వాత ఆ ప్రకటన అమెరికన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టిందని గ్రహించి, తన ప్రకటనను వెనక్కి తీసుకున్నారు). మిన్స్క్ ఒప్పందాన్ని ఆమోదించి అమలు చేయడానికి రష్యా అంగీకరించడం సామ్రాజ్యవాద స్వభావం ఔతుందా?

రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమించింది గనుక రష్యా సామ్రాజ్యవాదదేశమే అంటున్నారు. ఆ విధంగా ఆక్రమించడాన్ని ఎవరూ బలపరచనవసరం లేదు కాని, దాని వెనుక పూర్వరంగంలో జరిగిన ఘటనలతో నిమిత్తం లేకుండా ఆ ఒక్కదానినే విడిగా చూడటం సరైనది కాదు. మొత్తం సంఘటనల పరస్పర సంబంధాన్ని చూడవలసిన ఆవశ్యకతను 1915లో లెనిన్ ఈ విధంగా వివరించాడు... "సోషలిస్టుల ఎత్తుగడలను నిర్ణయించడంలో మిలిటరీపరంగా మొదటి దెబ్బ ఎవరు కొట్టారన్నది, తొలుతగా యుద్ధాన్ని ఎవరు ప్రకటించారన్నది అప్రస్తుతం అవుతుంది." అని మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇప్పుడు పశ్చిమదేశాల సామ్రాజ్యవాదులు తూర్పు వైపుగా తమ విస్తరణను కొనసాగించాలనుకున్న సందర్భంలో ఉన్నాం.

రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమించింది గనుక రష్యా సామ్రాజ్యవాదదేశమే అంటున్నారు. ఆ విధంగా ఆక్రమించడాన్ని ఎవరూ బలపరచనవసరం లేదు కాని, దాని వెనుక పూర్వరంగంలో జరిగిన ఘటనలతో నిమిత్తం లేకుండా ఆ ఒక్కదానినే విడిగా చూడటం సరైనది కాదు. మొత్తం సంఘటనల పరస్పర సంబంధాన్ని చూడవలసిన ఆవశ్యకతను 1915లో లెనిన్ ఈ విధంగా వివరించాడు... "సోషలిస్టుల ఎత్తుగడలను నిర్ణయించడంలో మిలిటరీపరంగా మొదటి దెబ్బ ఎవరు కొట్టారన్నది, తొలుతగా యుద్ధాన్ని ఎవరు ప్రకటించారన్నది అప్రస్తుతం అవుతుంది." అని మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇప్పుడు పశ్చిమదేశాల సామ్రాజ్యవాదులు తూర్పు వైపుగా తమ విస్తరణను కొనసాగించాలనుకున్న సందర్భంలో ఉన్నాం.



ఆ విధంగా వాళ్ళు తూర్పువైపు విస్తరించాల నుకుంటే అందుకు రష్యా ఎందుకు భయపడాలి? అని ఎవరైనా అడగవచ్చు. ఆ విధంగా విస్తరించడం వెనుక దురుద్దేశం ఉన్నట్టు ఎందుకు అనుకోవాలి? సామ్రాజ్యవాదం ఇతర దేశాలను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలంటే ముందు పెద్ద పెద్ద దేశాలను చిన్న చిన్న ముక్కలుగా బద్దలుచేస్తుంది. ఇదే వైఖరి యుగోస్లావియా విషయంలో మనం చూశాం. ఇప్పుడు రష్యా విషయంలో కూడా అదే వర్తిస్తుంది. రష్యా దగ్గర చాలా విలువైన ఖనిజ సంపద నిక్షేపాలు - ముఖ్యంగా చమురు, సహజవాయువు - ఉండడం వలన వాటిని కొల్లగొట్టుకు పోవాలంటే రష్యాను ముక్కచెక్కలు చేయడం సామ్రాజ్యవాదులకు మరింత అవసరం అవుతుంది. ఒకసారి రష్యాను ముక్కలు చేయగలిగితే, ఆ తర్వాత మధ్య ఆసియాలోని రిపబ్లిక్‌లపై పట్టు చిక్కించుకోవడం మరింత తేలిక అవుతుంది. ఆ దేశాలలో కూడా ఖనిజ నిక్షేపాల సంపద చాలా ఉంది. ఆ తర్వాత వాళ్ళ దృష్టి చైనాను ముక్కలు చేయడం మీద ఉంటుంది. అందుచేత మనదేశానికి తన సమగ్రతను కాపాడుకోవాలంటే సామ్రాజ్యవాదం విషయంలో స్పష్టమైన వైఖరి ఉండడం అవసరం.

అయితే ప్రస్తుతం రష్యా పట్ల దూకుడుగా వ్యవహరించడంతో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే ప్రమాదంలో పడుతోంది. ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలనే దాని దురాశే ఇందుకు కారణం. అమెరికా ఆధిపత్యం దెబ్బ తింటోంది గనుక సామ్రాజ్యవాదానికి అసలు ఆ దురాశే లేదనుకోవడం, దాని ప్రమాదాన్ని గుర్తించకపోవడం వలన నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని మూడో ప్రపంచ దేశాల ప్రజలు సరిగ్గానే గుర్తించారు. అందుకే రష్యాకు అంత ఎక్కువ మద్దత్తు లభిస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

కాకరేపుతున్న కన్నడ తీర్పు

తెలంగాణలో రజాకార్ల ఫైల్స్ తీసినా ఇదే ఫలితం తప్పదు. కర్నాటకలో సౌత్ ఇండియా స్టోరీ సూపర్ హిట్ దేశ వ్యాప్తంగా ప్రకంపనలు.. విద్వేష కేరళ స్టోరీని తిప్పి కొడుతూ పరిఢవిల్లిన ప్రజాతీర్పు. 'రామమందిరం, బజరంగ్‌బళి కూడా బీజేపీని కాపాడలేకపోయాయి' కర్నాటకలో బీజేపీ ఘోర పరాజయంపై ఇంటర్నేషనల్ హిందూ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తొగాడియా మాటలివి.. 'కర్నాటక ఫలితాలు బీజేపీకి మేల్కొలుపు లాంటివి. కర్నాటకలో కాంగ్రెస్ సులభంగా మెజార్టీ సాధించింది. పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరల తగ్గింపు, నిరుద్యోగ యువతకు ఉపాధి, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే 2024 ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు పడతాయి' అని సూచించడం దేనికి సంకేతం? ఇప్పుడు దేశంలోని ప్రజలెదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కూడా ఇవే కావడం ఇక్కడ గమనించాల్సిన కీల కాంశం... కర్నాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'కేరళ స్టోరీని కర్నాటక ప్రజలు ఎలా తిప్పికొట్టారో శాసనసభ ఎన్నికల్లోనూ అలాంటి ఫలితాన్నే ఇచ్చారు. నీచమైన, విభజన రాజకీయాలను తిరస్కరించిన కన్నడ ప్రజలకు ధన్యవాదాలు. అదే సమయంలో కన్నడ ఫలితాలు తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపవు. ఇక హైదరాబాద్, బెంగళూరు పెట్టుబడుల ఆకర్షణలో పోటీ పడాలి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా యావత్ దేశ వ్యాప్తంగా ఒక స్పష్టమైన మార్పు సంకేతాన్ని సూచిస్తూ, బీజేపీకి ఘోర పరాభవాన్ని చవిచూపించి కన్నడిగులు ఇచ్చిన తీర్పును ఎందుకు అందరూ స్వాగతిస్తున్నారనేది ఇప్పుడు సర్వత్రా చర్చకు తావిస్తోంది. అంటే కర్నాటక తీర్పులో ఏదో బలమైన సూచన కనిపిస్తోందని మనం గుర్తించాల్సిన అవసరం ఉంది.



వనం నాగయ్య
9441877695

తెలంగాణలో రజాకార్ల ఫైల్స్ తెస్తారా..?

ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోపి పండిట్‌లు, ముస్లింల మధ్య ఉన్నఅంతరాలు అంటూ కశ్మీర్ ఫైల్స్, అభ్యుదయ భావాలకు, లౌకిక వాదానికి పెట్టని కోటలా ఉన్న కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేరళ స్టోరీ అంటూ హిందూ మతం నుండి ఒక మతంలోకి మార్పిడులు జరుగు తున్నాయంటూ తీసినట్టుగానే తెలంగాణలోనూ తెలంగాణ సాయుధ పోరాటం నాటి ఘటనలకు ఉటంకిస్తూ రజాకార్ల ఫైల్స్ తీసుకొస్తామన్న చర్చ కూడా జరుగుతోంది. ఇది కూడా రెండు సామాజిక వర్గాల మధ్య విద్వేషాన్ని పెంచేలా ఉండొచ్చని కొందరు అభిప్రాయపడు తున్నారు. ఇక కర్నాటక ఫలితాల గురించి చర్చిస్తే... విభిన్న సమూహాలు, జాతులు, కులాలు, మతాలు, ఆచారాలు, సాంప్రదా యాలు, పద్ధతులు కలిగి ఉండి భిన్నత్వంలో ఏకత్వంలా ఒకే దేశంలోని ప్రజలను విభజించే చర్యలకు ఉపక్రమిస్తున్నారా? మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తున్నారా..? కులమతాలకు ఆజ్యం పోస్తూ లౌకికవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించే చర్యలకు వేగంగా అడుగులు పడుతున్నాయా? పైన చెప్పిన తలపండిన రాజకీయ నాయకులు ఎందుకంతగా స్పందిస్తున్నారో ఇప్పుడు దేశ ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. ఇందులో నిజం ఉందా లేదా అనేది కర్నాటకలో కొద్ది నెలలుగా జరిగిన తంతు మనకు కండ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. బీజేపీ అధిష్టానం కర్నాటక కేంద్రంగా నడిపిన రాజకీయాలు కన్నడిగులను ఎంతలా అసహనానికి గురిచేశాయో ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. ఇది వాస్తవం. సాక్షాత్తూ భారత ప్రధాని హనుమాన్ చాలీసా, జై భజరంగభళి అనడం, రోజుల తరబడి రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనడం, కేంద్ర మంత్రి వర్గంలోని పెద్దలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తెలంగాణ బీజేపీ నేతలు, సినిమా నటులు సైతం బీజేపీకి ప్రచారం చేశారు. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. అంటే ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నేతలు స్పందిస్తున్న కీలక అంశాల్లో వాస్తవం ఉందని రుజువవుతోంది. బీజేపీ చేష్టలకు విసిగి వేసారిన మాజీ ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి సైతం అధికార బీజేపీని వదిలి కాంగ్రెస్, జేడీయూలో చేరడం కూడా బీజేపీ వింత పోకడలు, ప్రజా వ్యతిరేక చర్యలకు అద్దం పడుతోంది.



హిజాబ్‌ను వివాదం చేసిన మంత్రికి చెంపపెట్టు ఫలితం...

వివాదాస్పద మంత్రి, కర్నాటక విద్యాశాఖ మంత్రి బీసీ నగేశ్ గతేడాది కర్నాటకలో చెలరేగిన 'హిజాబ్' వివాదం దేశంలో ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. అయితే హిజాబ్ ధరించి అమ్మాయిలు కాలేజీల్లోకి రాకూడదంటూ బ్యాన్ విధించిన బీసీ నగేశ్ ఎన్నికల్లో ఓడిపోయారు. తిప్టూర్ నుంచి పోటీ చేసిన ఆయన... కాంగ్రెస్ అభ్యర్థి శాదాక్షరి చేతిలో 17,652 ఓట్లతో ఓటమి చవిచూశారు. అంతేకాదు... 2019లో కాంగ్రెస్, జేడీఎస్ నుండి బీజేపీలో చేరిన 17మంది ఫిరాయింపుదారుల్లో సగం మంది ఓడిపోయారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సీన్ రివర్స్ అయింది. ఇప్పటిదాకా బీజేపీ సోషల్ మీ కర్నాటకలో కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. బీజేపీని సౌత్ తరిమి కొట్టింది. హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. 'భజరంగ్‌బళి, కేరళ స్టోరీ, కాంగ్రెస్ టెర్రరిస్టులకు లొంగిపోయింది, కర్నాటకను ఇండియా నుంచి విడగొట్టాలనుకుంటున్నారు' అంటూ మోడీ చేసిన ప్రసంగాలు బీజేపీని కాపాడలేకపోయాయని కామెంట్ చేస్తున్నారు. ఇంకా బీజేపీ నుంచి ఏకంగా 12మంది మంత్రులు ఓటమి పాలయ్యారు. వీరిలో సీనియర్ నేతలు శ్రీరాములు, సుధాకర్, మధుస్వామితో పాటు స్పీకర్ విశ్వేశ్వర్ హెగ్డే కగెరి ఉన్నారు. వీరిలో చాలా మంది కాంగ్రెస్ అభ్యర్థుల చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. అంతేకాదు గుజరాత్ వ్యూహాలు అంటూ ఊదరగొట్టి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే కర్నాటకలో 75మంది కొత్త వారికి టికెట్లు ఇచ్చింది. ఇందులో సుమారు 20మంది మాత్రమే గెలిచారు. అది కూడా సాధారణ మెజార్టీతో. బీజేపీ టికెట్ నిరాకరించిన 10మంది కాంగ్రెస్, జేడీఎస్ పార్టీల్లో చేరి ఘన విజయం సాధించారు.

కన్నడ ప్రజలను అసహనానికి గురిచేసిన బీజేపీ పోకడలు...

కాంగ్రెస్ విజయంలో బీజేపీపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ హామీలు కీలకపాత్ర గృహజ్యోతి: ఇళ్లకు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, గృహలక్ష్మి: ఇంటి మహిళా యజమానికి నెలకు రూ.2,000 ఆర్థిక సాయం, అన్న భాగ్య: పేద కుటుంబాలకు నెలకు ఒక్కొక్కరికి 10కేజీల ఉచిత బియ్యం, యువనిధి: డిగ్రీ చేసిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 శక్తి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి కీలకమైన మ్యానిఫెస్టోలోని అంశాలు ఇక్కడ బలమైన ఓటు బ్యాంకును టర్న్ చేయగలిగాయి. దీంతో పాటు 20నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ యాత్ర చేపట్టగా, అందులో 15చోట్ల కాంగ్రెస్ విజయం సాధించడం మరో విశేషం. 2018లో ఈ 20 నియోజకవర్గాల్లో 5చోట్లే కాంగ్రెస్ గెలుపొందింది. బీజేపీపై ఉన్న వ్యతిరేకతకు కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర ఎన్నికల్లో మూడు సార్లకు పైగా 40శాతం పైన ఓటు షేర్ సాధించింది. అయితే, కర్నాటక ఎన్నికల గెలుపులో లింగాయత్ సామాజిక వర్గం కీలకంగా మారనుందని ముందు నుంచి రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేసినట్టే లింగాయత్లు ప్రభావితం చేసే 67నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 42చోట్ల గెలుపొందింది. ఇది రాబోవు ఫైనల్ ఎన్నికలకు ఒక సరికొత్త మార్గ నిర్దేశమన్న సంకేతం సర్వత్రా చర్చ జరుగుతోంది. విద్వేషం, మత రాజకీయాలు, మనుషుల మధ్య అంతరాలు, చేసే వారికి సరైన గుణపాఠం తప్పదన్న సంకేతాలు సుస్పష్టంగా కండ్ల ముందు కనిపిస్తున్నాయన్న ప్రచారం దేశవ్యాప్తంగా వినిపిస్తోంది.

మానవి

www.navatelangana.com



అదితి చౌహాన్... మహిళల సూపర్ లీగ్‌లో ఆడిన మొదటి భారతీయ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా చరిత్రలో నిలిచిపోయారు. ఇది ఆమె జీవితంలో ఓ గొప్ప మలుపు. ప్రస్తుతం ఎంతో మంది యువతులు ఈ క్రీడలోకి వచ్చేలా ప్రోత్సహిస్తున్న ఆమె తన ఫుట్‌బాల్ ప్రయాణం గురించి, వెస్ట్ హామ్ లేడీస్ యునైటెడ్‌లో తన పని గురించి, తన అభిరుచి ప్రాజెక్ట్ అయిన షీ కిక్స్ ఫుట్‌బాల్ అకాడమీ గురించి ఇలా పంచుకుంటుంది.

ఆట అమ్మాయిలకు శక్తినిస్తుంది

2017లో అదితి వెస్ట్ హామ్ లేడీస్ యునైటెడ్ తరపున ఆడుతున్నప్పుడు మోకాలి గాయం అయింది. దాంతో ఆమె ఉమెన్స్ సూపర్ లీగ్ సీజన్‌కు దూరంగా ఉంది. "గాయం తర్వాత ఏ ఫుట్‌బాల్ క్రీడాకారిణి జాతీయ జట్టులోకి తిరిగి రాలేదు. కానీ నేను మాత్రం అలా చేయలేదు. గాయం తగ్గిన తర్వాత తిరిగి ఆడడం మొదలుపెట్టాను" అని చౌహాన్ చెప్పారు.

మరోసారి గాయం

చెన్నైలో ఈ ఏడాది ఫిబ్రవరిలో నేపాల్‌తో స్నేహపూర్వక మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆమెకు మరోసారి గాయం అయ్యింది. శస్త్రచికిత్సకు ముందు ఓ వెబ్‌సైట్‌తో తన భావాలను పంచుకుంది. ఏప్రిల్ 26న ప్రారంభమైన ఇండియన్ ఉమెన్స్ లీగ్ తప్పిపోయినప్పటికీ మరో బలమైన పునరాగమనం చేస్తాననే నమ్మకంతో ఉంది. "నేను మైదానంలోకి తిరిగి వచ్చా నంటే, భారతదేశం కోసం మళ్లీ ఆడటం ప్రారంభించానంటే నాకు ఉన్న అతిపెద్ద ప్రేరణ నమ్మకం" ఆమె చెప్పారు. గోల్ కీపర్‌గా గత 14 ఏండ్లగా భారత జట్టు కోసం ఆడిన అదితి జాతీయంతో పాటు క్లబ్ సర్క్యూట్‌లో మహిళల ఫుట్‌బాల్‌లో అత్యంత గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఒకరు. 2018-19, 2021-22లో ఇండియన్ ఉమెన్స్ లీగ్(IWL)లో గోకులం కేరళ FCకి రెండు విజయాలు అందించారు.

ఫుట్‌బాల్ మొదటి ఎంపిక కాదు

వాస్తవానికి అదితికి ఫుట్‌బాల్ మొదటి ఎంపిక కాదు. ఆర్మీ కుటుంబంలో పుట్టిన ఆమె దేశం చుట్టూ తిరి గారు. తైక్వాండో ప్రాక్టీస్ చేస్తున్న అన్నయ్య ప్రభావం ఆమెపై ఉండేది. అదితి నాల్గవ తరగతి చదువుతున్న పుడు చదువు కోసం పిల్లల్ని ఢిల్లీకి పంపాలని కుటుంబం నిర్ణయించుకుంది. "చిన్నప్పటి నుండి బయటి ఆటలు ఆడటానికే ఇష్టపడే దాన్ని. స్కూల్లో కూడా అన్ని రకాల క్రీడల్లో చురుగ్గా ఉండేదాన్ని. అంతర్ జిల్లా బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ ఆడేదాన్ని. అండర్-19 మహిళల ఫుట్‌బాల్ జట్టు కోసం ట్రయల్‌కు హాజరు కావాలని నా కోచ్ చెప్పడంతో బాస్కెట్‌బాల్ వైపు మొగ్గుచూపాను" అదితి అన్నారు.

మూడో ఛాయిస్‌గా ఎంపికైంది

రైలులో ప్రయాణించవచ్చు అనే ఆసక్తితో అదితి ఫుట్‌బాల్‌కు ఒప్పు కున్నారు. ఆమె అప్పటికే అథ్లెటిక్ కావడంతో గోల్‌కీపర్‌గా ప్రయత్నించమని కోచ్ సూచించాడు. ట్రయల్స్‌లో ఆమె మూడో ఛాయిస్‌గా ఎంపికైంది. ఫుట్‌బాల్ ఆడటం ప్రారంభించినప్పుడు మహిళల జాతీయ ఫుట్‌బాల్ జట్టు గురించి ఆమెకు ఏమీ తెలియదు. పెద్దగా ప్రోత్సాహం కూడా ఆమెకు లభించలేదు. అదితి నిర్ణయం పట్ల తల్లిదండ్రులు కూడా భయపడిపోయారు. "క్రీడలు ఆడాలనుకుంటే సింగిల్‌గా ఆడేవు ఎందుకు ఎంచుకోకూడదని మా నాన్న నన్ను అడిగారు. నాకు కుటుంబం మద్దతు ఇవ్వలేదు. వారికి అవగాహన లేకపోవడమే అతిపెద్ద సవాలు. తదుపరి దశ ఏమిటి, దాని గురించి ఎలా వెళ్లాలి, ఎలాంటి శిక్షణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో మాకు తెలియదు" అని చౌహాన్ చెప్పారు.

వెస్ట్ హామ్ యునైటెడ్‌లో...

అదితి తనంతట తానుగా అన్ని విషయాల గురించి తెలుసుకుంది. ఇప్పటి వరకు అదే కొనసాగిస్తున్నారు. లక్ష్యం గోల్‌కీపర్‌కి మొదటి ఎంపికగా ఉండాలి. ఆమె 14 ఏండ్లు ఆడిన తర్వాత భారత సీనియర్ మహిళల జట్టులో చోటు సంపాదించారు. మధ్యలో యూనివర్శిటీ ఆఫ్ లాఫ్‌బరోలో స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ చదవడానికి ఆమె యూకే వెళ్లారు. వెస్ట్ హామ్ యునైటెడ్‌లో చేరారు. మహిళల సూపర్ లీగ్‌లో ఆడిన మొదటి భారతీయ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా నిలిచింది.

అత్యున్నత స్థాయికి చేరేలా...

అదితి ఏర్పాటు చేసిన ఫౌండేషన్ వెనుకబడిన బాలికలు ఫుట్‌బాల్ ప్లేయర్‌లుగా మారడా నికి మద్దతు ఇస్తుంది. "గత ఏడాది జనవరి నుండి మేము నిరుపేద కుటుంబాలకు చెందిన 30 మంది బాలి కలకు ఉచిత ఫుట్‌బాల్ కోచింగ్ ఇస్తున్నాము. మేము వారికి ఉచిత రవాణా కూడా ఏర్పాటు చేస్తాము. ఢిల్లీ క్లబ్ సర్క్యూట్‌లో ఆడే షీ కిక్స్ FC అనే క్లబ్‌ను కూడా నమోదు చేసాము" అని ఆమె పంచుకున్నారు.

ఉచిత ఫుట్‌బాల్ కోచింగ్

"క్లబ్ పోటీ వాతావరణాన్ని సృష్టిస్తుంది. జాతీయ జట్టు లేదా ఇతర వృత్తి పరమైన క్లబ్‌లచే స్కౌట్ చేయ డానికి, సామాజిక, ఆర్థిక మార్పుకు అవకాశాలను తెరవడానికి బాలికలకు వేదికను అందిస్తుంది. ఆట ఆడపిల్లలను శారీరకంగా సవాలు చేస్తుంది. మానసికంగా ఒక స్టాండ్ తీసుకోవడానికి, అభిప్రాయాలను ఏర్పరచుకోవడానికి వారికి శక్తిని స్తుంది. ప్రతి అమ్మాయి అత్యున్నత స్థాయికి చేరుకోక పోవచ్చని అర్థం చేసుకున్నాను. అయితే క్లబ్ కొనసాగించడం అంత సులభం కాదు. అందుకే మేము ప్రోగ్రామ్‌కు నిధులు సమకూర్చడానికి క్రౌడ్‌ఫండింగ్ స్పాన్సర్‌లను చూస్తున్నాము" అని ఆమె అంటున్నారు.







అవగాహన కల్పించేందుకు

"ఆట నన్ను మంచి వ్యక్తిని చేసింది. ఎందుకంటే నేను నా సొంతంగా జీవించడం నేర్చుకున్నాను. నాకు కావల్సినవి నేనే చూసుకో గలుగుతున్నాను. ఒక సైకిల్ కొన్నాను. దాంతో రైలు ప్రయాణంలో డబ్బు ఆదా చేసుకోవచ్చు" అని ఆమె జతచేస్తున్నారు. ఆమె గాయం నుండి తిరిగి కోలుకొని వచ్చిన తర్వాత భారతదేశంలో మహిళల ఫుట్‌బాల్‌లో అట్టడుగు స్థాయిలో పెద్దగా మార్పు రాలేదని ఆమె గ్రహించారు. క్రీడపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 2019లో షీ కిక్స్ ఫుట్‌బాల్ అకాడమీని ప్రారంభించారు.

వేసవిలో జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే..



కాలాలు మారే కొద్ది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం కనిపిస్తుంది. ఇందుకు తగిన జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి... ఆరోగ్యం అంటే కేవలం శరీరమే కాదు, జుట్టు పైనా శ్రద్ధ వహించాలి. కొన్ని అలవాట్లు మంచివి అయినట్లే, కొన్ని చెడ్డవి కూడా ఉంటాయి. కొన్ని మంచి అలవాట్లు అయినప్పటికీ కాలాన్ని బట్టి వాటి ప్రభావం మారుతుంది. అలాంటి కొన్ని అలవాట్ల గురించి తెలుసుకుందాం...

- వేసవిలో ఉండే ఎండ వల్ల జుట్టు పొడిబారిపోతుంటుంది. అందువల్ల విటమిన్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. లేదంటే జుట్టు మృధుత్వాన్ని కోల్పోతుంది.
- బయటకు వెళ్లాల్సి వస్తే టోపీలు, స్కార్ఫ్‌లు వంటి ధరించడం వల్ల ఎండ నుంచి రక్షణ పొందవచ్చు.
- వేసవి తాపానికి ఎక్కువ మంది స్విమ్మింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. ఆ సమయంలో జుట్టు ఎక్కువ సేపు నీటిలో నానుతుంది. అంతేకాదు, అటువంటి నీటిలో క్లోరిన్ తక్కువ pH కలిగి ఉంటుంది. దీని వల్ల జుట్టు పొడిగా, బలహీనంగా, పెళుసుగా తయారవుతుంది. ఇటువంటి సమయంలో అవసరమైన మాయిశ్చరైజర్స్ రాసుకోవడం వల్ల కొంత వరకు జుట్టను సంరక్షించుకోవచ్చు.
- వేడి నీటితో స్నానం చేయడం శరీరానికి చాలా ఉపశాంతిగా అనిపిస్తుంది. కానీ వేడి నీళ్ళు జుట్టులోని సహజ నూనెలను కరిగిస్తాయి. అదనంగా, అధిక ఉష్ణోగ్రతలు తలపై ఉన్న సేబాషియస్ గ్రంధులను ప్రేరేపిస్తాయి. వాతావరణ ఉష్ణోగ్రతల వల్ల పొడిబారి, ఉన్న జుట్టు వేడి నీటి స్నానం వల్ల మరింత దెబ్బతినే అవకాశం ఉంది. ఒకవేళ వేడి నీటితో తలస్నానం చేసినప్పటికీ మళ్ళీ చల్లని నీటితో తలకు కడగడం వల్ల కొంత మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాదు, తలస్నానం చేసిన తర్వాత జుట్టుకు ఉన్న తడిని తొలగించడానికి టవల్‌తో రుద్దుతుంటాం. దీని వల్ల కూడా సమస్య వస్తుంది. ఇందుకు కాటన్ టవల్‌తో నెమ్మదిగా తుడవాలి.
- తల దువ్వడానికి చెక్క దువ్వెనలు ఉపయోగించడం వల్ల జుట్టు చిక్కులు త్వరగా విడవడతాయి.
- హెయిర్ డ్రయర్స్ వాడటం వల్ల జుట్టు మృధుత్వాన్ని కోల్పోతుంది. ఇవి జుట్టును పెళుసుగా మారుస్తాయి. సహజంగా ఆరబెట్టుకునేందుకు మాత్రమే ప్రయత్నించాలి.
- వేసవిలో పొడవాటి జుట్టు అనేక సమస్యలను సృష్టిస్తుంది. అలాంటి జుట్టు ఉన్నవారు ఎక్కువగా బిగుతుగా జుట్టును పట్టేసి ఉంచినట్లు చేయకూడదు. అంతేకాదు జుట్టు చిట్లకుండా జాగ్రత్తలు పాటించాలి.
- హెయిర్ కండిషనర్స్ లాంటి ఉత్పత్తులు వాడుతున్నట్లయితే వేసవి కాలానికి అవి సరిపోతాయా లేదా అని ఒకసారి పరిశీలించుకోండి. అవసరమైతే అలాంటి ఉత్పత్తులు ఏవైనా ఉంటే మార్చడానికి వెనుకాడకండి. తేలికపాటి ఉత్పత్తులతో వేసవిలో జుట్టు సంరక్షణ చేసుకోవడం వల్ల మృధుత్వాన్ని కాపాడుకోవచ్చు.

ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలతో వేసవిలో జుట్టు సంరక్షణ చేసుకోవచ్చు.

కార్పొరేట్, మత శక్తులకు గుణపాఠం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కర్నాటక ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు పెద్ద గుణపాఠం అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకుంటే దేశవ్యాప్తంగా అధోగతి పాలు కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఉద్యమం చేయబోతున్నట్టు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రూ300 కే వంట గ్యాస్ బండ, మహిళలకు 2000 రూపాయల పింఛన్, ప్రజా పంపిణీ వ్యవస్థను బలపరచడం, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం, నిరుద్యోగ భృతి కల్పన వంటి వాటికి ప్రజలు ఆమోదం తెలిపారని చెప్పారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయ విధానాలు తప్ప కార్పొరేట్ విధానాలు కాదని కన్నడ ప్రజలు తేల్చిచెప్పారన్నారు. కర్నాటకలో కొత్తగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టి లాభ పడాలని చూసిన బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రజలను కులం, మతం పేరుతో విడగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం ప్రజాస్వామ్యం వ్యవస్థలో సాధ్యం కాదని ఈ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. కర్ణాటక ప్రజల తీర్పు ప్రజాస్వామ్య శక్తులకు , బీజేపీయేతర ప్రభుత్వాలకు గొప్ప ఊపు ఇచ్చిందని అన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బి.పద్మ, మచ్చా వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు రాష్ట్ర సహాయ కార్యదర్శులు వీరన్న, కందుకూరి జగన్, రాళ్ల బండి శశిధర్, మేకల అంజనేయులు, ములకలపల్లి రాములు ఎం వెంకటయ్య పాల్గొన్నారు.

ఖర్గేకు సమన్లు

(మొదటిపేజీ తరువాయి)

'భజరంగ్ దళ్ హిందుస్థాన్' సంస్థ అధ్యక్షుడు హితేష్ భరద్వాజ్... మల్లిఖార్జున ఖర్గేపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో ఖర్గేకు పంజాబ్ కోర్టు సమన్లు జారీ చేసింది. కాగా, కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో బజరంగ్ దళ్‌ను సిమి, అల్-ఖైదా వంటి దేశ వ్యతిరేక సంస్థలతో పోల్చిందని పిటిషనర్ హితేష్ తెలిపారు. దీనిపై సీనియర్ డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. జులై 10న కోర్టుకు హాజరు కావాలని సివిల్ జడ్జి రమణదీప్ కౌర్ ఏఐసీసీ అధ్యక్షుడికి సమన్లు జారీ చేసింది.

రేపటి నుంచి వందేభారత్‌కు 16 కోచ్‌లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వందేభారత్ రైళ్లలో బుధవారం నుంచి 16 కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ తెలిపారు. ప్రస్తుతం 8 బోగీలతో నడుస్తున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ రైళ్లలో 16 కోచ్‌ల ఏర్పాటుతో మార్పు ఉంటుందని చెప్పారు. రైలు ప్రయాణంలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సోమవారంనాడిక్కడి రైల్ నిలయంలో ఆయన జోన్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం ద్వారా చేపడుతున్న రైల్వేస్టేషన్ల అభివృద్ధిపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

నేడు ఈ-గరుడ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్-విజయవాడ మార్గంలో 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. దానిలో తొలి విడతగా 10 బస్సులను మంగళవారం మియాపూర్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభిస్తారు. ఆయనతో పాటు టీఎస్ఆర్టీసీ ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కూడా పాల్గొంటారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రతి 20 నిముషాలకు ఒక బస్సును నడుపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులకు 'ఈ-గరుడ' అని పేరు పెట్టారు. రాబోయే రెండేండ్లలో 1,860 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించిన విషయం తెలిసిందే.

శాక్స్ ఉద్యోగులకు అందని జీతాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నెల ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్నా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ఉద్యోగులకు జీతాలందలేదు. మూడు నెలల నుంచి ప్రతి నెలా జీతాలు ఆలస్యంగా ఇస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి నెలా ఐదో తేదీలోపు ఇచ్చే జీతాలు కొంత కాలంగా 20వ తేదీ వచ్చినా అందడం లేదని సమాచారం.

దీంతో ఉద్యోగుల ఇంటి అద్దె, హోమ్ లోన్లు, ఇతర ఈఎంఐలు కట్టలేక డిఫాల్టర్లుగా మిగిలిపోవాల్సి వస్తున్నది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ (న్యాకో) నిబంధనల మేరకు ఉద్యోగులకు ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలివ్వాల్సి ఉంటుంది. దానికి అంతకు ముందు నెలలో 20వ తేదీ తర్వాత జిల్లాల వారీగా హాజరు పట్టికను రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చేరుతుంది. ప్రతి నెలా 30వ తేదీ వరకు జీతాలకు సంబంధించిన ఫైల్‌ను సిద్ధం చేస్తారు.

మరుసటి నెల ఒకటో తేదీ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫైల్‌పై సంతకం చేసి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆమోదంతో జీతాల ఫైల్ బ్యాంకుకు పంపించడం ఆనవాయితీ.

అయితే కొత్తగా వచ్చిన అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మూడు నెలల నుంచి ఈ ప్రక్రియను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే జీతాల ఆలస్యానికి కారణమని తెలుస్తున్నది. సొసైటీ పరిధిలో 750 మందికి పైగా పని చేస్తున్నారు. వీరిలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, కౌన్సిలర్లు, ఫార్మసిస్టులు, కేర్ కో ఆర్డినేటర్ వంటి కేడర్లలో ఉండి రోగులకు సేవలందిస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో, ఐసీటీసీ, పీపీటీసీపీ, బ్లడ్ బ్యాంక్, ఏఆర్‌టీ సెంటర్లు తదతర విభాగాల్లో ఉంటూ హెచ్‌ఐవీ మందుల సరఫరా తదితర సేవలందిస్తున్నారు. ఇప్పటికైనా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్ది సకాలంలో జీతాలు అందేలా చూడాలని ఉద్యోగులు కోరుతున్నారు.

నిరుద్యోగులను మోసం చేసిందే మోడీ..

(మొదటిపేజీ తరువాయి)

మార్చ్ చేయాలని సవాల్ విసిరారు. పేపర్లు లీక్ చేసి విద్యార్థులు, యువతను ఇబ్బందులకు గురి చేసిన పార్టీ బీజేపీ అని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయంటే సుస్థిరమైన ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వం వచ్చినట్టని, వచ్చే ఎన్నికల్లో 100 సీట్లతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ గ్రామంలో సోమవారం 'ఫ్యాక్స్‌కాన్ కంపెనీకి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డితో కలిసి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు.

ఫ్యాక్స్‌కాన్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడి పెట్టించేందుకు మార్చి 2న సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. రెండున్నర నెలల్లో ప్లాంట్‌కు భూమి పూజ నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఫ్యాక్స్‌కాన్ కంపెనీ దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది కానీ తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాల్లో ఉన్నంత వేగం, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలన్న నిబద్ధత ఇంకెక్కడ చూడలేదని మీడియా సాక్షిగా ఫ్యాక్స్‌కాన్ ప్రతినిధి బృందం చెప్పడం గర్వంగా ఉందన్నారు. తొమ్మిదేండ్లలో దేశ విదేశాలకు తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు.

ఫ్యాక్స్‌కాన్ కంపెనీతో 35 నుంచి 40 వేల ఉద్యోగాలు వస్తాయని, మొత్తంగా లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని వివరించారు. ఇందులో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలన్న ఉద్దేశంతో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో సంపద సృష్టికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున కృషి చేస్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం విచిత్రంగా ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేని దౌర్భాగ్యపు ప్రతిపక్షాలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాలను, అన్ని వర్గాలను కలుపుకొని సంక్షేమమే ఎజెండాగా ముందుకు పోతుందన్నారు. రాష్ట్రం వ్యవసాయం నుంచి ఐటీ దాకా అన్ని రంగాల్లో అగ్రపథాన దూసుకుపోతుందన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కావస్తుందన్నారు. మూడు, నాలుగేండ్లలో కొంగర కలాన్, మహేశ్వరం ప్రాంతాలు ప్రగతి బాట పట్టాయని తెలిపారు. 'రజనీకాంత్ లాంటి వ్యక్తులు హైదరాబాద్ న్యూయార్క్ నగరంలా మారిందని ఊరికే అనలేదని, నగరం అద్భుతంగా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ వంద సీట్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు...

(మొదటిపేజీ తరువాయి)

ఉల్లంఘించే కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోకుండా ఇంటర్ బోర్డు చోద్యం చూస్తున్నదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఇలా చేస్తున్నదంటూ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అటకెక్కిన కార్పొరేట్ కాలేజీల నియంత్రణ

తెలంగాణ వస్తే నారాయణ వంటి కార్పొరేట్ కాలేజీలను నియంత్రిస్తామని ఉద్యమ నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు పలుసార్లు ప్రకటించారు. దీంతో ఫీజులు తగ్గుతాయనీ, అందరికీ అందుబాటులో ఇంటర్ విద్య ఉంటుందని ఆశించారు. అధికారంలోకి వచ్చాక దాని సంగతినే ప్రభుత్వం మరిచిపోయిందంటూ విద్యావేత్తలు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కార్పొరేట్ కాలేజీల నియంత్రణ అటకెక్కింది. వాటి విద్యావ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండడమే ఇందుకు నిదర్శనం. విద్యాసంస్థలు కూడా విస్తరించాయి. ఇంకోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల విద్యారంగంలోకి వచ్చాయి. దీంతో నర్సరీ నుంచి ఇంటర్మీడియెట్ వరకు విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లోనే చదువుతున్నారు. అంటే కార్పొరేట్ కాలేజీల విద్యావ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా విలసిల్లుతున్నది. కానీ అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. ఫీజులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే కార్పొరేట్ కాలేజీలకే ప్రభుత్వం అండగా ఉంటున్నదన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి ఏపీ తరహాలోనే తెలంగాణలో ఇంటర్ బోర్డును కార్పొరేట్ కాలేజీలు శాసిస్తున్నాయన్న విమర్శలొస్తున్నాయి. అయినా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.

ఆ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి : అశోక్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ, రాష్ట్ర సహాయ కార్యదర్శి

వేసవికాలంలో తరగతులను నిర్వహించొద్దని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చెప్పినా కార్పొరేట్ కళాశాలల్లో విచ్చలవిడిగా తరగతులు నిర్వహిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె అశోక్‌రెడ్డి విమర్శించారు. విద్యార్థులకు నెల రోజులు సెలవులిచ్చినా తరగతులు నిర్వహించి వారిని మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నాయని అన్నారు. బోర్డు అధికారులకు తరగతులు నిర్వహిస్తున్నాయంటూ విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. అధికారులు కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. అందుకే ఆ కాలేజీలపై చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. సోమవారం సనత్ నగర్‌లో తరగతులు నిర్వహిస్తున్న ఓ కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి ఆ కాలేజీపై చర్యలు తీసుకుని సీజ్ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీయేతరులు నివసించొచ్చు

- ఓటు కూడా వేయొచ్చు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : షెడ్యూల్డ్ తెగల సభ్యులు కాని పౌరులు సహేతుకమైన పరిమితులకు లోబడి రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో స్థిరపడవచ్చని సుప్రీంకోర్టు వివరించింది. అలాంటి పౌరులకు ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో కూడా ఓటు హక్కు ఉంటుందని కోర్టు పేర్కొంది. షెడ్యూల్డ్ తెగల ఆర్థిక, సాంస్కృతిక ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరమున్న ప్రాంతాలను గుర్తించే అధికారాన్ని ఐదో షెడ్యూల్ రాష్ట్రపతికి ఇస్తుంది. ప్రస్తుతం, పది రాష్ట్రాలు ఐదో షెడ్యూల్ ప్రాంతాలను కలిగి ఉన్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లు ఉన్నాయి.

ఆదివాసీస్ ఫర్ సోషల్ అండ్ హ్యూమన్ రైట్స్ యాక్షన్ అనే సంస్థ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈనెల 10న తీర్పు వెలువరించింది. ఆదివాసీయేతర పౌరులకు షెడ్యూల్డ్ ప్రాంతంలో నివసించే హక్కు ఉందని ఒరిస్సా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఈ సంస్థ సవాలు చేసింది. హైకోర్టు ఉత్తర్వు1977 నుంచి షెడ్యూల్డ్ ఏరియాగా ఉన్న సుందర్‌గఢ్ జిల్లాకు సంబంధించినది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లోని క్లాజ్ (1)లోని సబ్‌క్లాజ్ (ఇ) ప్రకారం, ప్రతి పౌరుడికి భారత భూభాగంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించడానికి మరియు స్థిరపడటానికి హక్కు ఉంది" అని న్యాయమూర్తులు జస్టిస్ ఎ.ఎస్ ఓకా, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. "అయితే, ఒక చట్టం చేయడం ద్వారా ఆర్టికల్ 19లోని క్లాజ్ (5)లో అందించిన విధంగా పేర్కొన్న ప్రాథమిక హక్కుపై సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. కాబట్టి, గిరిజనేతరులకు షెడ్యూల్డ్ ప్రాంతంలో స్థిరపడే హక్కు లేదనే వాదనను మేము తిరస్కరించాం " అని వివరించింది.ఐదో షెడ్యూల్‌ను పార్లమెంటు ఆమోదించిన చట్టం అని సంస్థ చేసిన వాదనను బెంచ్ తప్పుగా భావించింది. "ఐదో షెడ్యూల్ ఒక చట్టం అని భావించినప్పటికీ, ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం ప్రాథమిక హక్కుల సాధనపై ఎలాంటి పరిమితులనూ విధించదు" అని వివరించింది.

ఆ ఘర్షణలు బీజేపీ కుట్రే


(మొదటిపేజీ తరువాయి)

కుదుర్చుకునేందుకు బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రయత్నిస్తున్న తరుణంలో డెయిలీ మెయిల్ ప్రచురించిన ఈ వార్త రెండు దేశాల మధ్య దౌత్యపరమైన తుపాను సృష్టించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఏం జరిగిందంటే...

గత వేసవిలో లీసెస్టర్‌లో జాతి ఘర్షణలు చెలరేగాయి. కొత్తగా వచ్చిన హిందూ వలసవాదులు, నగరంలో స్థిరపడిన ముస్లింల మధ్య అంతకు ముందు నెలల తరబడి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బ్రిటన్‌లో జాతుల మధ్య సామరస్యానికి లీసెస్టర్ పెట్టింది పేరు. ఈ ఉద్రిక్తతల కారణంగా ఆ నగరం పేరుప్రతిష్టలకు విఘాతం ఏర్పడింది. గత ఆగస్టులో భారత్-పాకిస్తాన్ క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన తర్వాత హిందూ, ముస్లిం యువకుల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. దీంతో అంతర్జాతీయ మీడియా దృష్టి లీసెస్టర్‌పై పడింది. అదే సమయంలో భారత్‌లో హిందువులపై ముస్లింలు దాడులు చేశారంటూ దుష్ప్రచారం సాగించారు. దీనిపై బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున సందేశాలు, మీమ్స్ పంపడం మొదలెట్టారు. ఇవి లీసెస్టర్‌లో ఉన్న హిందువుల వాట్సప్ గ్రూపులలో చక్కర్లు కొట్టాయి. గత ఆగస్ట్ 28న భారత్-పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన తర్వాత సెప్టెంబర్ 22 వరకూ లీసెస్టర్‌లో అనేక రాత్రులు నిరసన ప్రదర్శనలు జరిగాయి. హిందూ యువకులు 'జై శ్రీరామ్' అని నినాదాలు చేస్తూ వీధుల్లో తిరిగారు. లీసెస్టర్‌లోని హిందూ, ముస్లింలు, వారి నివాసాలు, ప్రార్థనా మందిరాల పైన దాడులు జరిగాయని వార్తలు వచ్చాయి. దేశంలోని హిందువులందరికీ తానే నాయకుడిగా ప్రచారం చేసుకోవాలన్న మోడీ ఆకాంక్షలో భాగంగానే ఇదంతా జరిగిందని భద్రతా వర్గాలు డెయిలీ మెయిల్ పత్రికకు తెలిపాయి. లీసెస్టర్ దాడులలో సోషల్ మీడియా పాత్రపై ఘర్షణల అనంతరం పలు అధ్యయనాలు జరిగాయి.


నవతెలంగాణ



గ్రాఫ్‌డౌన్..

- చేజారుతున్న కమలం
- కర్నాటక తర్వాత ...కేవలం 15 రాష్ట్రాల్లో బీజేపీ







న్యూఢిల్లీ: కర్నాటక ఫలితాల తర్వాత బీజేపీ చేతిలోనుంచి మరో రాష్ట్రం తగ్గింది. ఇప్పుడు బీజేపీ అధికారం 15 రాష్ట్రాల్లో మిగిలింది. మెజారిటీ ఉన్న 6 రాష్ట్రాల్లో, మిత్రపక్షాలున్న 9 రాష్ట్రాల్లో ప్రభుత్వం నడుస్తోంది. దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ ప్రభుత్వంలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గరిష్ట ఉనికిని కలిగిఉన్నది.వాస్తవానికి బీజేపీకి ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా..అక్కడ ఉన్న బీజేపీయేతర ప్రభుత్వాలను అడ్డదారుల్లో కూల్చి అధికారమెక్కినవే అధికంగా ఉన్నాయన్నది నిర్వివాదాంశం.

ఐదేండ్లలో ఏం జరిగిందంటే..

మే 2018 నుంచి మే 2023 వరకు అంటే ఐదేండ్లలో జరిగిన అన్ని అసెంబ్లీ ఎన్నికలను విశ్లేషిస్తే.. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి, అందులో ఆరు ఎన్నికలలో మాత్రమే బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించింది. మరో 16 రాష్ట్రాల్లో కమలం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ఎన్నికల తీరుతెన్నులు..

ప్రస్తుతం దేశంలో 30 శాసన సభలు ఉన్నాయి. రెండు కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ పుదుచ్చేరి కూడా ఉన్నాయి. కర్నాటక ఫలితాల తర్వాత 15 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. ఇందులో 9 రాష్ట్రాలు మాత్రమే అధికారంలో ఉన్నాయి. మిగిలిన 6 రాష్ట్రాల్లో కూటమి భాగస్వాములతో కొనసాగుతున్నాయి. అయితే ఇవేవీ దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు కావు. 2018లో బీజేపీ 21 రాష్ట్రాలను, దేశ జనాభాలో 71శాతం మందిని పాలించింది, కానీ ఇప్పుడు బీజేపీ అధికారం జనాభాలో 45 శాతానికి తగ్గిపోయింది. బీజేపీ లేదా దాని భాగస్వామ్య ప్రాంతాలలో కేవలం ఏడు రాష్ట్రాల జనాభా కోటి కంటే ఎక్కువ.

సౌత్ ఇండియా నుంచి బీజేపీ క్లీన్ స్వీప్.. నార్త్ ఈస్ట్ లో 3 బీజేపీ సీఎంలు

ఈశాన్య భారతదేశం (సిక్కింతో సహా): ఈశాన్య ప్రాంతంలోని 8 రాష్ట్రాల్లో మొత్తం 498 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో బీజేపీకి 206 మంది ఎమ్మెల్యేలు అంటే 41.3% ఉన్నారు. అదేవిధంగా, ఈశాన్య రాష్ట్రాల నుంచి మొత్తం 25 మంది ఎంపీలు వచ్చారు. వీరిలో బీజేపీకి 15 మంది ఎంపీలు అంటే 60% ఉన్నారు. అసోంలో హేమంత్ బిస్వా శర్మ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నది. నాగాలాండ్‌లో నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ)నాయకత్వంలో బీజేపీ అధికారంలో ఉంది. ఎన్‌డీపీపీకి చెందిన నే నీఫియు రియో ముఖ్యమంత్రిగా ఉన్నారు.. మణిపూర్‌లో స్థానిక పార్టీలైన ఎన్‌పీపీ, ఎన్‌పీఎఫ్, కేపీఏలతో కలిసి బీజేపీ సంకీర్ణ సర్కార్ నడుస్తోంది. బీజేపీకి చెందిన బీరేన్ సింగ్ సీఎంగా ఉన్నారు. ఇప్పటికే ఆ రాష్ట్రంలో అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరాయి.

మిజోరామ్‌ను మిజో నేషనల్ ఫ్రంట్ పాలిస్తోంది. జోరంతంగా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. త్రిపురలో బీజేపీ అధికారంలో ఉండగా, ఇక్కడ మాణిక్ సాహా ముఖ్యమంత్రి పాలన సాగుతోంది.. అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారంలో ఉంది. ఇక్కడ పెమా ఖండూ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా అధికారంలో ఉంది. ప్రేమ్ సింగ్ తమాంగ్ సీఎం. రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మెల్యేలు లేరు, కానీ ఎస్కేఎంలో బీజేపీ నేతత్వంలోని ఎన్డీఏలో భాగమే.

> **బెడిసికొట్టిన వ్యూహం..**
>
> సార్వత్రికానికి ముందే దక్షిణాది రాష్ట్రాలో తొలిదశగా కర్నాటకలో అడుగుపెట్టాలని వేసిన బీజేపీ వ్యూహం కాస్త బెడిసికొట్టింది. పార్టీలో ఓటమిపై పోస్టుమార్టం మొదలైంది. హిందుత్వం,మత విభజన రాజకీయాలను తెరపైకి తెచ్చినా..ఓటరన్న తిప్పికొట్టాడు. తాను ఎదుర్కొంటున్న బతుకు భారాలు..పూట గడవటం గురించి ఆలోచించే స్థితికి చేరుకున్నాడు. దాని ఫలితమే కర్నాటక ఎన్నికల రిజల్ట్ అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

వెస్ట్ ఇండియా (మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్): మహారాష్ట్రలో శిండే నేతత్వంలోని శివసేనతో బీజేపీ ప్రభుత్వం ఉంది. గుజరాత్‌లో బీజేపీకి, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఉంది. ఈ మూడు రాష్ట్రాల్లోని 670 మంది ఎమ్మెల్యేల్లో 331 మంది బీజేపీకి చెందిన వారు, అంటే 49%. అదేవిధంగా, ఈ రాష్ట్రాల్లోని మొత్తం 99 మంది ఎంపీలలో 73 మంది బీజేపీకి చెందిన వారు, అంటే 72%.

తూర్పు భారతదేశం (బీహార్, బెంగాల్, జార్ఖండ్, ఒడిశా): బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్‌లో తణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, జార్ఖండ్‌లో జేవీవీప్రభుత్వం ఉంటే.. ఒడిశాలో బీజేడీ ప్రభుత్వం ఉన్నాయి. అంటే తూర్పు భారతదేశంలో ఎక్కడా బీజేపీ ప్రభుత్వం లేదు. ఇక్కడ మొత్తం 722 మంది ఎమ్మెల్యేలలో 196 మంది బీజేపీకి చెందిన వారు, అంటే 27%. అదేవిధంగా, ఈ రాష్ట్రాల నుంచి మొత్తం 117 మంది ఎంపీలలో 54 మంది బీజేపీకి చెందిన వారు, అంటే 46%.

ఉత్తర భారతం (ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్, యూపీ, ఉత్తరాఖండ్): ఉత్తర భారతదేశంలో హర్యానా, యూపీ, ఉత్తరాఖండ్‌లు బీజేపీ పాలనలో ఉన్నాయి. ఉత్తర భారతదేశం నుంచి మొత్తం 818 మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు, అందులో బీజేపీకి మొత్తం 377 మంది ఎమ్మెల్యేలు అంటే 46% ఉన్నారు. అదేవిధంగా మొత్తం 189 ఎంపీల్లో బీజేపీకి 98 ఎంపీలు అంటే 52% ఉన్నారు.

మధ్యభారత్ (ఎంపీ, ఛత్తీస్‌గఢ్): మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నాయి. ఇక్కడ మొత్తం 420 మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు, అందులో 144 మంది బీజేపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంటే 34% మంది ఉన్నారు. అదేవిధంగా మొత్తం 40 మంది ఎంపీల్లో 37 మంది బీజేపీకి చెందిన వారు అంటే 92%.

దక్షిణ భారతదేశం

కర్నాటక ఓటమి తర్వాత ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం లేదు. దక్షిణ భారతదేశంలోని 5 రాష్ట్రాలు , ఒక కేంద్రపాలిత ప్రాంతం నుంచి మొత్తం 130 మంది లోక్‌సభ ఎంపీలు వచ్చారు. వీరిలో బీజేపీకి 29 మంది ఎంపీలు అంటే 22% మాత్రమే ఉన్నారు. వీరిలో కర్నాటక నుంచి 25 మంది ఎంపీలు, తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలు ఉన్నారు.

దక్షిణ భారతదేశంలోని ఈ రాష్ట్రాల అసెంబ్లీలలో మొత్తం 923 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో కర్నాటక ఎన్నికల వరకు బీజేపీకి మొత్తం 135 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కర్నాటకలో బీజేపీకి 40 మంది ఎమ్మెల్యేలు తగ్గిన తర్వాత ఈ సంఖ్య 95కి పడిపోయింది. అంటే దక్షిణ భారతదేశంలోని మొత్తం ఎమ్మెల్యేలలో బీజేపీకి కేవలం 10% మంది మాత్రమే ఉన్నారు.

బీజేపీ నేతల ద్వేషపూరిత ప్రసంగాలపై

కౌంటర్ దాఖలు సమయం

- బృందా కరత్ పిటీషన్‌లో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు సుప్రీం ఆదేశం

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ద్వేషపూరిత ప్రసంగాలు చేసినందుకు బీజేపీ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాని కోరుతూ సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించేందుకు ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సమయం మంజూరు చేసింది. 2020లో ద్వేషపూరిత ప్రసంగాలు చేశారన్న ఆరోపణలపై బిజెపి నేతలు అనురాగ్ ఠాకూర్, పర్వేశ్ వర్మలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) నేత .బృందా కరత్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ఢిల్లీ పోలీస్ కమిషనర్ కు సమయం ఇచ్చింది. బీజేపీ నేతలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలంటూ బృందా కరత్ చేసిన అభ్యర్థనను తిరస్కరించిన ట్రయల్ కోర్ట్ ఆర్డర్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం విచారించింది. ఢిల్లీ పోలీస్ కమిషన్ తరపున హాజరైన న్యాయవాది హాజరై, కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరారు. అందుకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఈ అంశాన్ని తదుపరి ఆగస్టు 14న జాబితా చేయాలని ఆదేశించింది.

అనుమతి లేదని పేర్కొంటూ ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించేందుకు మేజిస్ట్రేట్ నిరాకరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై నోటీసులు జారీ చేస్తున్నప్పుడు, ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి అనుమతి అవసరమన్న మేజిస్ట్రేట్ వైఖరి సరికాదని సుప్రీంకోర్టు ప్రాథమికంగా పేర్కొంది. నిందితులపై ఎలాంటి నేరం జరగలేదని ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన స్టేటస్ రిపోర్టును మేజిస్ట్రేట్ వాస్తవానికి అంగీకరించలేదని కూడా బెంచ్‌కు విచారణ చివరి తేదీలో సమాచారం అందింది. "దేశ్ కే గద్దరోన్ కో, గోలీ మార్‌నా సలోన్ కో" (దేశద్రోహులను..కాల్చిచంపేయండి)అంటూ నినాదాలు చేస్తూ అనురాగ్ ఠాకూర్ 2020 జనవరి 27 నాటి ప్రసంగంతో సహా ఇద్దరు రాజకీయ నాయకులు చేసిన పలు ప్రసంగాలను కరత్ తన అభ్యర్థనలో పేర్కొన్నారు. 2020 జనవరి 27- 28 తేదీలలో బిజెపి ప్రచారం చేస్తున్నప్పుడు, ఆ తరువాత మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పర్వేష్ వర్మ చేసిన మరో ప్రసంగం గురించి కూడా ప్రస్తావించారు.

చిచ్చుపెట్టే రాజకీయాలు చాలాకాలం ఉండవు : మల్లురవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చాలాకాలం ఉండవని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పేరుకే ఏక్తా యాత్ర అనీ, అది హిందువులను విడగొట్టేలా బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ యాత్ర ఉందని విమర్శించారు. ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ప్రమాదమేమి లేదు...

హిందూమతానికి వచ్చిన ప్రమాదమేమి లేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ స్పష్టం చేశారు. హిందూ ఏక్తా యాత్రలో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడిన మాటలు వాస్తవ విరుద్ధమని ఖండించారు. సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచం ఏనాడో గుర్తించిందని తెలిపారు. కేవలం రాజకీయాల కోసం మతాన్ని వాడుకోవద్దని హితవు పలికారు.

ఖనిజ నిక్షేపాల అన్వేషణకు కృషి చేయాలి

- జీఎస్ఐ డీజీ డాక్టర్ యస్.రాజు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ ఆత్మగౌరవాన్ని, సంపూర్ణ వృత్తి నైపుణ్యాన్ని కాపాడుకుంటూ దేశ అభివృద్ధి కోసం దోహదపడే ఖనిజ నిక్షేపాల అన్వేషణకు కషి చేయాలని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ యస్.రాజు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణా సంస్థలో భూశాస్త్రవేత్తల ఐదు బ్యాచ్‌ల శిక్షణ ప్రారంభ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్ఐలో ప్రతిభావంతులైన అధికారులున్నారనీ, భౌగోళిక శాస్త్రవేత్తలే సంస్థ భవిష్యత్తు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ ఏడీజీ యమ్.యమ్.పవార్, ఏడీజీ వేంకటేశ్వర రావు, డీడీజీ మాథ్యూ జోసెఫ్, జీఎస్ఐటీఐ డైరెక్టర్ ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేలాది మందితో కిసాన్ మహాపంచాయత్

- గ్రేటర్ నోయిడా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్
- ప్రభుత్వం మోసం చేసింది : బృందాకరత్
- పరిష్కారం లభించే వరకు ఉద్యమం కొనసాగుతుంది : హన్నన్ మొల్లా



న్యూఢిల్లీ : గత 21 రోజులుగా ఆందోళన చేస్తున్న గ్రేటర్ నోయిడా రైతులు సోమవారం అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో నోయిడా అథారిటీ అధికార కార్యాలయం ఎదుట కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. ఇందులో 39 గ్రామాల ప్రజలు పాల్గొనగా, అందులో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. పంచాయతీకి రైతులు జైత్‌పూర్ రౌండ్ బౌట్ నుంచి విప్రో రౌండ్‌బౌట్ మీదుగా పికెట్ ప్రదేశానికి చేరుకున్నారు. మహాపంచాయతినుద్దేశించి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ పార్లమెంటు సభ్యులు బృందాకరత్ మాట్లాడారు. స్థానిక రైతులకు ప్రభుత్వం, అధికారులు ద్రోహం చేశారనీ, వారికి సరైన హక్కులు, కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. అధీకృత భూమి కోసం రైతులు ఉద్యమిస్తున్నారనీ, రైతుల హక్కుల కోసం తమ పార్టీ పోరాడుతోందని అన్నారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఐద్వా ఢిల్లీ కార్యదర్శి ఆశాశర్మ మాట్లాడుతూ.. రైతుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పోరాటంలో వారికి అండగా నిలుస్తామని చెప్పారు.

పరిష్కారం లభించే వరకు ఉద్యమం కొనసాగుతుంది : హన్నన్ మొల్లా

మహాపంచాయతీని ఉద్దేశించి ఆందోళన చేస్తున్న రైతులతో మాజీ ఎంపీ, ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా మాట్లాడారు. రైతుల డిమాండ్లను గౌరవప్రదంగా పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. కిసాన్ సభ జిల్లా కార్యదర్శి రూపేష్ వర్మ, కన్వీనర్ వీర్ సింగ్ నగర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గంగేశ్వర్‌దత్ శర్మ మాట్లాడుతూ అధికార యంత్రాంగం రైతులకు అన్యాయం చేస్తోందని, రైతు హక్కుల పోరాటానికి కార్మిక సంఘం సిఐటియు అండగా ఉందన్నారు. కిసాన్ మహాపంచాయత్‌లో సిఐటియు నాయకులు రాంసాగర్, లతాసింగ్, పూనమ్ దేవి, ముఖేష్ కుమార్ రాఘవ్, గంగేశ్వర్ దత్ శర్మ, రామ్ స్వరత్, సునీల్ పండిత్, హుకుమ్ సింగ్ తదితరుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో సిఐటియు కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల కార్మిక సంఘం నాయకులు రామశంకర్‌పాల్, అమిత్ రస్తోగి, హరి గుప్తా నేతృత్వంలో పదుల సంఖ్యలో వీధి వ్యాపారులు కూడా పాల్గొన్నారని రూపేష్ వర్మ తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయండి

- హోంమంత్రి మహమూద్ అలీకి హెచ్‌యూజే ప్రతినిధి బృందం విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధి బృందం హోంమంత్రి మహమూద్ అలీని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు హెచ్‌యూజే ప్రతినిధి బృందం సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్‌లో హోంమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం స్థానికంగా ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తోందని, హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకూ ఇండ్ల స్థలాలు లేదా ఇండ్లు మంజూరు చేయాలని ప్రతినిధులు కోరారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రికి గుర్తు చేశారు. దీనిపై హోంమంత్రి స్పందిస్తూ.. అన్ని వర్గాల ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపు తమ దృష్టిలో ఉన్నదన్నారు. హైదరాబాద్‌లో జర్నలిస్టు కాలనీ నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆలోచనలో ఉన్నదని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల కేటాయింపు అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. హోంమంత్రిని కలిసిన వారిలో హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్, కోశాధికారి బి.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, హెచ్‌యూజే ఆఫీస్ బేరర్లు క్రాంతి, లక్ష్మణ్ రావు, ఎస్.రమేష్, టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి కొప్పు నిరంజన్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్ ఉన్నారు.

గ్రీస్ వర్సిటీ ఎన్నికల్లో కమ్యూనిస్టు మద్దతుదారుల జయభేరి



ఏథెన్స్ : గ్రీస్‌లోని 266 యూనివర్సిటీలలో ఈ నెల 10న జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టుల మద్దతుతో పోటీ చేసిన విద్యార్థి సంఘం పాన్స్‌పౌడస్టికీ కేఎస్ జయభేరి మోగించింది. ఈ విద్యార్థి సంఘం వర్సిటీ ఎన్నికలలో జయకేతనం ఎగరేయడం ఇది వరుసగా రెండోసారి. ఈ సంఘానికి 19,632 ఓట్లు లభించాయి. పోలైన ఓట్లలో పాన్స్‌పౌడస్టికీ కేఎస్‌కు 35.04% ఓట్లు వచ్చాయి. గ్రీస్‌లో అధికారంలో ఉన్న న్యూ డెమొక్రసీ పార్టీ బలపరచిన డీఏపీ-ఎన్‌డీకేఎఫ్‌కు 14,441 ఓట్లు (25.77%) మాత్రమే వచ్చాయి. సోషల్ డెమొక్రటిక్ పీఏఎస్‌పీ మద్దతు ఇచ్చిన పీఏఎస్‌ఓకే 5,299 (9.46%) ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఈ విజయం నేపథ్యంలో పాన్స్‌పౌడస్టికీ కేఎస్, కమ్యూనిస్ట్ యూత్ ఆఫ్ గ్రీస్ (కేఎన్ఈ)లు ఏథెన్స్ పాలిటెక్నిక్ సహా పలు ప్రాంతాలలో విజయోత్సవాలు జరుపుకున్నాయి.

పాన్స్‌పౌడస్టికీ కేఎస్ సంఘాన్ని 1974లో గ్రీస్ ఉన్నత విద్యా సంస్థలలో ఏర్పాటుచేశారు. దీనికి కమ్యూనిస్టులు మద్దతుగా నిలిచారు. ఉచిత-సార్వత్రిక విద్యను అందించడం, విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడడం, విద్యార్థి హక్కులను పరిరక్షించడం దీని అజెండాలోని కీలక అంశాలు. యూనివర్సిటీ క్యాంపస్‌లలో అసమ్మతిని అణచివేసేందుకు పోలీసు నిఘాను, గస్తీని పెంచాలన్న ప్రభుత్వ యోచనను వ్యతిరేకిస్తూ విద్యార్థి లోకం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. వీటిలో పాన్స్‌పౌడస్టికీ కేఎస్ భాగస్వామి అయింది. కోవిడ్ సమయంలో కూడా విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం కృషి చేసింది. తమ హక్కులపై జరిగే దాడులను విద్యార్థులు ప్రతిఘటిస్తారని చెప్పడానికి ప్రస్తుత, రాబోయే ప్రభుత్వాలకు ఈ విజయం ఓ హెచ్చరిక వంటిదని కేఎన్ఈ కార్యదర్శి థొడోరిస్ కాట్సాండిస్ వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ స్థాయికి ఆందోళన

- ఇతర దేశాల క్రీడాకారులతో చర్చలు
- ధర్నాను సందర్శించిన సత్యపాల్ మాలిక్, బీజేపీ నేత చౌదరి బీరేంద్ర సింగ్
- 9053903100 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపండి
- నిరసన ప్రాంగణంలో మల్లయోధులను వేధిస్తున్నారు: వినేశ్ ఫోగట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రెజ్లర్లు చేస్తున్న నిరసనను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మద్దతు కోసం ఇతర దేశాలలోని ఒలింపియన్, రెజ్లర్లను సంప్రదించనున్నట్టు మల్లయోధులు తెలిపారు. దీనికోసం చర్చలు జరుపుతున్నారు. సోమవారం ఆందోళన చేస్తున్న రెజ్లర్లు ఇతర దేశాల ఒలింపిక్ పతక విజేతలు, అథ్లెట్లను సంప్రదించడంతో తమ "ఆందోళనను ప్రపంచవ్యాప్తం" చేయాలని నిర్ణయించుకున్నారు. జాతీయ రెజ్లర్ల సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలన్న తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే మే 21 తరువాత భారీ స్థాయిలో పిలుపు ఉంటుందని ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ పేర్కొన్నారు. "మేం ఈ నిరసనను ప్రపంచ వ్యాప్తం చేస్తాం. మేం ఇతర దేశాలలో ఒలింపియన్లు, ఒలింపిక్ పతక విజేతలను సంప్రదిస్తాం. వారి మద్దతు కోరుతూ వారికి లేఖ రాస్తాం" అని సాక్షి మాలిక్ తెలిపారు. ఇతర దేశాలకు చెందిన ఒలింపియన్లు, అగ్రశ్రేణి అథ్లెట్లకు లేఖలు రాయడతో తమ ఆందోళనను ప్రపంచ వ్యాప్తం చేయాలని భావిస్తున్నట్టు సాక్షి మాలిక్ తెలిపారు. "మేం జంతర్ మంతర్ వద్ద కూర్చున్నాం. మా నిరసనలు ముందుకు సాగాలంటే, మేం కూడా ఇక్కడి నుంచి వెళ్లాలి. మేం ఇతర దేశాల ఒలింపిక్ ఛాంపియన్‌లు, అథ్లెట్లకు కూడా లేఖ రాస్తున్నాం. వారు కూడా మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాం" అని అన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన 23 రోజులు పూర్తి చేసుకుంది. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాన్ని సోమవారం మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్, బీజేపీ నేత చౌదరి బీరేంద్ర సింగ్, భీమ్ ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

మద్దతు తెలపండి..

9053903100 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి దేశంలో కుమార్తెల ఉద్యమానికి మద్దతు తెలపాలని రెజ్లర్ల సాక్షి మాలిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జంతర్ మంతర్ నుంచి కన్నాట్ ప్లేస్ వరకు భారీ మర్చ్ నిర్వహించారు. రెజ్లర్లతో పాటు వేలాది మంది ప్రజలు కదం తొక్కారు. ప్లకార్డులు చేబూని ప్రదర్శన చేపట్టారు. మల్లయోధులు తొలిసారిగా జంతర్ మంతర్ దాటి కన్నాట్ ప్లేస్‌ను సందర్శించారు. అక్కడ ప్రజలతో రెజ్లర్ వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా, సాక్షి మాలిక్ తో సహా రెజ్లర్లు సంభాషించారు.

ఇతర ప్రాంతాలకు ఉద్యమం: వినేశ్ ఫోగట్

"మేం మా జంతర్ మంతర్ నిరసన ప్రదేశం వద్ద మాత్రమే నిరసన చేస్తాం. మేం ఇతర ప్రదేశాలకు వెళ్లి నిరసనను తీసుకెళ్తాం. ఎందుకంటే మా ధర్నా ప్రాంగణం దాదాపు జైలుగా మారుతున్నట్టు మేం భావిస్తున్నాం. అందువల్ల, మేం మరింత మంది ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటున్నాం. ఎందుకంటే ఇది మహిళా రెజ్లర్ల గురించి మాత్రమే కాదు. ఇది దేశంలోని ప్రతి ఒక్క కుమార్తె గురించి. మేము కన్నాట్ ప్లేస్‌కి వెళ్లి, మేము ఎందుకు వీధుల్లో ఉన్నామో ప్రజలకు చెప్పాం. న్యాయం కోసం మా పోరాటంలో వారి మద్దతు కోరాలని నిర్ణయించుకున్నాం" అని ఫోగట్ అన్నారు. ఆదివారం రాత్రి తమ ఆందోళనను కించపరచడానికి కొన్ని శక్తులు ప్రయత్నించాయని ఆరోపించారు. నిరసన ప్రాంగ ణంలో మల్లయోధులను వేధిస్తున్నారని అన్నారు. "కొందరు మా నిరసనను భంగపరిచేందుకు ప్రయత్నించారు. మేము నిరసన ప్రదేశంలో మా పరుపులను తీసుకువస్తున్నప్పుడు ఇది జరిగింది" అని అన్నారు. "మమ్మల్ని వెంబడిస్తున్నారు. కొందరు రికార్డింగ్ చేస్తారు. ఫోటోలను క్లిక్ చేశారు. మేము వారికి (ఆపివేయమని) అడిగినప్పుడు వారు వినరు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు (మహిళలు) కూడా ఇక్కడ (మల్లయోధులు వేసిన టెంట్ లోపల) నిద్రించడానికి ప్రయత్నించారు" అని వినేశ్ పేర్కొన్నారు.

గుర్తు తెలియని వారిని ధర్నా ప్రాంగణంలోకి...

"మాకు తెలియని మహిళలను రాత్రిపూట లోపలికి పంపుతున్నారు. కొన్ని పనులు జరుగుతున్నాయి. నిరసన ప్రదేశంలో జరగకూడదనుకుంటున్నాము. ఇది చెడ్డ పేరు తెచ్చి, నిజం, న్యాయం కోసం జరిగే మా పోరాటాన్ని దెబ్బతీస్తుంది" అని అన్నారు. రెజ్లర్లు కేవలం నిరసన స్థలానికి మాత్రమే పరిమితం కాకుండా దేశంలోని ప్రతి పౌరునికి తమ కష్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఆమె అన్నారు. "జంతర్ మంతర్ వద్ద మమ్మల్ని నిర్బంధిస్తున్నారు. ఒక మూలకు నెట్టబడుతున్నామని మేము భావిస్తున్నాము. కాబట్టి మనం ఇతర ప్రదేశాలలో ఎంత ఎక్కువ ఆందోళన చేసి, ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా తెలియజేస్తే, అంత మంచిది" అని అన్నారు. "మే 21ని (బ్రిజ్ భూషణ్‌పై చర్య కోసం) గడువుగా నిర్ణయించాము. ఎలాంటి నిర్ణయం తీసుకోకుంటే, ఆ తేదీ తరువాత మా ఆందోళనను ఉధృతం చేస్తా" అని వినేష్ తెలిపారు. "అవి (చట్టపరమైన ప్రక్రియలు) కొనసాగుతున్నాయి. నేను ఇప్పుడు వాటిని చెప్పలేను. ఏదైనా కాంక్రీటుగా జరిగిన తరువాత మేము మీకు తెలియజేస్తాము" అని చెప్పారు. "విచారణ కొనసాగుతుంది. కాబట్టి నేను వివరాలను ఇవ్వలేను. కానీ స్టేట్‌మెంట్‌లు ఇప్పటికే రికార్డ్ చేస్తున్నారు. అవి పూర్తయిన తర్వాత, మేము దానిని ఖచ్చితంగా ప్రకటిస్తాము" అని అన్నారు.

డబ్ల్యూఎఫ్ఐ తాత్కాలిక ప్యానెల్‌కు అన్ని పత్రాలను అందజేయండి

డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై పోరాటంలో "మొదటి అడుగు"గా రెజ్లర్లు, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అన్ని కార్యకలాపాలకు బాధ్యత వహించాలని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) నిర్ణయాన్ని పేర్కొన్నారు. మే 12న ఐఓఏ, డబ్ల్యూఎఫ్ఐ సెక్రటరీ జనరల్‌కు రాసిన లేఖలో ఆర్థిక అంశాలతో సహా అధికారిక పత్రాలను దాని డబ్ల్యుఎఫ్ఐ తాత్కాలిక ప్యానెల్‌కు అందజేయాలని కోరింది. అవుట్‌గోయింగ్ ఆఫీస్ బేరర్‌లకు ఫెడరేషన్ నిర్వహణలో ఎలాంటి పాత్ర ఉండదని స్పష్టం చేసింది."ఇది (ప్రస్తుత డబ్ల్యూఎఫ్ఐ రద్దు) న్యాయం కోసం మా పోరాటంలో మొదటి అడుగు. మా పోరాటం సరైనదేనని స్పష్టం చేసింది. ఇది మాకు విజయం. మాకు న్యాయం జరిగే వరకు మేము నిరసన కొనసాగిస్తాం. పోరాడుతాము" అని రెజ్లర్లు తెలిపారు. కొత్త డబ్ల్యుఎఫ్ఐ ఆఫీస్ బేరర్‌లను ఎన్నుకునే ప్రక్రియ 45 రోజుల వ్యవధిలో పూర్తవుతుందని, తిరిగి ఎన్నికైన సంస్థకే బాధ్యతలు అప్పగిస్తామని ఐఓఏ ముగ్గురు సభ్యుల తాత్కాలిక కమిటీ స్పష్టం చేసింది. "ఎన్నికలు జరిగిన తరువాత, పరిపాలనా అధికారాలు డబ్ల్యూఎఫ్ఐకి తిరిగి వెళ్తాయి. కొత్తగా ఎన్నికైన అధికారులు నిర్వహిస్తారు. ఇది తాత్కాలిక చర్య మాత్రమే.సమాఖ్య వ్యవ హారాలను తాత్కాలికంగా నిర్వహించడం" అని ఒక అధికారి తెలిపారు.

బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- మహిళా, యువజన సంఘాల నిరసన
- సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంతో దర్యాప్తు జరపాలి : మహిళా సంఘాలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళా యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపాయి. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు వి. సంధ్య, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ పి. జ్యోతి, పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు డి.స్వరూప, ఎస్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎన్. జ్యోతి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడల్లో తలపడి వివిధ పతకాలు సాధించి, దేశానికి కీర్తి తెచ్చిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు బీజేపీ ఎంపీ పాల్పడితే, నెల రోజుల నుంచి దీనిపై ఆందోళన జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరుమెదపటం లేదని ప్రశ్నించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెజ్లర్లపై లైంగిక వేధింపు ఘటనపై సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. బ్రిజ్‌భూషణ్‌ను రాజకీయ, ప్రభుత్వ పదవుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మేరీకోమ్ నివేదికను ఎందుకు బహిర్గతం చేయటం లేదో చెప్పాలని ప్రశ్నించారు. పేద మహిళా క్రీడాకారులను ప్రోత్సహించి, వారికి శిక్షణ కోసం సురక్షితమైన పరిస్థితులను ప్రభుత్వం కల్పించాల్సిన అవసముందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ ప్రదీప్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంధర్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు పోటు కళావతి, పీఓడబ్ల్యూ నాయకులు వరలక్ష్మి, లక్ష్మిబాయి, సరళ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోళన

మిల్లుల్లో దిగుమతి జాప్యంపై ఆవేదన

- తరుగు దోపిడీపై ఆగ్రహం





నవతెలంగాణ - శంకరపట్నం/ భువనగిరిరూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా.. మిల్లుల్లో దిగుమతి చేసుకోవడంలో జాప్యం, తరుగు పేరుతో దోపిడీపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రేపు మాపంటూ కాంటాలు వేయకుండా జాప్యం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కరీంనగర్, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో రాస్తారోకో చేశారు.

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కేశవపట్నం వ్యవసాయ మార్కెట్‌లో, ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను నాలుగు రోజులుగా మిల్లర్లు దించుకోకుండా ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్లలో బస్తాకు రెండు కిలోలు అధికంగా తూకం వేస్తున్నారని చెప్పారు. తూకం వేసిన వడ్లను ట్రాక్టర్ల లోడుతో వస్తే మిల్లర్ల యజమానులు దిగుమతిలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళన సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ గూడూరి శ్రీనివాసరావు అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు.

తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోసి ఆరబెట్టి నాణ్యతతో మిల్లులకు పంపిస్తే, మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ఉన్న ధాన్యాన్ని బి-గ్రేడ్ అంటూ మోసం చేస్తున్నారని యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మాదారం గ్రామ రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. పంట చేతికి వచ్చేసరికి వరుణుడు నేలపాలు చేశాడన్నారు. మిగిలిన వరిని కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించామన్నారు. అక్కడ ధాన్యాన్ని తూర్పారబెట్టిన తర్వాత వ్యవసాయ అధికారులు పరిశీలించి ఏ-గ్రేడు సర్టిఫికెట్ ఇచ్చారని చెప్పారు. ఈ ధాన్యాన్ని లారీల్లో 750 బస్తాలను కన్యకాపరమేశ్వరి రైస్‌మిల్లుకు పంపించామన్నారు. ఈ మిల్లుకు మాదారం, రామలింగంపల్లి, ఇంద్రియాల గ్రామాలను కేటాయించారన్నారు. మిల్లర్లు ఈ ధాన్యం బాలేదని, బీ-గ్రేడ్‌గా తీసుకుంటామని ఒకసారి, మరోసారి క్వింటాల్‌కు కిలోల తరుగు తీస్తామని బెదిరిస్తున్నారన్నారు. లారీ లోడ్‌కు 7.50క్వింటాళ్ల తరుగు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ విషయమై తాము కలెక్టర్‌కు, డీసీఓకు సమాచారం అందించామన్నారు. మిల్లరు మాత్రం "నువ్వు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లావు కదా.. నీ లోడ్ అసలే ఖాళీ చేయబోం" అని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదారం ఐకేపీ కేంద్రానికి మరో మిల్లును కేటాయించాలని కోరారు. వెంటనే కన్యకా పరమేశ్వరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి ఆర్.మంగ, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ మధునాయక్, రైతులు ముత్యాలు, అంజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వివక్ష తగదు

- జాతీయ ఎస్సీ కమిషన్ వైస్‌చైర్మెన్ అరుణ్ హల్దార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తగిన శ్రద్ధ చూపటం లేదనీ, ఇలా వివక్ష చూపటం తగదని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్‌చైర్మెన్ అరుణ్ హల్దార్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని దిల్‌కుష్ గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ఆయన సమీక్షించారు. పలువురు బాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు మనుసునుండాల్సోగానీ..కేసుల్ని తక్షణం పరిష్కారం చేయొచ్చన్నారు. వివక్షకు తావులేకుండా న్యాయం వైపే మొగ్గుచూపాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉద్యోగులు ప్రవర్తిస్తే వారి ఉద్యోగానికే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఫిర్యాదులు నమోదైన వెంటనే వాస్తవాలను క్షుణ్ణంగా విశ్లేషించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దళితులపై దాడులు, ఇతర ఘటనలు జరిగిన సమయంలో జిల్లా యంత్రాంగం ఆయా ప్రాంతాలకు వెళ్లి తక్షణమే స్పందిస్తే చాలా కేసులు అక్కడికక్కడే పరిష్కారవుతాయన్నారు. తమిళనాడు రాష్ట్రం సత్వరమే ఈ కేసులను చట్టబద్ధంగా పరిష్కారం చేస్తున్నదని గుర్తుచేశారు.

పాండు హత్య కేసులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి

- సిటీ పోలీసులకు జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశం.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో లాలాపేటకు చెందిన పాండు హత్య కేసులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు ఎందుకు నమోదు చేయలేదని సిటీ పోలీసులను జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మెన్ డాక్టర్ అరణ్ హలార్ నిలదీశారు. సోమవారం హైదరాబాద్‌లోని దిల్‌ఖుష్ గెస్ట్ హౌస్‌లో పలు ఎస్సీ కేసులను విచారించారు. ఈ సందర్భంగా మొదటి కేసుగా పాండు హత్య కేసును దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన కమిషన్ దృష్టికి తీసుకెళ్ళారు. కమిషన్ వైస్ చైర్మెన్ స్పందిస్తూ హత్య కేసులో ఎందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే ఎస్సీ , ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయలాని ఆదేశించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో 102 డయాలసిస్ సెంటర్లు

- పట్నంతో అవసరమే లేకుండా చేశాం: మంత్రి హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డయాలసిస్ సేవల కోసం హైదరాబాద్‌కే వెళ్లాలనే పరిస్థితులకు చరమగీతం పాడామని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు. డయాలసిస్ సెంటర్లను మూడు నుంచి 102కు పెంచామని గుర్తుచేశారు. సిర్పూర్ కాగజ్ నగర్, ఏటూరు నాగారం వంటి మారుమూల ప్రాంతాలకు సైతం డయాలసిస్ సేవలందుతున్నాయని తెలిపారు. ఇన్ఫెక్షన్లు సోకకుండా దేశంలోనే తొలిసారిగా సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అనుసరిస్తున్నామనీ, రోగులపై ఆర్థిక భారం పడకుండా ఆసరా పింఛన్, ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించామని తెలిపారు.

థాయ్‌లాండ్‌లో క్యాసినో ఘటనపై చీకోటి ప్రవీణ్‌ను ప్రశ్నించిన ఈడీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

థాయ్‌లాండ్‌లో సంచలనం రేపిన క్యాసినో గ్యాంబ్లింగ్‌పై చీకోటి ప్రవీణ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోమవారం సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఇటీవలన థాయ్‌లాండ్‌లో భారీ ఎత్తున క్యాసినోను నిర్వహించిన ఆరోపణలపై థాయ్ పోలీసులు చీకోటి ప్రవీణ్‌తో పాటు దాదాపు 200 మంది తెలుగువారిని అరెస్టు చేసి అనంతరం బెయిల్‌పై విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా, అక్కడి నుంచి తిరిగి వచ్చిన ప్రవీణ్‌ను సోమవారం పిలిచిన ఈడీ అధికారులు థాయ్‌లాండ్‌లో తాజా క్యాసినో స్కాంపై సుదీర్ఘంగా విచారించినట్టు తెలిసింది. ముఖ్యంగా కోట్ల రూపాయల డబ్బులను ఏ విధంగా అక్కడ వినియోగం చేశారు? ఆ సమయంలో పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఏ విధంగా అతిక్రమించారు? అందులో మనీలాండరింగ్ ఏ మేరకు జరిగింది? తదితర కోణాల్లో ప్రవీణ్‌ను ఈడీ అధికారులు విచారించినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా, ప్రవీణ్ బ్యాంకు ఖాతాలు, అందులో నుంచి విదేశాలకు ఏమైనా డబ్బు బదిలీ అయిందా? అనే కోణంలో కూడా అధికారులు విచారించినట్టు తెలిసింది. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు సాగిన విచారణ అనంతరం తమకు అవసరమైతే మరోసారి పిలుస్తామని ప్రవీణ్‌ను ఈడీ అధికారులు పంపించినట్టు తెలిసింది.

నగరంలో మరో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

నగరంలో ఇటీవలన ఆరుగురు ఉగ్రవాదులను అరెస్టు చేసిన పోలీసులు తాజాగా పాతబస్తీ నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. నగరంలో రహస్యంగా మకాం వేసి హిజ్ ఉజ్ తంగ్రీమ్ సంస్థకు చెందిన ఆరుగురు ఉగ్రవాదులను మధ్యప్రదేశ్ ఏటీఎస్ పోలీసులతో పాటు రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ దర్యాప్తును ముందుకు కొనసాగించిన ఎంపీ ఏటీఎస్, రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాలు తాజాగా చాంద్రాయణగుట్ట, బార్కస్‌ల నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. వీరిని తదుపరి దర్యాప్తు కోసం మధ్యప్రదేశ్ పోలీసులకు అప్పగించారు.

తమిళనాడు తరహా తాటి ఉత్పత్తుల కేంద్రం

కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్

- చెన్నైలోని నీరా తయారీ, సీపీపీపీఐ కేంద్రాలను సందర్శించిన బృందం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మన రాష్ట్రంలోనూ గీత వృత్తి అభివృద్ధి చేసేందుకు తమిళనాడు తరహాలో తాటి ఉత్పత్తులకు సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేస్తామని కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. సెంట్రల్ ఫామ్‌గర్ అండ్ ఫామ్ ప్రొడక్ట్స్ ఇన్‌స్టిట్యూట్(సీపీపీపీఐ)లోని ఉత్పత్తుల గురించి తెలుసుకున్నామని తెలిపారు. గౌడ సామాజిక తరగతికి లబ్ది చేకూరేవిధంగా ఈ తరహా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ పర్యటనకు సంబంధించి ఓ నివేదికను కూడా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. పల్లె రవికుమార్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ సభ్యులు కిశోర్‌గౌడ్, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్‌ప్రకాశ్ సోమవారం తమిళనాడులో పర్యటించారు. చెన్నై నగర శివారులోని మాధవవరంలో ఉన్న సీపీపీపీఐ, తమిళనాడు ఫామ్ డెవలప్‌మెంట్ బోర్డు నిర్వహిస్తున్న అగ్మోర్‌లోని నీరా కేంద్రాన్ని సందర్శించారు. తాటి చెట్టు ఆకులు, మట్టలు, కల్లు నుంచి తాటి బెల్లం, తాటి షుగర్, నీరా, అలంకరణ తదితర వస్తువుల తయారీ యూనిట్లను పరిశీలించారు. అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అందుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకరన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వీఎస్.రావు రాష్ట్ర బందానికి సంస్థలోని వివిధ యూనిట్ల పనితీరు, ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలను చేపట్టిందన్నారు. కల్లుగీత కార్మికులకు రూ.5లక్షల బీమా(గీతన్న బీమా) త్వరలో ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. రూ.12 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో హైదరాబాద్‌లో నీరా కేఫ్ ఏర్పాటు చేశామని తెలిపారు. వైన్స్ షాపుల్లో గౌడలకు 15 శాతం రిజర్వేషన్ కలిపించామని గర్తుచేశారు. కల్లుగీత వత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పెన్షన్ విధానం ప్రవేశపెట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో గౌడ సామాజిక తరగతి సంక్షేమం, భద్రత కోసం మరిన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

అమ్మకు డాక్టర్ ...నాకు రాజకీయం ఇష్టం



గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"నాకు రాజకీయాలంటే బాల్యం నుంచే ఇష్టం. అమ్మ బలవంతంతోనే డాక్టరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు? అని విద్యార్థులను అడిగినప్పుడు నేను రాజకీయ నాయకురాలిని కావాలనుకుంటున్నానని చెప్పాను. ఇదే విషయాన్ని ఆ టీచర్ మా అమ్మతో చెప్పారు. మా అమ్మ ఇంటికి తీసుకెళ్లి రాజకీయాలంటే కుదరదు. డాక్టర్ కావాల్సిందేనని బలవంతం చేసింది. అమ్మ ఇష్టం మేరకు డాక్టరయ్యాను. నా ఇష్టం మేరకు రాజకీయ నాయకురాలినయ్యాను... " అంటూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ వ్యాఖ్యానించారు.

సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ కమ్యూనిటీ హాలులో నేషనల్ బుక్ ట్రస్ట్ (న్యూఢిల్లీ) సహకారంతో రాజ్‌భవన్ ఏర్పాటు చేసిన రీడ్ ఇండియా - లీడ్ ఇండియా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పఠనం అలవాటు చేసుకోవాలనీ, ఆ అలవాటు విద్యార్థులను నాయకులుగా మారుస్తుందనీ, పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడే శక్తినిస్తుందని తెలిపారు.

తన తండ్రి తనకు బహుకరించిన స్వామి వివేకానంద, తమిళ పద్య కారుడు భారతీయార్ పుస్తకాలు స్ఫూర్తినిచ్చాయని ఆమె చెప్పారు. ఆ పుస్తకాలు తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయనీ, ఇప్పటికీ ప్రతి రోజు కనీసం ఒక గంట పాటు చదువుకుంటానని తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక బుక్ రూం పెట్టుకోవాలని సూచించారు. చదువు ద్వారా వచ్చే జ్ఞానంతో సమాజంలో సంస్కరణలు తెచ్చే శక్తి సిద్ధిస్తుందన్నారు. అనంతరం ప్రధాని మోడీ రాసిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

రేపే పాలిసెట్

- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- 1.05 లక్షల మంది దరఖాస్తు
- 296 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ రాతపరీక్ష బుధవారం జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి డాక్టర్ సి శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 296 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 58,468 మంది అబ్బాయిలు, 47,188 మంది అమ్మాయిలు కలిపి మొత్తం 1,05,656 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేశారని వివరించారు. పాలిసెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందునుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు. అభ్యర్థులు వారి వెంట హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకుని రావాలనీ, హాల్‌టికెట్ మీద ఫొటో ముద్రించని వారు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు.

నేటినుంచి మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలకు మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉంటాయని వివరించారు. మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 25వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. పూర్తి షెడ్యూల్‌తోపాటు సమాచారం కోసం **www.tsmodelschools.com** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్‌అహూజా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 15-17తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న జీ-20 అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు ముందస్తు ఏర్పాట్ల సమీక్ష కోసం వచ్చిన మనోజ్ అహూజా, జాయింట్ సెక్రటరీ యోగితారాణాలను సీఎస్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, పెద్ద ఎత్తున పెరిగిన వ్యవసాయోత్పత్తుల తదితర వివరాలను మనోజ్ అహూజాకు శాంతికుమారి వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు పాల్గొన్నారు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించండి

సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 2,100 ఖాళీలున్నప్పటికీ 1,335 మంది అధ్యాపకులు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకులు 25 ఏండ్ల నుంచి విధుల్లో ఉన్నారని వివరించారు. 2015లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 16 ప్రకారం వారికి తగిన అర్హతలున్నప్పటికీ నేటికీ ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కొంతమేరకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసినప్పటికీ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం పెండింగ్‌లోనే ఉంచిందని తెలిపారు. జీవో నెంబర్ 16 ప్రకారం డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. కానీ, అదే తరహాలో అర్హులైన విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు అధ్యాపకుల సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత విద్యాభివృద్ధికి, విద్యార్థులను తీర్చిదిద్దడంలోను, పరిశోధనారంగంలోను వారు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

19న సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసం

- ముఖ్య అతిథి లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 19న పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6గంటలకు నిర్వహించనున్నట్టు ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌వీకే ట్రస్ట్ చైర్మెన్ బీవీ రాఘవులు అధ్యక్షతన 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్లు, రాజ్యాంగ విలువలు' అంశంపై లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి స్మారకోపన్యాసం చేస్తారని పేర్కొన్నారు.

వీఓఏల సమస్యల్ని పరిష్కరించాలి

- న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే పట్టదా?
- రాష్ట్ర సర్కారు వెంటనే జోక్యం చేసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ.రమ, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజ్‌కుమార్, ఎం.నగేశ్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సోమన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయంలో డైరెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఏప్రిల్ 17 నుంచి నిరవధికంగా జరుగుతున్న వీఓఏల సమ్మెలో ప్రభుత్వం జోక్యం చేసుకుని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గ్రామాల్లో మహిళలు అభ్యున్నతికి పాల్పడటంతో పాటు అనేక సంక్షేమ పథకాల అమలులో వీఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం తగదని హితవు పలికారు. వీఓఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. వారికి సెర్ప్ నుంచి ఐడీ కార్డులివ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా వేతనాలు వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలన్నారు. జాబ్‌చార్టుతో సంబంధం లేని ఆన్‌లైన్ పనులు చేయించొద్దని డిమాండ్ చేశారు. వీఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జీలకు వీఎల్ఆర్, అభయహస్తం డబ్బులు చెల్లించాలని కోరారు. ఎస్‌హెచ్‌జీ, వీఏ లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలనీ, అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.

అరాచక సర్కారుపై జనచైత్రయాత్ర

- నారా లోకేష్ యువగళం పాదయాత్ర
- 100 రోజుల వేడుకలు



నవతెలంగాణ-హైదరాబాద్

యువగళం పాదయాత్ర అరాచక సర్కారుపై జనచైత్రయాత్రగా చరిత్రలో నిలిచిపోతుందని టీడీపీ నేతలు అభిప్రాయపడ్డారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం వందరోజులు పూర్తయిన నేపథ్యంలో పాదయాత్ర విశేషాలతో టీడీపీ నేత కేశినేని శివనాథ్(చిన్ని) ప్రత్యేక సంచిక తీసుకొచ్చారు. శ్రీశైలం నియోజకవర్గం బోయరేవుల క్యాంప్ సైట్ వద్ద సోమవారం యువనేత నారా లోకేష్ ' జనహృదయమై నారా లోకేష్' పేరుతో తెచ్చిన ప్రత్యేక సంచికను టీడీపీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసాని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , శ్రీశైలం నియోజకవర్గం ఇన్‌ఛార్జీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు, దూండి రాకేష్, యువగళం మీడియా కో ఆర్డినేటర్ బీవీ. వెంకట రాముడు, తెలంగాణ తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జైరాం చందర్, తెలుగు మహిళా తెలంగాణ అధ్యక్షురాలు బి.షకీలా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేశ్, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, భాష్యం ప్రవీణ్, ఇతర నేతలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలో తప్పినందుకు విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ-గణపురం

ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురైన విద్యార్థి సోమవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బస్వరాజ్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకెళ్తే... బస్వరాజ్‌పల్లికి చెందిన అంబటి రాకేశ్ (19) హన్మకొండలో ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లిదండ్రులు ఉదయం ఉపాధి పనులకు వెళ్లి వచ్చేసరికి ఉరి వేసుకొని చనిపోయాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఎస్ఐ అభినవ్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు.

‘ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి’

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

ఉచిత వైద్య శిబిరాని అందరూ ఉపయోగించుకోవాలని డాక్టర్ రాజారత్నం తెలిపారు. కీళ్ళు,మోకాళ్ళ నొప్పులకు ఎటువంటి దుష్ప్రభావం లేని చక్కటి ఫలితాలనిస్తున్న ప్రకతి వరాలైన మొక్కలతో ఇంత వరకూ ఎవరూ తయారు చేయలేని కొత్త పదార్థాల కలయికతో చేసిన మందులు మీ అందరికి అందించాలని శనివారం మే 20 న ఉదయం 9గం.ల నుండి 2గం.ల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ రాజారత్నం తెలిపారు. డాక్టర్ కన్సల్టేషన్ తో పాటు మందులు కూడా ఉచితంగా అందిస్తాంఅన్నారు. ఈ సదావకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని డాక్టర్ తెలిపారు. ఈ అడ్రస్ కు అవసరం అనుకున్న వారు రావచ్చును అన్నారు. డైరెక్టర్ సాయి సూర్య వెల్నెస్ క్లినిక్, హయత్ నగర్, హైదరాబాద్... అపాయింట్మెంట్ మరియు పూర్తి చిరునామా కొరకు కాల్ నెంబర్ 8341209633 చేయగలరని తెలిపారు.

బీరప్ప స్వామి బోనాల్లో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాలలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెనిగ భారతమ్మ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, యువ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బొర్రా మాధవ రెడ్డి, కే. పురుషోత్తం,కే.మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును తవ్వారు.. మరమ్మతులు మరిచారు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ మార్గంలో ఎలక్ట్రికల్ పైపుల ఏర్పాటు పనుల కోసం రోడ్డును తవ్వి అలాగే వదిలేయడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంతోష్ నగర్ భాష్యం హై స్కూల్, పిల్లల స్పెషలిస్ట్ ఆస్పత్రి మూడు నెలల క్రితం రోడ్డును తవ్వారు. పైప్‌లైన్ ఏర్పాటు పనులు అయితే గోతులను పూడ్చి రోడ్డును మరమ్మతు చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంతోష్ నగర్, బాలాపూర్ మదనపేట్ వెళ్లే మార్గం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. తవ్వి వదిలేసిన మట్టికుప్పలను తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగు తున్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. రోజుల క్రితం ఓ వ్యక్తి గుంతలో పడి గాయపడ్డాడు. పిల్లలు అక్కడే ఆడుకుంటారని.. అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని, గుంతలు పూడ్చే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిల్లలతో సహా తల్లి అదృశ్యం





నవతెలంగాణ-వనస్థలిపురం

పిల్లలతో సహా తల్లి అదశ్యమైన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భర్త రామ్మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం గత ఏడు సంవత్సరాల క్రితం మేస్త్రి పని చేస్తున్న రామ్మూర్తి రాణి కళ్యాణిని ప్రేమ వివాహం చేసుకుని వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీ ప్లాట్ నెంబర్ 305లో నివసిస్తున్నారు. వారికి ఐదేండ్ల శ్రీరామ్, మూడేండ్ల దయనశ్రీ సంతానం. కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తలు గొడవపడేవారు. మనస్థాపానికి గురైన భార్య రాణి కళ్యాణి శనివారం సాయంత్రం 6 గంటలకు ఇంట్లో ఉన్న అత్తకు మెడికల్ షాప్‌కు వెళ్తున్నానని తన ఇద్దరు పిల్లలను తీసుకుని వెళ్లి తిరిగిరాలేదు. చుట్టుపక్కల వెతికినా, బంధు వర్గానికి సమాచారం అందించినా ఫలితం లేకపోవటంతో భర్త వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

మరో ఘటనలో వ్యక్తి అదృశ్యం..

పొట్ట చేత పట్టుకుని నగరానికి బతుకు తెరువు కోసం భార్యతో సహా వచ్చిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లాకు చెందిన మండ్ల పెంట య్య తన భార్య ముత్యాలమ్మతో కలిసి బతుకు తెరువు కోసం నగరానికి వచ్చి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింహారావు నగరంలో గుడిసివేసుకుని జీవిస్తు న్నారు. రోజు గుడిసె నుంచి పనికి వెళ్లి తిరిగి వచ్చే పెంట య్య పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. భార్య మాత్రం పనికి 

వెళ్లి తిరిగి శనివారం సాయంత్రం 6 గంటలకు వచ్చింది. ఇంట్లో చూడగా పెంటయ్య కనిపించకపోవడంతో ఫోన్ చేసింది. అది పని చేయక పోవడంతో చుట్టుపక్కల వెతికి చివరికి వనస్థలిపురం పోలీసులను ఆశ్రయించింది. ముత్యాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

మరో ఘటనలో మహిళ అదృశ్యం..

సంతోష్‌నగర్ : మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సంఘటన సోమవారం మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ జిల్లా కుర్మగూడ డివిజన్ మాదన్నపేట్ నెహ్రూ నగర్ కు చెందిన జకేరా బేగం (52) ఈనెల 14న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికించడంతో పాటు తెలిసిన వారికి ఫోన్ లో ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అద్భుత ఫలితాలు సాధించిన కండర్ షైన్ హైస్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీబీఎస్సీ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో కండర్ షైన్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు స్కూల్ చైర్మెన్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రత్నారెడ్డి, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మొత్తం 168 మంది పరీక్షలు రాశారని.. అందరూ పాస్ అయ్యారని తెలిపారు. పిల్లలు మొదటి నుంచే కష్టపడే తత్వం, పోటీతత్వం నేర్చుకోవాలని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవడం కోసం నిరంతరం శ్రమిం చాలని తెలిపారు. విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. స్కూల్ నందు ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు పిల్లల జీవితంలో ఏమి కావాలని నిర్ణయించుకుంటారో తెలుసుకొని వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 ఐదుగురికి, 9.5 ఎనిమిది మందికి, 9 జీపీఏ 30 మందికి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో సతీష్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐ అత్యుత్తమ జియో సైన్స్ ఆర్గనైజేషన్

- డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజు



నవతెలంగాణ- నాగోల్

పలు జియోసైన్స్ డోమైన్లతో అద్భుతమైన అధికారుల బందాన్ని కలిగిన జీఎస్ఐ అత్యుత్తమ జియో సైన్స్ ఆర్గనైజేషన్ అని డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజు పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లోని బండ్ల గూడలో గల జి.ఎస్.ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైన భూ శాస్త్రవేత్తల అయిదు బ్యాచ్‌ల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవాన్ని, సంపూర్ణ వత్తి నైపుణ్యాన్ని కాపాడుకుంటూనే దేశాభివృద్ధికి దోహదపడే ఖనిజ నిక్షేపాల అన్వేషణకు తమ వంతు కషి చేయాలని అధికారులకు సూచించారు. భౌగోళిక శాస్త్రవేత్తలు సంస్థ భవిష్యత్తు అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏడీజీఎంఎం పవార్ మాట్లాడుతూ శిక్షణ కాలాన్ని సద్వినియోగం పరుచుకుం టూ నేర్చుకునే కొత్త విషయాలను ఆచరణలో పెట్టి దేశాభివద్ధిలో భాగం కావాలన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 130 మంది శాస్త్ర వేత్తలు ,డీడీజిలు సిహెచ్ వెంకటేశ్వరరావు, మాథ్యూ జోసెఫ్ ,డైరెక్టర్ ఆర్ విజయ్ కుమారు లతో పాటు అధ్యాపకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ఎదురుగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫాక్స్ కాన్ టెక్నాలజీస్ కంపెనీ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ , విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-చైతన్యపురి

నోరు తెరుచుకొన్న మ్యాన్ హెూల్..



నవతెలంగాణ-సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్ కమ్యూనిటీ హాల్, ప్లాట్ నెంబర్ 75, వార్డ్ నెంబర్ 13, సర్కిల్ 3 వద్ద ఓ మ్యాన్‌హెూల్ నోరు తెరుచుకొని ఉండడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఈ విషయమై స్థానికులు జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సమాచారం ఇచ్చినా ఉపయోగం ఉండటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాత్రి వేళల్లో పలువురు ద్విచక్రవాహనదారులు, పాదచారులు చూడకుండా వెళుతుండటం వల్ల ప్రమాదాల బారినపడ్డారని స్థానికులు చెబుతున్నారు. చంపాపేట్ డివిజన్ పరిధిలో దాదాపు సగానికి పైగా కాలనీల్లో ఇలాంటి మ్యాన్ హెూళ్ల దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఆయా కాలనీల్లో ఇంటి నిర్మాణాలు, అపార్టుమెంట్ల నిర్మాణం చేపట్టారు. భవన నిర్మాణ సామగ్రి సరఫరా చేసే భారీ లారీలు, టిప్పర్లు చిన్న పాటి మ్యాన్ హెూళ్లపై వెళ్లటం వల్ల పాడైపోయాయని, మరికొన్ని ప్రాంతాల్లో అతి పురాతమైనవి కావటం వల్ల పనికి రాకుండా పోయాయని స్థానికులు చెబుతారు. అధికారుల దష్టికి వచ్చినవి కొన్ని ప్రాంతాల్లో మరమ్మతులు చేయించినా అవి సక్రమంగా క్యూరింగ్ చేయక పోవటం వల్ల మూణ్నాళ్ల ముచ్చ టగానే మిగిలిపోతోందని వారు చెబుతున్నారు. పాడైపోయిన మ్యాన్‌హెూళ్లను వెంటనే మరమ్మతులు చేయటంతో పాటు క్యూరింగ్ చేసి తొందరగా పాడవకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

లబ్దిదారులకు పట్టాల పంపిణీ

నవతెలంగాణ-సంతోష్ నగర్



ప్రతీ పేదవాడికీ సొంతిల్లు ఉండాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య ఆశయమని, అందుకు అనుగుణంగా అజాం పూరా, మర్కాస్ బస్తీలలో రెవెన్యూ అధికారులు సిబ్బంది కార్పొరేటర్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 59 కింద 21 మంది లబ్దిదారులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయించిన ఘనత హైదరా బాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా సోమవారం లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నిరుపేదకు కూడు, గూడు, గుడ్డ ఆర్థిక అభివద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందించేలా సీఎం కేసీఆర్ సంకల్పంతో లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. లబ్దిదారులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, యాక్టివ్ సభ్యులు, లబ్దిదారులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బోడుప్పల్

నేడు జరిగే బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు, జిల్లాలోని గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి,పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. పీర్జాదిగూడ లోని ఎస్వీఎం హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం ఉదయం పది గంటలకు పలనీ గార్డెన్‌లో సమ్మేళనం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, రైతు బంధు చైర్మెన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు హాజరవుతారని తెలిపారు. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26 మంది డివిజన్ కార్పొరేటర్లు తమ డివిజన్ నుంచి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి,బొయనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగొని శ్రీనివాస్ గౌడ్, కాటపాక కుమార్,బొట్టుమంచి సునీల్, జావేద్, మల్లం వెంకటేష్ గౌడ్,చింతల నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలతో నేతన్నలకు చేయూతనిద్దాం

- ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ -నాగోల్

ప్రతీ సోమవారం చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి నేతన్నలను ఆర్థిక ,సామాజిక అభివృద్ధి కి చేయూతనిద్దామని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ పూర్వపు చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. చేనేత వస్త్రాలు ధరించి వాటికి ప్రాధాన్యతని ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకే సోమవారం నేత వస్త్రాలను ధరించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేనేత రంగంతో పాటు అన్ని రంగాలు అభివద్ధి వైపు పయనిస్తున్నాయని అన్నారు. ప్రధానంగా చేనేత రంగానికి పెద్దపీట వేసి వారిని అన్ని రకాలుగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.

‘బ్రైడ్స్ ఆఫ్ ఇండియా’ బ్రాండెడ్ జ్యువెలరీ ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

దేశంలో అతి పెద్ద బంగారు ఆభరణాల సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో వివాహ వేడుకలు సంబంధించి అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలు నిర్వహించినట్లు దిల్‌సుఖ్ నగర్ బ్రాంచ్ షోరూం హెడ్ రధీష్ కుమార్ తెలిపారు. సోమవారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ‘బ్రైడ్స్ ఆఫ్ ఇండియా’ ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజ్మెంట్ టీం మెంబెర్స్ హాజరుకాగా వినియోగదారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 2023 అనేక రకాల బ్రైడల్ జ్యువెలరీ లుక్స్, వివిధ ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్టమైన బ్రైడల్ ప్రదర్శిస్తుందని తెలిపారు. కాబోయే వధువులకు విస్తత శ్రేణి బ్రైడల్ జ్యువెలరీ కలెక్షన్లు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రధీష్ కుమార్ , మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, వినియోగదారులు పాల్గొన్నారు.

కులాలకతీతంగా పుస్తె, మెట్టెలు విరాళం

- ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ -నాగోల్

కులాలకు , ప్రాంతాలకు అతీతంగా ప్రతీ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తె మెట్టెలను విరాళంగా అందించి ఆదుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్, ఐవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన రమ్య వివాహం కోసం సోమవారం ఆమె బంధువులు నాగోల్ లోని శ్రీనివాసగుప్త నివాసంలో ఆయనను కలిసి సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. దీంతో స్పందించిన శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను ఆయన సతీమణి ఉప్పలకో- చైర్పర్సన్ ఉప్పల స్వప్నల చేతులమీదుగా అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికీ ఆర్యవైశ్యులకే కాకుండా అన్ని కులాల కు కలిపి 5000 మందికి ఇలా పుస్తె,మెట్టెలు, ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్లికూతురు రమ్య, తల్లి రేణుక ,సోషల్ వర్కర్ స్నేహారావ్, నిరాతాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణ మహెూత్సవాలు

నవతెలంగాణ-వనస్థలిపురం



బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ ఎన్‌జీఓస్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవి అమ్మవారి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయంలో జమదగ్ని సమేత రేణుకా ఎల్లమ్మ దేవి కళ్యాణ మహెూత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయ కమిటీ ఈ వేడుకలు ఇంత వైభవంగా నిర్వహించడంతో ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ వనిపల్లి శ్రీనివాస రెడ్డి, మాలె రామి రెడ్డి , డొక్కా సూర్యనారాయణ తదితరులున్నారు.

శిథిలావస్థకు ఎల్‌బీ నగర్ సర్కిల్ కార్యాలయం..!



నవతెలంగాణ-ఎల్‌బీనగర్

ఎల్‌బీ నగర్ సర్కిల్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకొన్నది. కస్టమర్ కేర్ సెంటర్ వద్ద పోర్ట్ కొలియా కూలిపోయింది. సెలవు రోజు కూలి పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయినా మూడు రోజులు అయినా కూలిన శిథిలాలను తొలగించడం లేదు. ఎల్‌బీ నగర్ సర్కిల్ టాక్స్ వసూలులో జీహెచ్ఎంసీలోనే ముందు స్థానంలో ఉంది. కానీ కార్యాలయం నిర్వహణలో చివరి స్థానం లో ఉంది. పనుల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందిగా మారింది. నెల రోజుల నుండి ఎల్‌బీగర్ కార్యాలయం లో లిఫ్ట్ పని చేయడం లేదని తెలిసింది. దాంతో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే టాయిలెట్స్ కంపు కొడుతున్నాయని అక్కడకు వచ్చిన ప్రజలు చెబుతున్నారు. శిథిలావస్థకు చేరుకొన్న ఎల్‌బీ నగర్ మున్సిపల్ కార్యాలయంను వెంటనే రిపేర్ చేసి ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇంజనీరింగ్ అధికారుల పని విధానం సరిగ్గా లేదని అధికారులు పేర్కొంటున్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని అంజిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ సాయి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు రూ.72 లక్షల వ్యయంతో జిట్ట అంజిరెడ్డి కాలనీ కమ్యూనిటీ భవనం, సీనియర్ సిటిజన్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలనీ సభ్యులు యాదగిరి రెడ్డి, మోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, సాంబ శివరెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నల్ల కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఒరుగంటి వెంకటేశం గౌడ్, సీనియర్ భారస నాయకులు నల్ల రఘుమ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం పార్టీ యువ జన అధ్యక్షులు ముద్ద కళ్యాణ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, కాలనీ పెద్దలు నాయకుల అధికారులు సిబ్బంది కలిసి ప్రారంభోత్సవం చేశారు. కాలనీ పెద్దలు కాలనీ సీనియర్ సిటిజన్ ఎమ్మెల్యేకు స్థానికులు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

‘చిల్కానగర్ డివిజన్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం’



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ బన్నాల గీతా తెలిపారు. డివిజన్‌లోని క్రిస్టియన్ మైనారిటీ శ్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిందిగా కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు కార్పొరేటర్ 18 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్థంభాల ఏర్పాటును కార్పొరేటర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రతీ స్తంభానికి సోడియం వెపర్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, వైకుంఠధామంలో ఎటువంటి చీకటి లేకుండా, అసౌకర్యం కలగ కుండా తీర్చి దిద్దుతున్నామన్నారు. కార్పొరేటర్‌కు అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముది రాజ్, జేమ్స్ రాజు, పంతులమ్మ పీటర్ పాల్, నాగయ్య బొల్లం లక్ష్మణ్, మొదలగు వారు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా అభినందించిన రాచకొండ సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం సాయంత్రం ఆరుగంటల సమయంలో ఓవ్యక్తి ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. జార్ఖండ్‌కు చెందిన మాంగ్ర అనే వ్యక్తి ఉపాధికోం హైదరాబాద్‌కు వచ్చాడు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌కు చేరుకున్న మాంగ్ర ఫ్లైఓవర్‌పైకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇది గమనించిన ఎల్.బి నగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ సతీష్ అక్కడే ఉన్న ఓ ప్రయివేటు ఉద్యోగి జాన్సన్‌తో కలిసి మాంగ్రను మాటల్లో పెట్టారు. తిన్నగా మాంగ్ర వద్దకు చేరుకున్న కానిస్టేబుల్ టవాల్‌ను గట్టిగా పట్టుకుని తమవైపు లాగి కాపాడారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌ను రాచకొండ సీపీ డి.ఎస్ చౌహాన్ నేరేడ్ మెట్‌లోని సీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు.

కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

- మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్‌బీ నగర్

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ ఉంటుందని కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్ రెడ్డి రాం రెడ్డి అన్నారు. ఇటీవల చంపాపేట్ డివిజన్‌కు చెందిన ఖాజా పాషా మరణించగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయల బీమా చెక్కును మల్ రెడ్డి రాంరెడ్డి చేతుల మీదుగా చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మతిన్ భాయ్, మసూర్ అలీ సమక్షంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీలలో కార్యకర్తలను పట్టించుకోని పరిస్థితి ఉందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అందుకు భిన్నంగా సభ్యత్వం చేసిన కార్యకర్త చనిపోతే బీమా డబ్బులు ఇచ్చి ఆ కుటుంబానికి ఉడతా భక్తిగా సహాయాన్ని అందజే స్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకి భిన్నంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి మరణించిన కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కోట్ల బీమా సొమ్మును కార్యకర్తలకు అందించామని తెలిపారు. ఇంకొక రెండు కోట్ల రూపాయలు బీమా సొమ్మును కూడా మరణించిన కార్యకర్తల కుటుంబానికి త్వరలో పార్టీ అందజేస్తుందని తెలిపారు. సకాలంలో స్పందిస్తూ మరణించిన కార్యకర్తల కుటుంబానికి అండగా నిలుస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సోనియాగాంధీ కుటుంబానికి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి కార్యకర్తల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు చంపాపేట డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉమేష్ బాబుని, ఓబీసీ సెల్ అధ్యక్షుడి గా కారుకొండ శివను నియమించి కాంగ్రెస్ తరపున నియామకపు పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యకర్తలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సునీల్, మసూర్ అలీ, కిరణ్, శివ, వెంకటేష్, యాదగిరి, జంగయ్య గౌడ్, సుజాత, యాదమ్మ, అలివేలు, మాధురి మరియు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో శ్రీ గాయత్రీ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



- మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన విద్యార్థులు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీతా మెడోస్ కాలనీలో ఉన్న శ్రీ గాయత్రి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో 70మంది విద్యార్థులు పరక్షలకు హాజరు కాగా 100 శాతం ఉతీర్ణత సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ వేల్పుల విజయ ప్రసాద్, డైరెక్టర్ వినీత్ కుమార్ రెడ్డిలు తెలిపారు. అందులో టాపర్స్ గా షణ్ముక ప్రియ 10/10 సాధించగా మిగతా విద్యార్థులందరు ఉతీర్ణులైనట్లు తెలిపారు. సోమవారం కరస్పాండెంట్ వేల్పుల విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎంతో కాలంగా డ్రయినేజీ వ్యవస్థతో సతమతం అవుతున్న కాలనీవాసుల సమస్య పరిష్కారం అయ్యే దిశగా వాటర్ వర్క్స్ అధికారులు పనులు చేపట్టడం అభినందనీ యమని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో నిర్మిస్తున్న డ్రయినేజీ పైప్ లైన్ పనులను వారు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ భవ్య రెడ్డి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 9
మల్కాజిగిరి
మంగళవారం 16 మే 2023

రెండో రోజు బీఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-కాప్రా



బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్‌లో జరుగుతున్న బీఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు ఆటను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్,ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పీనియన్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ లోని పీనియన్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం కొనసాగించారని ప్రిన్సిపాల్ కె వీ ఏ న్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 79 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పి. భావన 10/10. జీ మధులిక 10/10 జీపీఏ సాధించగా 25 మంది విద్యార్థులు 9.0. పైన జీపీఏ సాధించారని తెలిపారు. క్రమశిక్షణకు మారు పేరుగా, ఉత్తమ విలువలతో చక్కటి విద్యాబోధన అందిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ కేవీఎన్‌రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకాంక్షించారు.





మంచి పర్యావరణ జీవనశైలిని అందరూ కొనసాగించాలి

- పర్యావరణహిత జీవనశైలిపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ మంచి పర్యావరణంలో వారి జీవితాన్ని కొనసాగించాలని అందకు పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన ఎంతో అవసరమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) వారి ఆధ్వర్యంలో పర్యావరణహిత జీవనశైలిపై జిల్లా స్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని చోట్ల పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. మిషన్



లైఫ్- లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్‌లో భాగంగా ప్రతీఒక్కరు వస్తు వినియోగం తగ్గించుకోవాలని, కర్బన ఇంధన వ్యర్థాల తగ్గింపు, సుస్థిర ఆహారపు అలవాట్లు అనగా చిరు / తణ ధాన్యాల వంటివి నీటిని తక్కువగా ఉపయోగించే పంటలు పండించాలని సూచించారు. ఒక్కసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. లైఫ్ - లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ లో భాగంగా గుర్తించిన ఏడు కేటగిరీలను వివరించారు. పైన గుర్తించిన చేపట్టాల్సిన 75 అంశాలను ప్రతీ జిల్లా స్థాయి యాక్షన్, ప్రతీ ఒక్క జిల్లా స్థాయీ అధికారులు వారి వారి అధికార పరిధి ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో అవగాహనా కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం మనం తీసుకొనే నీటి నుంచి మొదలుకొని అన్నింటిలోనూ పర్యావరణానికి హాని కలిగించేవి ఉన్నాయని ముందుగా ఈ విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే దుమ్ము, ధూళి, పొగ వంటి విషయాలలో కూడా ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరి జీవన శైలిలో మంచి మార్పునకు శ్రీకారం చుట్టాలని అందుకు మంచి పర్యావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరూ కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు పర్యావరణహిత జీవనశైలిపై కాలుష్య నియంత్రణ మండలితో పాటు జిల్లా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వలన భావితరాలకు కూడా మేలు జరుగుతుంది అన్నారు పర్యావరణ నియంత్రణకు ప్రజల సహకారం అవసరమన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు పర్యావరణ రక్షణకు, పర్యావరణహిత సమాజానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేశారు.

అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మిషన్ లైఫ్- లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ లో భాగంగా పర్యావరణహిత జీవన శైలి వాల్‌పోస్టర్ బ్యానర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు అధికారి రాజేంద్రన్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీలు

నవతెలంగాణ-బేగంపేట్



తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు కేవలం 45 రోజుల వ్యవధిలో 50 విజయవంతమైన రోబోటిక్ సర్జరీలు పూర్తిచేసి అరుదైన ఘనత సాధించింది. ఈ మేరకు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ సర్జన్, డాక్టర్ సునీల్ దాచేపల్లి, అతని వైద్య బందాన్ని యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తో పాటు ప్రముఖ వైద్య నిపుణులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 'ఓపెన్ సర్జరీలను ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు అధిగమించాయి. ఇవి కీ హోల్ సర్జరీలు కాబట్టి కోత, కోలుకునే సమయాలు తగ్గాయి. అయితే ల్యాప్రోస్కోపిక్ సర్జరీల్లో కూడా ఇటు వైద్యులకు, అటు రోగులకు కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఈ ఇబ్బందులను అధిగమిస్తూ రోబోటిక్ సర్జరీలు అందుబాటు లోకొచ్చాయి. ల్యాప్రోస్కోపిక్ సర్జరీతో పోలిస్తే, రోబోటిక్ సర్జరీల్లో, పరికరాల మీద, చేసే సర్జరీ మీద వైద్యులకు పట్టు ఎక్కువగా ఉంటుంది. అత్యాధు నిక రోబోటిక్ సర్జరీలు, సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా మరింత సులభంగా, ఖచ్చితత్వంతో నిర్వహించడానికి సర్జన్ కు సహాయపడుతుంది. రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను, అత్యాధునిక వైద్య సాంకేతికతలను, అధునా తన చికిత్స ఎంపికలను అందించడానికి యశోద హాస్పిటల్స్ ఎల్లప్పుడు కృషి చేస్తుంది' అని అన్నారు.

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్, సీనియర్ ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ సర్జన్, డాక్టర్ సునీల్ దాచేపల్లి రోబోటిక్ సర్జరీ వల్ల కలిగే ప్రయోజనాలు, రోబోటిక్ సర్జరీ ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలో సాంకేతికత ఎలా సహాయపడిందో వివరించారు. రోబోటిక్ సర్జరీ తరువాత పేషెంట్ ఆస్పత్రిలో ఉండే సమయం సహా అనేక ప్రయోజనాలను ఎలా అందజేస్తుందో వివరించారు. తక్కువ సమయంలో నొప్పి తగ్గడం, వేగంగా కోలుకునే సమయాలు (మెజారిటీ కేసుల్లో శస్త్రచికిత్స చేసిన 4 గంటలలోపు నడవడం ప్రారంభించారు). ప్రతి ఒక్కరూ ఇప్పుడు కీళ్ళు, మోకాళ్ల మార్పిడి కోసం సాంప్రదాయ శస్త్రచికిత్స కంటే రోబోటిక్ సర్జరీని ఎందుకు ఎంచుకోవాలో తెలియజేసారు. యశోద హాస్పిటల్ సోమాజిగూడ, చీఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్. విష్ణు రెడ్డి, 25 మందికి పైగా విజయవంతంగా రోబోటిక్ సర్జరీ చేసుకున్న పేషెంట్లు, వారి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.

'దివ్యాంగులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలి'



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్‌లో గల వికలాంగుల కాలనీలో నివాసముంటున్న దివ్యాంగురాలైన విజయ నాగేష్ దంపతుల కుటుంబానికి విలేకరుల ప్రోద్బలంతో స్థానిక కార్పొరేటర్ నీహారిక గౌడ్ ఆధ్వర్యంలో ఒక డబ్బాను చేయించి అందులో జనరల్ స్టోర్ ను ఏర్పాటు చేశారు.కార్పొరేటర్ నిహారిక గౌడ్, జవహర్ నగర్ ఠానా సీఐ సీతారాం లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి జనరల్ స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరుల ఆధ్వర్యంలో దివ్యాంగులను ఆదుకొని వారికి అండగా ఉంటూ ఉపాధి కల్పించడం ఎంతో సంతోషకరమని కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలయిన విజయ నాగేష్ మాట్లాడుతూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న తమకు అడగ్గానే సొంత ఫ్లాట్‌ను కార్పొరేటర్ నీహారిక గౌడ్ కేటాయించారని, ఈరోజు బతుకుదెరువు కోసం తమకు జనరల్ స్టోర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందుకు సహకరించిన మానవతావాదులు సీఐ సీతారాం సార్ కు, డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్, సేవారత్న అనిల్ కుమార్ ముదిరాజ్, బీఆర్ఎస్ సలహాదారులు ఇరుగదిల్ల వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి సంతోష్ గుప్త లతో పాటు మీకు మేమున్నాం అంటూ ధైర్యాన్నిచ్చిన విలేకరులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వం దివ్యంగులకు ఉపాధి అవకాశలు కల్పించి తమలాంటి పేద దివ్యంగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ జేఎంసీ ఉపాధ్యక్షులు భాషపల్లి రమేష్ చారి, దివాకర్, కిషోర్, అంకిత, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాప్రా



శుభోదయం నగర్ కాలనీ పేస్- 3కు చెందిన సిద్దిరాములు తల్లి అనారోగ్యంతో ఉండడంతో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సిద్దిరాములతో మాట్లాడి వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు.బాల్ రెడ్డి ,రాజేశ్వర్ రెడ్డి ,ప్రభు గౌడ్ ,గోపి ,బంగ్ శీను, హరి నాయి భాను ,వంశీ,తదితరులు ఉన్నారు.

క్రికెట్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా



క్రీడలను ప్రోత్సహించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీలో స్థానిక కార్పొరేటర్,అధికారులతో కలిసి నిర్వాహకుడు అఖిల్ మహేష్ ఏర్పాటుచేసిన క్రికెట్ ట్రెనింగ్ సెంటర్‌ను వారు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్, డి.ఈ. రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు గరిక సుధాకర్, రంగు ప్రసాద్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను అదనపు సీపీ(ట్రాఫిక్) జీ.సుధీర్‌బాబు సోమవారం ప్రారంభించారు. 'రోడ్ సేఫ్టీ' పేరుతో చిన్నారులకు సమ్మర్‌క్యాంప్ ఏర్పాటు చేశారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి



- జిల్లా రెవెన్యూ అధికారి లింగ్య నాయక్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్య నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, సీపీవో మోహన్ రావు, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణిలతో కలిసి ప్రజల నుంచి 122 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజవాణి లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరిం చిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి కర్ణాటక ప్రజలు తగిన బుద్ధి చెప్పారు

- బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్


కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజక వర్గం ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డులో మాజీ సభ్యులు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా బి.ఆర్.ఎస్ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. జయలక్ష్మి గార్డెన్ లో జరిగిన కార్యక్రమానికి మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్‌లు గజ్జల నాగేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, క్రీశాంక్, ముఖ్య అతిథులుగా హాజరై దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి నివాళులర్పించి ఆత్మీయ సమ్మేళాన్ని ప్రారంభించారు.

అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంతవరకు కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. ఎంతసేపు కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెట్టడం తప్ప, వాళ్లు చేసేది ఏమీ లేదు అని అన్నారు. అందుకే కర్ణాటక ఎన్నికల్లో ప్రజ లు బీజేపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. 30 వేల ఓట్లను తొలగిస్తే మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి ఇంతవరకు వాటి గురించే మాట్లాడలేదని, ఆయన మన ప్రాంతానికి రాడు, మన సమస్యలను పట్టించుకోడన్ని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. అంతకుముందు బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జల నాగేష్ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల కన్నా కంటోన్మెంట్ నియోజకవర్గంలో దళితులు ఎక్కువ మంది ఉన్నారని, దళిత బంధు నిధులను ఎక్కువ ఇవ్వాలని సీఎం దష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సీఎం సానుకూలంగా స్పందిం చారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసి కంటోన్మెంట్ లో మరొకసారి బి.ఆర్.ఎస్ జెండాను ఎగురవేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ తర్వాత ఎర్రోళ్ల శ్రీనివాస్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనటువంటి అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. అనంతరం మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నె క్రిశాంక్.. కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌ను ఏ విధంగా మోసం చేస్తుందో టీవీ స్క్రీన్ పైన కార్యకర్తలకు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన అభివద్ధి పథకాలను అందజేస్తుందో కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హరిక ఆనంద్ బాబు, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, నళిని, లోక్ నాద్, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-జవహర్ నగర్


- మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కలిసిన మేయర్ మేకల కావ్య వినతిపత్రం అందజేశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో కార్పొరేషన్ అభివృద్ధికై సమీకృత స్మశానవాటిక, థీమ్ పార్కు స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని, ప్రధాన రహదారి పనులు కూడా పూర్తిదశకు చేరుకున్నాయని అన్నారు. జనాభాకు అనుగుణంగా స్మశానవాటిక, థీమ్ పార్క్ లను ఏర్పాటు చేస్తే జవహర్ నగర్ మరింత అభివృద్ధి పెంచుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన సీఐ నాగరాజుకు సన్మానం

నవతెలంగాణ-నేరేడ్ మెట్



నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సోమవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ సాయి సురేష్ చారీ, రాష్ట్ర నాయకులు సంతోష్, పద్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE XII ADDL DIST JUDGE, RANGA REDDY DIST. AT: L.B. NAGAR
E.P. No. 939 of 2019
IN
O.S. No.285 of 2010

Between
BHEL Executive Co-Operative House Building Society Ltd...
Rep. by its Secretary T. Anand Rao .....Decree Holder
AND
M. Venkateshu and others ....Judgment Debtors

To
1) M. Venkateshu S/o M. Sambasiva Rao R/o 5-2/19, Madinaguda, Serilingampally Mandal, R.R. Dist.
2) P. Srinivasulu S/o P Peddakotaiah R/o. 5-2/20, Madinaguda, Serilingampally Mandal, R.R. Dist.
3) Ch. Ramesh S/o Ch. Koteswar Rao R/o, 5-2/20, Madinaguda, Serilingampally Mandal, R.R. Dist
4) B. Srinivas S/o Muthaiah R/o. 5-2/22, Madinaguda, Serilingampally Mandal, R.R. Dist.

NOTICE

Please take notice that the above named Decree Holders filed the above E.P. for Vacant land against JDRs. ie, the vacant land to an extent of 200 sq. yards of land to the Decree Holder in sy.no. 23 of Madinaguda(V), Serilingampally Mandal and Municipality, R.R. Dist., The JDRs No. lto 4, are avoiding to receive the Execution Notices of this Hon'ble Court. The Hon'ble Court ordered notices to you by way Publication and the same is posted to 07-06-2023 at 10.30 A.M. for your appearance, such persons shall present or represented by any Advocate on the said date and otherwise the matter will be decided on merits.

// BY ORDER OF THE HON'BLE COURT //

Sd/-
P. PRAVIN KUMAR
Advocate Hyderabad
Cell: 9848721264

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : NALGONDA
O.S. No. 223 OF 2021

Between:
Anasuya Nannuri
Rep. by its G.P.A.
S. Shekhar Reddy ......Plaintiff
AND
Nannur Radha & others .....Defendant

To
Ch. Madhulika W/o. Narsimha Reddy, Aged 45 years, Occ: Household, Defendant No.2 R/o. H.No.3-14-49/110, Shubodaya Colony, Sumana Residency, Mansoorabad, Hyderabad.

Please take notice that the above suit for partition filed by the plaintiff against all concern, the above suit is posted on 02-06-2023. You is defendant No.2 has to attend before the Hon'ble Court at 10:30 AM on 02-06-2023 in person or through advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THIS COURT//

G.MADHUKAR RAO
S. SHEKHAR REDDY
Advocate & Notary
7-2-164 S.V. Colony, Baramalguda, Hyd-79
Cell No. 8374779262,9440107938

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 367 OF 2023

Between:
Badde Prabhakar Rao & others .....Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal,Ranga Reddy District & another ....Defendants
To
All concerned ..Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs and successors of deceased Smt. Badde Anuradha Sailaja w/o Badde Prabhakar Rao, who died intestate on 13-01-2023 by leaving the Plaintiffs as her legal heirs and successors to succeed her estate against you and another and the above suit is pending before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted on 08-06-2023 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 08-06-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and Parcel of the Open Land bearing Plot No.1,admeasuring 152 sq. yards or its equivalent to 127.08 sq. meters,in Survey No.120, situated at Pedda Amberpet Revenue village, Abdullapurmet revenue Mandal, Ranga Reddy district, under Pedda Amberpet Municipality, Telangana State and bounded by: North:Neighbours Land, South: 25' wide Road, East: Neighbours Land and,West: Plot No.2

(BY ORDER OF THE COURT)

HEMANTH PRAVEEN KUMAR
Advocate-Associates,
Hayathnagar, R.R. District
Counsel for the Plaintiffs
Phone No.9396489059

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 2449 of 2023

Between
1] Smt. M.Srilaxmi Wife of,Late M. Srinivas Rao,Age: 52 years,Occ. House hold,
2] Kum. Mula Rohita Daughter of,Late M. Srinivas Rao,Age: 25 years, Occ. House hold,
3] Kum. Mula Sevantika Daughter of, Late M. Srinivas Rao,Age: 24 years, Occ. House hold, [Plaintiff No.1 to 3 are R/o H.No. 20-1-283/1, Bairupiya Galli, Near Venkateshwara Temple, Puranapool, Bahadupura Hyderabad - 500 064). ....Plaintiffs
And
1] The Tehsildar, Mandal Revenue Officer,Bahadur Mandal, Bahadurpura, Hyderabad District
2] All concerned .....Defendants

NOTICE

To,
All concerned
Whereas the above named Plaintiffs are filed suit for Declaration to declare the plaintiffs as legal heirs of Late M. Srinivas Rao for legal status.The said case is posted on 07-06-2023 for appearance. If anybody is interested in the above said suit are hereby required to appear personally or duly authorized agent or counsel on the said date ie., on 07-06-2023 at 10-30 A.M. before the XX Junior Civil Judge, City Civil Court, Hyderabad, otherwise the matter will be decided as per law.

[BY ORDER OF THE COURT]

A.V. SRINIVASA RAO
Advocate
H.No. 10-3-174 & 175,

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 2142 OF 2023

BETWEEN:
1.Pulla Sushil Kumar S/o.P.Narsing Rao
2.Smt. Macherla Mahesh Suchitra W/o. M.R. Mahesh ChanderD/o. P.Narsing Rao
3.Smt Pujitha Jagati W/o. Vishnu Jagathi D/o. P.Narsing Rao ....Plaintiffs
AND
01. The Tahasildar, Asif Nagar Mandal, Hyderabad ....DEFENDANTS
All Concerned.
To
All concerned

NOTICE

Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs and successors to succeed her estate of Late Smt. Pulla Shobha Devi, who died on 25.12.2022 and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 14.06.2023 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //

DEVENDER REDDY
Advocate
Flat No.306, Raghavendra Heavens Road No. 1, Telephone Colony, Kothapet, Hyderabad - 500 102.
Cell No. 9440036699,

IN THE COURT OF THE HONBLE X JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI,AT : KUKATPALLY
O.S NO. 1131 OF 2022

Between:
Smt. V. Manjula and 2 others .....Plaintiffs
AND
The Tahsildar, Marredpally mandal,Office situated at Marredpally,Secunderabad-500026 &others ....Defendants
To
All Concerned

Take notice that the plaintiffs herein filed the above suit for declaring the plaintiffs as the legal heirs of the deceased Sri Kumbharageri Sudhakar S/o: Sri Kumbharageri Ramamurthy who died on 23.01.2020. the above suit is posted 01-06-2023. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said hon'ble court at 10:30 a.m. by person or persons or through an advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

1. All that the piece and parcel of the Flat bearing No. D-602, on 6 th floor in Block "D" of the building known as "Rainbow Vistas " constructed in the land in survey Nos. 81/A,81/B,81/C,101/1-A,101/1-B,101/1-C, 102, 108/A1, 108/B, 108/C, 109/A, 109/B, 109/C,110/A, 110/B, 110/C,111/A,11/B, 111/C, 112/A, 112/B and 112/C, having a plinth area of 1350 Sq. feet super built up area including common areas, together with undivided share of land adm. 45.96 sq. yards out of 20,223.84 sq. yds, situated at Moosapet village, Balanagar Revenue Mandal, Kukatpally Muncipality, Previously under Ranga Reddy District, Presently under Medchal-Malkajgiri District.
2. All that the piece and parcel of open land bearing Plot no. 231, admeasuring 265 sq. yds, or 221.56 sq. meters, in survey no. 85, situated at Budvel village and GP, Rajendra Nagar, Mandal and Municipality, Ranga Reddy District.
3. All that the piece and parcel of open land bearing Plot no. 283, admeasuring 400 Sq.yards, in Survey No. 185, Situated at Mansanpally village, Maheshwaram Mandal, Ranga Reddy District.

//BY ORDER OF THE COURT//

K. SHIVA GANESH,
Advocate,
Office: H.no.10-2-289/65, 1 st floor, Shanti nagar Colony, Road no-3A, Opp Odessey Apartments, Masab Tank, Hyderabad-28
Ph: 8686258234

PUBLIC NOTICE

The general public hereby informed that **V.BALARAM S/O. V.BALAIAH**, aged about 49 years, Occ Business & Y.YADAMMA W/o. V.BALARAM aged about 45 years, Occ: Housewife, Both are R/o. H.No 17-1-380/5, D Sanjeevaiah Nagar, Santosh Nagar, Hyderabad, has approached the Shriram Finance Ltd, Ameerpet Branch, Hyderabad, by put their documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days. failing which the loan amount shall be sanctioned **V.BALARAM S/O. V.BALAIAH & V.YADAMMA W/o. Y.BALARAM** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the Land bearing Plot No.3 South Part, admeasuring 200 Sq. Yds., in Sy Nos.78 Part, 79 Part 80 & 81 Part, Situated at Ward-8, Block No.1, Adj to Jillelguda of Karmanghat Village, Saroornagar Revenue Mandal Under LB Nagar Circle, Greater Hyderabad Municipal Corporation, Rangareddy District, and bounded by
NORTH: Plot No.3 North Part
SOUTH: Plot No.2
EAST 30 Wide Road
WEST:Neighbours Existing Plots.

SCHEDULE-B

All that the Piece and Parcel of the Land bearing Plot No.3 North Part, admeasuring 200 Sq.Yds, in Sy.Nos.78 Part, 79 Part 80 & 81 Part, Situated at Ward -8, Block No.1, Adj to Jillelguda of Karmanghat Village, Saroomagar Revenue Mandal, Under L.B Nagar Circle, Greater Hyderabad Municipal Corporation, Rangareddy District, and bounded by:
NORTH: Plot No.4,SOUTH: Plot No.3 South Part.EAST :30 Wide Road
WEST Neighbours Existing Plots

R. VENKATESHWAR RAO BA, LLB.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72
Cell: 9391093566, 8519985749 Email Id: Venkateshwarraoadv@gmail.com

PUBLIC NOTICE

The general public hereby informed that **GUDEPU SRINIVAS GOUD S/O. G.BIKSHAPATHI GOUD**, aged about 44 years, Occ: Business, R/o House No.3-31, Pasumamla Village, Abdullapurmet Mandal, Rangareddy District-501505., has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **GUDEPU SRINIVAS GOUD S/O. G.BIKSHAPATHI GOUD** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of House bearing No.3-31, Assessment No. 1176005663, admeasuring 150 Sq.Yds., and having plinth area of 450Sft, with RCC roof, Situated at Pasmamla Village, Abdullapurmet Revenue Mandal, Under Pedda Amberpet Municipality, Rangareddy District, and bounded by:
NORTH :Road.SOUTH: Open Land of Eashwaraiah.EAST: Open Plot of P Mallaiah.WEST: Road.

R. VENKATESHWAR RAO BA, LLB.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72
Cell: 9391093566, 8519985749 Email Id: Venkateshwarraoadv@gmail.com

నవతెలంగాణ 10
హైదరాబాద్
మంగళవారం 16 ఏప్రిల్ 2023

గ్రేవీ యార్డు సుందరీకరణకు కృషి : కార్పొరేటర్ హేమ

నవతెలంగాణ-ఓయూ



గ్రేవీ యార్డ్ సుందరీకరణకు కృషి చేస్తానని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. సోమవారం ఆమె సీతాఫల్‌మండిలోని గ్రేవీ యార్డును అధికారులతో కలిసి పరిశీలించారు. నూతన హంగులతో గ్రేవీ యార్డ్ సుందరీకరణకు అంచనా వ్యయం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత వైకుంఠ దామాల సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊఈ ఆశాలత, ఏఈ కౌశిక్ పాల్గొన్నారు.

'బెస్ట్ అవైలబుల్' స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా 2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థులకు 3,5,8వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఈ రామేశ్వరి దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో 3వ తరగతిలో 15 సీట్లు, 5వ తరగతిలో 8 సీట్లు, 8వ తరగతిలో 7 సీట్లు మొత్తం 30 ఉన్నాయని తెలిపారు. జూన్ 2తర్వాత కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో దరఖాస్తు చేసిన అభ్యర్థులను తరగతిల వారీగా ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించరాదన్నారు. జూన్ 2 చివరి తేదీ అని కులం, ఆదాయం నివాస ధ్రువీకరణ పత్రంతో పాటు చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్లు జతరపచాలని ఆమె కోరారు. ఆసక్తి గల వారు ఈనెల 18 నుంచి దరఖాస్తులు నింపి వాటిని సికింద్రాబాద్ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

పూర్తయిన 'డబుల్' ఇండ్లను ప్రభుత్వం కేటాయించకుంటే మేమే పంపిణీ చేస్తాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎండి.అబ్బాస్

నవతెలంగాణ-ధూల్‌పేట్



పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన వారికి ప్రభుత్వం వెంటనే కేటాయించకుంటే మేమే పేదలకు పంపిణీ చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) గౌస్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదల సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌస్‌నగర్ డివిజన్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులైన పేదలకు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు. అర్హులైన పేదలను సమీకరించి వారికి పంపిణీ చేస్తుందన్నారు. స్థానికంగా ఉన్న పేద ప్రజలు బండ్లగూడ తహశీల్దార్, హైదరాబాద్ ఆర్డీవో, హైదరాబాద్ కలెక్టర్‌కు దరఖాస్తులు చేసుకుని ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోమని చెప్పినట్టు తెలిపారు. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులు సర్వేలు చేసినప్పటికీ ఎవరినీ అర్హులుగా గుర్తించలేదన్నారు. పేదవాళ్లు ఇండ్లు కోసం ఆశతో ఎదురు చూస్తున్నా. ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తయిన చోట ఆ ఇండ్లలో కుక్కలు, పిల్లులు, ఎలుకలు, పందులు నివాసం ఉంటున్నాయన్నారు. ఇప్పటికైనా అర్హులకు ఇండ్లు కేటాయించడానికి ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు మనసు రావడం లేదన్నారు. ఇది చాలా అన్యాయమనీ, ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కిషన్ నాయక్, పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్.కోటిరెడ్డి, నాయకులు జీవన్, ఫర్హాన, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాల్సిందిగా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 21 ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాల న్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరిస్తే బాగుంటుందని సూచించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే ఫిర్యాదులను జాప్యం చేయకుండా తక్షణమే నివేదించి వాటిని సైతం పరిష్కరించాలని తెలిపారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీజేపీ విఫలం

నవతెలంగాణ-అంబర్‌పేట



దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందనీ, దేశవ్యాప్తంగా బీజేపీని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ పేర్కొన్నారు. కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో ఆమె పేద మహిళలకు ఉచితంగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తులు, కుటుంబాలు, సంఘాల శ్రేయస్సును మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సామాజిక సేవలు బలహీనుల సంక్షేమాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి చట్టబద్ధమైన బాధ్యతను కలిగి ఉంటాయని గుర్తు చేశారు. బీజేపీ "ద్వేష రాజకీయాలను" తిరస్కరించి, "ప్రేమ, శాంతి"ని ఎంచుకుని కాంగ్రెస్‌ను కర్నాటక ప్రజలు గెలిపించడం అభినందనీయమన్నారు. బీజేపీ నిరంకుశ విధానాలు, హక్కులను కాలరాయడం, ప్రశ్నించే గొంతుకలని అణిచివేయడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, దేశాన్ని ద్వేషం, అశాంతిలోకి నెట్టడం అన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి సుస్థిరమైన దేశాన్ని నిర్మించి, సంపదను రెట్టింపు చేసిందన్నారు. బీజేపీ వచ్చి మొత్తం దేశ సంపదను అమ్ముకుంటుందన్నారు. నిరుద్యోగం, పేదరిక నిర్మూలన, ద్రవ్యోల్బణం, మహిళా సాధికారత, ఉద్యోగ కల్పన, జాతీయ భద్రత వంటి సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ నిర్మాణం ఇప్పటికీ దృఢంగా ఉందనీ, చైతన్యవంతంగా ముందుకు సాగుతుందని చెప్పారు. రాష్ట్రాల వారీగా బీజేపీని ఓడిస్తున్నామనీ, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కేంద్రంలో కూడా నిరంకుశ బీజేపీని ఓడించి ప్రజల పాలన తీసుకువస్తామని ఆమె చెప్పారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కోట గోడలు బీటలు వారుతున్నాయనీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వ తప్పిదాలను కాంగ్రెస్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనేవుందనీ, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్, అనీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కూడా నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయే అని ముందుకు వెళ్తామని కోట నీలిమ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయండి



- హోం మంత్రి మహమూద్ అలీకి హెచ్‌యూజే విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్హత గల జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) బృందం హోం మంత్రి మహమూద్ అలీని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం స్థానికంగా ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తుందనీ, హైదరాబాద్ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులకూ ఇండ్ల స్థలాలు లేదా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. హెచ్‌యూజే బృందం సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్‌లో హోం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసింది. దీనిపై హోం మంత్రి స్పందిస్తూ.. అన్ని వర్గాల ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు కేటాయింపు తమ దృష్టిలో ఉన్నదన్నారు. హైదరాబాద్‌లో జర్నలిస్టు కాలనీ నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆలోచనలో ఉన్నదని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల కేటాయింపు అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తానని హామీనిచ్చారు. హోం మంత్రిని కలిసిన వారిలో హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్, కోశాధికారి బి.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, హెచ్‌యూజే ఆఫీస్ బేరర్లు క్రాంతి, లక్ష్మణ్‌రావు, ఎస్.రమేష్, టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి కొప్పు నిరంజన్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్ ఉన్నారు.

క్రమశిక్షణ విద్యతో ఇంటర్ ఫలితాల్లో ఐఎస్ఓ టాప్

నవతెలంగాణ-ఓయూ



క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం వల్లనే ఇంటర్ రిజల్ట్‌లో ఐఎస్ఓ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల డైరెక్టర్ వినోద వెంకటస్వామి పేర్కొన్నారు. ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో కళాశాలలకు విద్యార్థులు గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. రిజల్ట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఇంటర్ ఫస్టియర్ స్టూడెంట్స్ సనా, అంజలి 95శాతం, సెకండ్ ఇయర్ షేక్ రియాజ్, తేజశ్రీ, సయారా భాను 97శాతం మార్కులు సాధించిన ఇతర విద్యార్థులను సోమవారం తార్నాకలోని ఐఎస్ఓ జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మెరిట్ స్టూడెంట్స్ సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి బహుమతులతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వినోద వెంకటస్వామి మాట్లాడుతూ. కళాశాల ఫ్యాకల్టీ విద్యార్థులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ స్టడీ మెటీరియల్ అందించడం వల్లనే కళాశాలకు అత్యధికంగా మెరిట్ వచ్చిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సోమవారం సంస్కృత విభాగం ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ సంస్కృత యూనివర్సిటీ ప్రకటించినందుకు యావత్ సంస్కృత భాషా ప్రేమికులు సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2009లో కొలిచెరలో సంస్కృత సాహిత్య సదస్సులు నిర్వహించారు. అప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు సంస్కృత యూనివర్సిటీ ఏర్పాటు చేశామని హామీలు ఇచ్చారు కానీ అవి హామీల వరకే మాత్రమే పరిమితమయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని సాహిత్యం పైన ఉన్న మక్కువతో మహాకవి మల్లి నాథ సూరి పేరుతో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశానని ప్రకటించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్కృత అభిమానులు, భాషా ప్రేమికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ మహిళా కళాశాల సంస్కృత అధ్యాపకులు పోషిక వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ జంగం అవినాష్, కట్ట శేఖర్, నటరాజ్ మహేష్, సుబ్బారాయుడు, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

అంసా ఓయూ అధ్యక్షుడిగా నామ సైదులు

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఓయూ అధ్యక్షుడిగా న్యాయశాస్త్రంలో విద్యను కొనసాగిస్తున్న నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఎరుకలగుట్ట గ్రామానికి చెందిన నామ సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సైదులు మాటాడుతూ "అస్తిత్వం, ఆత్మగౌరవం, ఐక్యపోరాటం పునాదులుగా దశాబ్ద కాలంగా ఒకవైపు మాల విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే మరోవైపు మాల సామాజిక వర్గం ఆత్మగౌరవం, హక్కులు, అవకాశాల కోసం, మాలల్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంసతిక రంగాల్లో బలోపేతం చేయడం కోసం నిరంతరం పాటు పడుతున్న అంసా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం గర్వంగా ఉంది. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ మాలల అభ్యున్నతి కోసం నా శాయశక్తులా కృషి చేస్తాను. నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్న అంసా రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.గాజుల ప్రభాకర్‌కు ధన్యవాదాలు" అని తెలిపారు.

కర్ణాటక ఫలితాలు బీజేపీ మతోన్మాదులకు చెంపపెట్టు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీ మాతోన్మాదులకు కర్ణాటక ఫలితాలు చెంపపెట్టు అని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మతతత్వ విభజన రాజకీయాలను ప్రజలు తిరస్కరించి చిత్తుగా ఓడించారన్నారు. ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి, వారిని ధిక్కరించి, కర్ణాటక బీజేపీ చేసిన ద్రోహాలను ప్రజలు చూసే తరిమికొట్టారని పేర్కొన్నారు. బీజేపీ తన ప్రచారంలో ప్రధాని మోడీని ముందంజలో పెట్టినా ఓటమి చెందడం సిగ్గు చేటన్నారు. కర్ణాటక సామాజిక ఐక్యత, సామరస్యం, సమ్మిళిత సంస్కృతిని బీజేపీ విభజన రాజకీయాలు నిర్వీర్యం చేశాయనీ, అశాంతి, నిరాశ, నిసహాలో ఉన్న ప్రజలు తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. కర్ణాటకలో బీజేపీ ఫాసిస్ట్ పాలన ఓడి ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, ప్రజల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా జరిగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిరంకుశ బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

ఎడ్యుకేషన్ కళాశాలలో నర్సుల దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ



ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, స్కూల్ ఆఫ్ నర్సింగ్ వారు సంయుక్తంగా అంతర్జాతీయ నర్సెస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొ.ఎం.సులోచన, డాక్టర్ మోడెం రెడ్డి రాణి హాజరై మాట్లాడారు. ఈ ఏడాది అంతర్జాతీయ నర్సెస్ దినోత్సవ నినాదం "మన నర్సులు మన భవిష్యత్తు" అన్న ప్రధానాంశంతో, కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వలితావాణి, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింపుల్ తమ విద్యార్థినులను, ఉపాధ్యాయులను అధ్యాపకులను, ప్రోత్సహించి మంచి కార్యక్రమాలు, ప్రసంగాలు ఏర్పాటు చేశారు. ప్రొ.సులోచన ప్రసంగంలో నర్సులకు వస్త్రం, వదనం, వచనవం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖంపై చెదరని చిరునవ్వుతో రోగులను పరామర్శ చేస్తూ 'మీకు మేమున్నాం' అన్న భరోసా వారికి కలిగిస్తే , వారి రోగం సగం పైన నయం చేయగలుగుతారు నర్సులు అని, నర్సింగ్ అనేది చాలా పవిత్రమైన వృత్తి అన్నారు. కరోనా సమయంలో నర్సులు చాలా కీలకమైన పాత్ర పోషించారు అని డాక్టర్ రాణి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చెప్పారు. సీపీఆర్ లాంటి ప్రథమ చికిత్సలు అందరికీ తెలిసి ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. సికింద్రాబాద్ సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన వినోద్ కుమార్, తార్నాక డివిజన్‌కి చెందిన సౌమ్య అడ్డగుట్ట డివిజన్‌కి చెందిన సాయి కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా సాయి కుమార్ కు రూ.2.5 లక్షలు, సౌమ్యకు రూ.2 లక్షలు, వినోద్ కుమార్‌కి రూ.2 లక్షలా 50 వేలు ఎల్ఓసీ మంజూరైంది. సోమవారం డిప్యూటీ స్పీకర్ తన కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జహంగీర్, ఖైరతాబాద్ మహేందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



బ్రిజ్ భూషణ్‌పై 'పోక్సో' కేసు నమోదు చేయాలి



- మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, ఆల్ ఇండియా రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి ఆయనపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని మహిళా, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య, డి.స్వరూప, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ పి.జ్యోతి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎన్.జ్యోతి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడల్లో తలపడి వివిధ పతకాలు సాధించి, దేశానికి కీర్తి తెచ్చిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీపై నెల రోజుల నుంచి మహిళా క్రీడాకారులు ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఉంటూ మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 40కి పైగా కేసులు ఉన్న ఎంపీని కాపాడేందుకు మోడీ ప్రభుత్వం శత విధాల ప్రయత్నం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, పోరాటం చేస్తున్న మహిళా మల్లయోధులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ ప్రదీప్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంధర్, పీఓడబ్ల్యూ నాయకులు వరలక్ష్మి, లక్ష్మిబాయి, సరళ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, ఆశాలత, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోటు కళావతి, డీవైఎఫ్ఐ హైదరాబాద్ కార్యదర్శి జావీద్, పీవైఎల్ రాష్ట్ర నాయకులు బి.కృష్ణ, కిరణ్, పీఓడబ్ల్యూ నాయకులు నాగమ్మ ఉమా, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేట

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- 36 లక్షలతో ఏసీ బస్ స్టాప్ ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట



నగరంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేటను నిలబెడతామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలో సోమవారం ఎమ్మెల్యే కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి ఏసీ బస్టాప్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం, వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారనీ, ఏసీ బస్ స్టాప్ వల్ల నియోజకవర్గాన్ని హైటెక్ సిటీ లాగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో శివం రోడ్డులో రూ.36 లక్షలతో అత్యధిక నూతన అంగుళాలతో ప్రారంభించామన్నారు. గత పాలకులు మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత కేంద్ర మంత్రి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారు తప్ప ఒక్క రూపాయి నిధులు తెచ్చిన దాఖలు లేవన్నారు. కేవలం కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ కాలయాపన చేయడం తప్ప మరొకటి లేదన్నారు. ప్రభుత్వం కాలనీలు, మురికివాడల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ఫీవర్ ఆస్పత్రి దగ్గర బస్ స్టాప్, అంబర్‌పేట పోలీస్ స్టేషన్ దగ్గర మరో బస్ స్టాప్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. 30 ఏండ్ల నుంచి పరిష్కారం కాని సమస్యలను నాలుగున్నరేండ్ల నుంచి శాశ్వత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. ప్రతిపక్షాలు ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ బస్టాప్‌ని తన ఇంటి లాగ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గెల్వయ్య, అఫ్రోజ్ పటేల్, కనివేట నర్సింగరావు, రమేష్ నాయక్, శివ, శ్రీనివాస్ యాదవ్, శివమూర్తి, ధనంజయ, మిరియాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



'దేవుడి రూపంలో మానవ విగ్రహాలు పెడితే ధ్వంసం చేస్తాం'

నవతెలంగాణ-బంజారాహిల్స్



దేవుడి రూపంలో మానవ విగ్రహాలు పెడితే ధ్వంసం చేస్తాం అని మాజీ మంత్రి కృష్ణ యాదవ్ హెచ్చరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో భారత యాదవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులతో పాటు మరికొందరు శ్రీకృష్ణున్ని ఆరాదిస్తుందని, అలాంటి దేవుడిని కించపరిచే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఆకారం చెరువులో శ్రీకృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. ఇలాంటి చర్యల వల్ల ఓ వర్గం మనోభావాలు దెబ్బతింటాయన్న సోయి కూడా లేదన్నారు. మానవుడి రూపంలో దేవుని విగ్రహాలను పూర్తిగా నిషేదించాలనీ, ఇలాంటివి పునరావృతం కాకుండా దేశంలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీన విగ్రహావిష్కరణను నిలిపేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపకురాలు కరాటే కల్యాణి, యాదవ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు హరికృష్ణ యాదవ్, భారత యాదవ్ సమితి అధ్యక్షులు దాసరి నాగేశ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేశ్ యాదవ్, ధర్మవీర్ ఆధ్యాత్మిక వేదిక ప్రతినిధులు కశ్యప్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్స్ రద్దు నిర్ణయాన్ని వాపస్ తీసుకోవాలి



నవతెలంగాణ-ఓయూ

ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్స్‌ను రద్దు చేస్తూ ఓయూ అడ్మినిస్ట్రేషన్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వ్యతిరేకిస్తూ, తక్షణమే కోర్సు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఓయూ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి ప్రదర్శన నిర్వహించి ఓయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట విద్యార్థులు నిరసన, ధర్నా నిర్వహించారు. కోర్సు కొనసాగించాలని వీసీ, ఓయూ అధికారులు తీరు మార్చుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.రాజేందర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఓయూ అధ్యక్షులు ఎన్.సుమంత్ మాట్లాడుతూ నిజాం కళాశాలలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్స్‌కు మంచి ఆదరణ ఉన్నదనీ, అలాంటి కోర్సును రద్దు చేయడం విద్యార్థులకు విద్యను దూరం చేయడమే అన్నారు. కోర్సులో విద్యార్థుల ఎన్రోల్మెంట్ చాలా బాగా ఉన్నదనీ, కోర్స్ నిర్వహణకు అవసరమైన బిల్డింగ్, ఇతర వసతులు ఉన్నాయనీ, కోర్సు పూర్తి చేసిన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయనీ, ఇలాంటి కోర్సును రద్దు చేసి ఎవరికి మేలు చేయాలనుకుంటున్నారో ఓయూ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత దగ్గర చేయడానికి కృషి చేయాల్సిన అధికారులు దానికి విరుద్ధంగా కోర్సులు రద్దు చేయడం అన్యాయమన్నారు. తక్షణమే నిజాం కళాశాలలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సును పునరుద్ధరిస్తూ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఓయూ నేతలు కోటేష్, నందిని, నరేష్, గంగ రాజు, సాత్విక, ప్రణయ, మేఘన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

లేడీస్ హాస్టల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-ఓయూ



అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని ఓయూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్ యూనియన్ అధ్వర్యంలో లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా.కళ్యాణ్‌లక్ష్మికి సోమవారం మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో లేడీస్ మెస్, హాస్టల్స్‌లో దాదాపుగా 111 మంది ఉద్యోగులు ఆయా సంస్థ కాంట్రాక్టర్ల పరిధిలో పని చేస్తున్నారని తెలిపారు. వీరికి దాదాపుగా మూడు నెలలుగా నుంచి సమయానికి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నెల 15 తేదీ దాటినా నేటికీ వేతనాలు అందలేదన్నారు. వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు సమయానికి రాకపోవటం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. వీరికి జీతాలు ప్రతి నెలా 5వ తేదీ లోపల ఇవ్వాలనీ, టెండర్‌లో ఉన్న కాంట్రాక్టర్‌లు 20వ తేదీ దాటినా జీతాలు సకాలంలో ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టర్లు వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి సరైన సమయంలో వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చీఫ్ వార్డెన్ సానూలంగా స్పందించి వేతనాలు సకాలంలో వచ్చే విధంగా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ ఆర్.సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అనసూయ, శ్యామల, స్వప్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుత్బుల్లాపూర్
మంగళవారం 16 మే 2023

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం గాజులరామారం బాలయ్య నగర్ నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను అధికారులు, కాంట్రాక్టర్లు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాననీ, పార్టీలకు అతీతంగా ప్రాంతాల అభివద్ధే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ కార్యదర్శి నవాబ్ భాయ్, బస్తీ నాయకులు, నాగేష్ పార్వతి, చిన్న, బాలయ్య నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

వర్షితకు కళాశాల ప్రిన్సిపాల్ ఇస్రత్ అభినందనలు

నవతెలంగాణ-శామీర్‌పేట



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట శామీర్ పేటలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సిల్వరి వర్షిత ఈ నెల 14 జరిగిన రాష్ట్ర బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 52 నుండి 54 కిలోల పోటీల్లో బంగారు పతకాన్ని సాధించారు. అంతేగాక జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రత్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఈ సందర్భంగా వర్షితను అభినందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అరుంధ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి, అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుల్లోని ప్రతిభను వెలికి తీయడానికే సీఎం కప్

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్



యువకుల్లోని ప్రతిభను వెలికి తీయడానికే సీఎం కప్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మండలానికి చెందిన సీఎం కప్-2023 క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పలు పోటీలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాని కలిగిస్తాయన్నారు. ప్రతి క్రీడాకారుడూ క్రీడాస్ఫూర్తితోనే ముందుకు సాగాలని సూచించారు. గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించకపోవడంతో క్రీడల పట్ల వారికి ఆసక్తి తగ్గిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ క్రీడాకారులతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహం అందిస్తున్నారని తెలిపారు. క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చేలా ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి, మార్కెట్ చైర్మన్ భాస్కర్ యాదవ్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు నంద రెడ్డి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో-అప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఎంపీడీఓ పద్మావతి, తహసీల్దార్ సరిత, క్రీడా శాఖ అధికారులు, మాజీ సర్పంచ్‌లు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం'



- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంఅని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో 68 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో అభివద్ధితో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. కల్యాణలక్ష్మి పథకం బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 15 వేల కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, గడ్డం నర్సింగ్ రావు, మహిళా అధ్యక్షురాలు లలిత, వేణుగోపాల్ రెడ్డి, బుర్రి యాదగిరి, మన్నె ఉదయ యాదవ్, మల్లేష్ యాదవ్, ఉదయ్, జీకే మట్టి శీను, సిరాజ్, జాంగిర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ జంక్షన్‌లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బాలానగర్



చింతల్ డివిజన్ పరిధిలోని ఐడీపీఎల్ చౌరస్తాలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా తొలగించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే తిరిగి ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ సోమవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడీపీఎల్ చౌరస్తాలో ఉన్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు పనుల నిత్తం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ నెల 21వ తేదీన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్థంతి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినందున తొలగించిన స్థానంలో విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని గొల్ల జాన్ కోరారు.

యువత స్వయం ఉపాధి కల్పించుకుని ఎదగాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



యువత స్వశక్తితో స్వయం ఉపాధి కల్పించుకుని ఎదగాలని అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో అంజయ్య నగర్ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన నూతన వస్త్ర షోరూంను కార్పొరేటర్ కొలుకుల జగన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. నిరుద్యోగ భతి రుణాలు అందజేసి ఆర్థికంగా అండగా నిలబడిందని తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలందించినప్పుడే షో రూంలు మనుగడ సాధిస్తాయని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకులు కొలుకుల జైహింద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, షాపు నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

నవతెలంగాణ-బాలానగర్



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో ఫతే నగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక అధికారులతో కలిసి ప్రజా సమస్యలపై ఇంటింటికీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో ఫతేనగర్ డివిజన్‌లో చేస్తున్న అభివద్ధి పనులను ప్రజల దష్టికి తీసుకెళ్తూ కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ చేస్తూ బస్తీ, కాలనీల్లో ఇంటిటింకీ వెళ్ళి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివద్ధిని వివరించారు. ఈ డివిజన్‌లోని గౌతమ్ నగర్ బస్తీలో దాదాపు 85 శాతం అభివద్ధి పనులను పూర్తి చేశామనీ, మరికొంత మిగిలిన పనులను పూర్తి చేస్తామన్నారు. బస్తీల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్, లైన్ మెన్ అశోక్, జలమండలి అధికారి సాయి, జీహెచ్ఎంసీ సూపర్ వైజర్ శ్యామ్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, దత్తారావు, శశి, భాగయ్య, నషు, అఫ్జల్, సురేందర్ నాయుడు, శేఖర్ నాయుడు, మల్లిక్, బాలమణి, రహీమా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫూల్‌బాగ్ కాలనీ, సత్తిరెడ్డి కాలనీ నుంచి పాదయాత్రను ప్రారంభించినట్టు తెలిపారు. ప్రధానంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను కలిసి వారితో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తున్నామన్నారు. ఫూల్‌బాగ్ కాలనీ, సతిరెడ్డి కాలనీలో అభివద్ధి పనులన్నీ దాదాపు పూర్తయ్యాయనీ, పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తైయ్యే విధంగా కషి చేస్తానని బస్తీవాసులకు హామీనిచ్చారు. పాదయాత్రలో భాగంగా స్థానికుల నుంచి సమస్యలను అడిగి కార్పొరేటర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫూల్‌బాగ్ కాలనీవాసులు అక్రమ పార్కింగ్ వల్ల ఇబ్బంది పడుతున్నామనీ, సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ దష్టికి తీసుకురావడంతో సంబంధిత ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రషీద్, విద్యుత్ శాఖ ఏఈ రాణి భాయ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై కష్ణ, లా అండ్ ఆర్డర్ ఏఎస్ఐ మణ్యం, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దూదిమెట్ల సోమేశ్ యాదవ్ సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందను తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. సోమేశ్ యాదవ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. **నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

68వ రోజు "హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర"



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

"హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర" 68వ రోజుల్లో భాగంగా సోమవారం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని రామరాజు నగర్‌లో జెండా ఎగరవేసి స్ప్రింగ్ ఫీల్డ్స్ కాలనీ, మీనాక్షి ఎస్టేట్ వరకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు " హాత్ సే హాత్ అభియాన్ యాత్ర " చేస్తున్న ఆయనకు కాలనీలా, బస్తీల ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందన్నారు. హారతులతో ఘన స్వాగతం పలుకుతూ... శాలువలతో సత్కరిస్తున్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కరపత్రాలు అందజేస్తూ బీజేపి, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరి హామీలతో ప్రజలకు చేసిన అన్యాయం గురించి వారికి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యావత్‌కు 75శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేకు శ్రీనివాస్, సూదుల సంపత్ గౌడ్, పుల్లెం రాజు, ఏవీజే జెమ్స్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శివారెడ్డి, కిరణ్, మోహన్ రాజు, నరసింహ, ఎండీ అంజాద్, యువజన నాయకులు పాల్గొన్నారు.

జీవన్ జ్యోతి స్కూల్ విద్యార్థులకు కార్పొరేటర్ అభినందనలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసీనగర్‌లో గల జీవన్ జ్యోతి హైస్కూల్‌లో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్వీట్ తినిపించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన జీవనజ్యోతి స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. 10/10 సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి భవిష్యత్తులో కూడా ఇలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వారు కోరుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, జీవన్ జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, లూయిస్, పోశెట్టిగౌడ్, విద్యార్థులు గణేష్, రత్నాకర్, రాకేష్, శిరీష, పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి



నవతెలంగాణ-మేడ్చల్

మున్సిపల్ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డులో రూ. 5లక్షలతో నిర్మించనున్న అంతర్గత మురుగు కాలువ పనులను వార్డు కౌన్సిలర్ సముద్రం సాయి కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్య తనిస్తూ మున్సిపల్ అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నట్టు తెలిపారు. మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ, బీటీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలతో దీర్ఘకాలిక ప్రజల ఇక్కట్లను తొలగిం చామని వెల్లడించారు. మంత్రి మల్లారెడ్డి సూచనలు, సహకారంతో పట్టణ రూపురేఖలు మార్చామని చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఏవైనా సమస్యలుం టే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహా రెడ్డి, ఇన్‌చార్జి ఆర్ఓ రామ్ చందర్, మున్సిపల సిబ్బంది, పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ ఆహ్వాన పత్రికలను అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**



ఇది యువ సంబురం

సీఎం కప్ మండల స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్

- రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ పోటీలు ఆరంభం
- ఐదు క్రీడాంశాల్లో పోటీలు షురూ



నవతెలంగాణ-హైదరాబాద్ : ' ఇది యువ సంబురం. గుడి, బడి మాదిరిగానే మైదానాలనూ గౌరవించాలి. యువత ఐక్యత, ఆరోగ్య తెలంగాణకు క్రీడలే కీలకమని' రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ డాక్టర్ ఈడిగ ఆంజనేయ గౌడ్ అన్నారు. సిఎం కప్ 2023 మండల స్థాయి పోటీల ఆరంభోత్సవంలో శాట్స్ చైర్మెన్ పాల్గొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన మండల స్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన శాట్స్ చైర్మెన్ సిఎం కప్ టోర్నీని అధికారికంగా ప్రారంభించారు. మండల ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఆంజనేయ గౌడ్ పోటీల ఆరంభం సందర్భంగా వాలీబాల్ ఆడి అలరించారు. కబడ్డీ పోటీలను ఆరంభించి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పోటీలను తిలకించారు. మండల స్థాయిలో సిఎం కప్ పోటీలు సోమ, మంగళ, బుధ వారాల్లో జరుగుతాయి. మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

క్రీడలకు పెద్దపీట : సిఎం కప్ 2023 మండల స్థాయి పోటీలను ఆరంభించిన శాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో క్రీడలకు పెద్దపీట వేసింది. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం, ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాల్లో 0.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుంది. యువత ఐక్యత, ఆరోగ్య తెలంగాణకు క్రీడలే కీలకం. 615 మండలాల్లో సిఎం కప్ పోటీలతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసింది. ఇది తెలంగాణ యువ సంబురం. ఇక నుంచి ప్రతి ఏడాది సిఎం కప్ పోటీలు నిర్వహిస్తాం. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శాట్స్ అకాడమీల్లో శిక్షణ ఏర్పాటు చేస్తామని' ఆంజనేయ గౌడ్ తెలిపారు.

పండుగలా పోటీలు : చీఫ్ మినిస్టర్ కప్ 2023 పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో మొదలయ్యాయి. 615 మండల కేంద్రాల్లో ఐదు క్రీడాంశాల్లో పోటీలు షురూ చేశారు. గజ్వేల్‌లో జరిగిన పోటీల ఆరంభోత్సవంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్‌లో జరిగిన పోటీలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు మండల స్థాయి పోటీల ఆరంభ కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పకడ్బందిగా ఏర్పాట్లు! : ఇక రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సిఎం కప్ పోటీలకు ఏర్పాట్లు పకడ్బందిగా సాగుతున్నాయి. నాలుగు రోజుల పాటు సాగే క్రీడా సంబురంలో 33 జిల్లాల నుంచి సుమారు 10,000 మంది క్రీడాకారులు రాజధానికి రానున్నారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు వసతి, బస, భోజన ఏర్పాట్లు సహా రాష్ట్ర క్రీడల నిర్వహణకు ఇప్పటికే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) 14 సబ్ కమిటీలను ఏర్పాటు చేసింది. పోటీలు నిర్వహించే స్టేడియాలు, క్రీడాకారులు బస చేసే హోటళ్లలపై శాట్స్ వీసీ అండ్ ఎండీ సందీప్ కుమార్ సుల్తానియ సోమవారం తన కార్యాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని, ఎటువంటి అడ్డంకులు రాకూడదని ఈ సందర్భంగా శాట్స్ అధికారులను ఆదేశించారు.

ప్రణీత్‌కు రూ.2.5 కోట్లు, నందినికి రూ.50 లక్షలు

చెస్ క్రీడాకారులకు సిఎం కెసిఆర్ భారీ నగదు ప్రోత్సాహకం





నవతెలంగాణ-హైదరాబాద్


పిన్న వయసులోనే చదరంగంలో రాణించి, తెలంగాణ రాష్ట్రం గర్వపడే విజయాలు సాధించిన ఉప్పల ప్రణీత్ (16), వీర్లపల్లి నందిని (19)లకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారీ నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. చెస్‌లో గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన ఐదో తెలంగాణ క్రీడాకారుడిగా నిలిచిన ఉప్పల ప్రణీత్‌ను సోమవారం డా.బిఆర్ అంబెడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ' ప్రణీత్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలి. ఉన్నత విజయాలు సాధించి భారత దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి. ప్రణీత్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రణీత్ రానున్న కాలంలో సూపర్ గ్రాండ్‌మాస్టర్‌గా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ, ఇతర ఖర్చుల నిమిత్తం రూ. 2.5 కోట్లను అందిస్తున్నామని' సిఎం కెసిఆర్ తెలిపారు. ప్రణీత్ తల్లిదండ్రులను ఈ సందర్భంగా కెసిఆర్ అభినందించారు.

ఇక అంతర్జాతీయ స్థాయిలో చెస్ క్రీడలో రాణిస్తున్న దళిత క్రీడాకారిణి వీర్లపలి నందినికి సైతం సిఎం కెసిఆర్ నగదు బహుమతి అందించారు. ప్రపంచ చెస్ సమాఖ్య నుంచి ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్‌గా గుర్తింపు పొందిన వీర్లపల్లి నందిని భవిష్యత్‌లో ఉన్నత విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రణీత్, నందినిలకు నగదు బహుమతి అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చూడాల్సిందిగా కార్యదర్శి భూపాల్‌రెడ్డిని సిఎం కెసిఆర్ ఆదేశించారు.

గిల్ శతక గర్జన

టాప్-2లో టైటాన్స్‌కు చోటు

ఛేదనలో హైదరాబాద్ చతికల



నవతెలంగాణ-అహ్మదాబాద్ : యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101, 58 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్) శతక విన్యాసంతో చెలరేగాడు. శుభ్‌మన్ గిల్ 56 బంతుల్లోనే ఐపీఎల్‌లో తొలి సెంచరీ నమోదు చేయగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ 34 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఐపీఎల్16 పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానం టైటాన్స్ ఖాయం చేసుకుంది. 189 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతులెత్తేసింది. పేసర్లు మహ్మద్ షమి (4/20), మోహిత్ శర్మ (4/28) చెలరేగటంతో సన్‌రైజర్స్ 59 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. హెన్రిచ్ క్లాసెన్ (64, 44 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్థ సెంచరీ పోరాటంతో హైదరాబాద్ గౌరవప్రద స్కోరు సాధించింది. అభిషేక్ (4), మార్క్‌రామ్ (10), త్రిపాఠి (1), సింగ్ (7), సమద్ (4), జాన్సెన్ (3) విఫలమయ్యారు. 20 ఓవర్లలో 9 వికెట్లకు హైదరాబాద్ 154 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ గిల్‌కు తోడుగా సాయి సుదర్శన్ (47, 36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించగా 20 ఓవర్లలో 9 వికెట్లకు 188 పరుగులు చేసింది.

ఇద్దరే అదరగొట్టారు : అహ్మదాబాద్‌లో టాస్ నెగ్గిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్ వృద్ధిమాన్ సాహా (0)ను తొలి ఓవర్లోనే భువనేశ్వర్ కుమార్ అవుట్ చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101)తో జతకలిసిన సాయి సుదర్శన్ (47) మూడో వికెట్‌కు 146 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు. తొమ్మిది ఫోర్ల సాయంతో 22 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్.. అదే ఊపులో కెరీర్ తొలి ఐపీఎల్ శతకం కొట్టాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్య (8), డెవిడ్ మిల్లర్ (7), రాహుల్ తెవాటియ (3), రషీద్ ఖాన్ (0), నూర్ అహ్మద్ (0), మహ్మద్ షమి (0) తేలిపోయారు. భువనేశ్వర్ కుమార్ ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. గిల్, సుదర్శన్ మెరుపులతో టైటాన్స్ 188 పరుగులు నమోదు చేసింది.

సాఫ్ట్ సిగ్నల్‌కు తెర

జూన్ 1 నుంచి ఐసీసీ కొత్త రూల్స్



దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) జూన్ 1, 2023 నుంచి సరికొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఇటీవల ప్రపంచ క్రికెట్‌లో దుమారానికి కారణమైన పలు సంఘటనలతో మేల్కొన్న ఐసీసీ క్రికెట్ కమిటీ.. పలు నిబంధనల్లో మార్పులు, చేర్పులకు సిద్ధమైంది. మ్యాచ్‌లో ఫీల్డర్ క్యాచ్ అందుకున్న సమయంలో క్యాచ్‌పై స్పష్టత కోసం ఫీల్డ్ అంపైర్లు సాఫ్ట్ సిగ్నల్ అనంతరమే మూడో అంపైర్‌ను సంప్రదించాలి. టీవీ రిప్లేలో ఫీల్డ్ అంపైర్ల సాఫ్ట్ సిగ్నల్‌ను తిరస్కరించేందుకు థర్డ్ అంపైర్‌కు ఆధారం దొరకపోతే.. అప్పుడు సాఫ్ట్ సిగ్నల్‌నే తుది నిర్ణయంగా పరిగణిస్తున్నారు. ఐసీసీ నూతన నిబంధనలతో ఇది మారనుంది. సాఫ్ట్ సిగ్నల్ (అవుట్, నాటౌట్) నిర్ణయం అవసరం లేకుండానే ఫీల్డ్ అంపైర్లు నేరుగా టీవీ అంపైర్‌కు నివేదిస్తారు. టీవీ అంపైర్ ఈ విషయంలో తుది నిర్ణయం ప్రకటిస్తారు. ఇక ఇటీవల ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లో నో బాల్‌కు విరాట్ కోహ్లి బౌల్డ్ అయ్యాడు. వికెట్లను తగిలిన బంతి బౌండరీకి చేరువగా వెళ్లటంతో కోహ్లి వికెట్ల మధ్య కీలక పరుగులు తీశాడు. దీనిపై అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. అప్పట్లో ఐసీసీ ఆ పరుగులను ఎక్స్‌ట్రాలుగా పరిగణించింది. కానీ, కొత్త రూల్స్ ప్రకారం నో బాల్ (ఫ్రీ హిట్)కు బ్యాటర్ బౌల్డ్ అయితే.. ఆ పరుగులు సైతం బ్యాటర్ ఖాతాలోకే వెళ్తాయి. దీనితో పాటు బ్యాటర్లకు చేరువగా ఫీల్డింగ్ చేసున్న ఫీల్డర్లు కచ్చితంగా ప్యాడ్లు, హెల్మెట్ ధరించాలనే నిబంధనను ప్రవేశపెట్టారు. జూన్ 7-11న ది ఓవల్ మైదానంలో జరిగే ఐసీసీ 2023 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ కొత్త నిబంధనల ప్రకారం జరుగనుంది. బారత్, ఆస్ట్రేలియా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడనున్న సంగతి తెలిసిందే. సౌరవ్ గంగూలీ సారథ్యంలోని ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీ నూతన నిబంధనలను రూపొందించగా.. ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ కమిటీ అంగీకారం తెలిపింది. ఐసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నూతన నిబంధనలకు ఆమోద ముద్ర వేసింది.

ఐపీఎల్‌లో నేడు
లక్నో X ముంబయి
వేదిక : లక్నో సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్,జియో సినిమాలో ప్రసారం

భారత్ నిష్క్రమణ

- 0-5తో మలేషియా చేతిలో ఓటమి
- సుదీర్మన్ కప్ ఫైనల్స్



సుజోవు (చైనా) : ప్రతిష్టాత్మక సుదీర్మన్ కప్ ఫైనల్స్ నుంచి భారత్ నిష్క్రమించింది. మలేషియా, చైనీస్ తైపీ, ఆస్ట్రేలియాతో కూడిన గ్రూప్-సిలో నిలిచిన టీమ్ ఇండియా.. గ్రూప్ దశలో తొలి రెండు జట్టు మ్యాచుల్లో దారుణ పరాజయాలు చవిచూసింది. పతకంపై ఆశలతో చైనాకు వెళ్లిన టీమ్ ఇండియా ఆరంభ రెండు మ్యాచుల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. సోమవారం మలేషియాతో జరిగిన జట్టు మ్యాచ్‌లో భారత్ 0-5తో పరాజయం పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, అశ్విని పొన్నప్ప జంట 16-21, 17-21తో పరాజయంతో మొదలెట్టగా.. మెన్స్ సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 16-21, 11-21తో, మెన్స్ డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి 18-21, 19-21, మహిళల డబుల్స్‌లో త్రిసా జాలి, పుల్లెల గాయత్రి 15-21, 13-21తో పరాజయాలు చవిచూశారు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు తొలి గేమ్‌ను 21-14తో నెగ్గి గెలుపు ఆశలు రేపినా.. తర్వాతి రెండు గేముల్లో 10-21, 20-22తో నిరాశపరిచింది. 0-5తో వైట్‌వాష్ పరాజయం చవిచూసిన భారత్ గ్రూప్ దశ దాటే అవకాశాలు కోల్పోయింది. తొలుత చైనీస్ తైపీతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 1-4తో ఓడిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా, భారత్ మ్యాచ్ ఇంకా జరుగలేదు. ఆస్ట్రేలియాపై భారత్ 5-0తో నెగ్గినా.. గ్రూప్-సి నుంచి ముందుకు వెళ్లే పరిస్థితులు లేవు.

'విక్టరీ' మధుసూదనరావు శత జయంతి ఉత్సవం

ప్రముఖ దర్శక దిగ్గజం విక్టరీ మధుసూదనరావు శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీరమాచినేని మధుసూదనరావు జూన్ 14, 1923లో జన్మించారు. ఆయన శత జయంతి ఉత్సవం జూన్ 11వ తేదీన హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లాలో జరుగనుంది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతల మండలి కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, 'మధుసూదన రావు వంటి మహానుభావుడి దగ్గర నేను శిష్యరికం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. యన్‌టిఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు ఇలా చాలా మంది స్టార్ హీరోలకు సూపర్‌హిట్‌లు ఇచ్చారు. మనిషిగా ఆయన మన ముందు లేకపోయినా దర్శకుడిగా ఆయన ప్రతిభ మరికొన్ని వందల యేళ్లు బతికే ఉంటుంది' అని చెప్పారు.

మధుసూదనరావు కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ,'మా అమ్మా, నాన్నలు కమ్యూనిజం భావాలుగల వ్యక్తులు. ఇద్దరూ ప్రజానాట్య మండలిలో పనిచేశారు. అందుకే వారికి ఆప్యాయతలు, ప్రేమలు తప్ప అంతస్తుల తారతమ్యాలు ఉండేవి కావు. ఆయన సినిమాల్లోని పాటలు, మాటలు ఎంతో అర్థవంతంగా ఉండేవి. పరిశ్రమ మనుగడకు నిర్మాతే ప్రాణమని భావించారు. ఆయన శత జయంతిని ఘనంగా జరుపుతున్నాం' అని తెలిపారు.



శివాజీరాజా, వాణిదేవి, కోదండరామిరెడ్డి

ఆగస్ట్ 12న దుబాయ్‌లో టీఎఫ్‌సీసీ నంది అవార్డులు

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ సహాయ సహకారాలతో తెలంగాణ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ - సౌత్ ఇండియా 2023' వేడుకలు ఆగస్టు 12న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించబోతున్నారు. దీని కోసం 13 మంది జ్యూరీ సభ్యులను ఎంపిక చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టియఫ్‌సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ,'2021-22 సంవత్సరంలో విడుదలైన చిత్రాల వాళ్లు టీఎఫ్‌సీసీ వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవచ్చు. దీని చివరి తేదీ జూన్ 15. ఆగస్టు 12న దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా నంది అవార్డులు ఇవ్వనున్నాం. మురళీ మోహన్, సుమన్, ప్రసన్న కుమార్, యస్.వి.



సుమన్, మురళీమోహన్, ఆర్.కె.గౌడ్, ప్రసన్నకుమార్, బి.గోపాల్

కృష్ణారెడ్డి, రోజా రమణి, శివాజీరాజా, బి.గోపాల్, విజయేంద్ర ప్రసాద్, మాదాల రవి, మిట్టపల్లి సురేంద్ర, రేలంగి నరసింహారావు, ఎం.వి.రాధాకృష్ణ, సెంథిల్, జర్నలిస్ట్ ప్రభు, శేఖర్ మాస్టర్ తదితరులు నంది అవార్డు జ్యూరీ కమిటీ సభ్యులు. వీరు సెలెక్ట్ చేసిన వారికి ఈ వేడుకల్లో గోల్డ్, సిల్వర్, బ్రోంజ్, కాపర్ అవార్డ్స్ ఇస్తారు. ఎన్టీఆర్ స్మారక అవార్డు, ఏఎన్ఆర్ స్మారక అవార్డు, సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డు, రెబల్ స్టార్ కృష్ణం రాజు స్మారక అవార్డు, అల్లు రామలింగయ్య స్మారక అవార్డు, దర్శకరత్న దాసరి నారాయణరావు స్మారక అవార్డు, కాంతారావు స్మారక అవార్డులతోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక అవార్డులను బహూకరించనున్నారు' అని చెప్పారు.

నవచిత్రం

రింగా రింగా రోసే..



సిమ్రాన్ చౌదరి, కార్తీక్‌రాజు

సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో వచ్చే సినిమాల్లో రొమాంటిక్, లవ్ ట్రాక్ సాంగ్స్ ఎక్కువగా ఉండవు. కానీ 'అథర్వ' చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్, సాంగ్స్ ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ క్యాచీ పాటను మేకర్లు విడుదల చేశారు. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో కార్తీక్‌రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు. మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి 'రింగా రింగా రోసే.. పిల్లా నిన్ను చూసే..' సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. శ్రీచరణ్ పాకాల బాణీ, కిట్టు విస్సాప్రగడ సాహిత్యం, జావెద్ అలీ గాత్రం అన్నీ చక్కగా కుదిరాయి. ఇక డ్యాన్స్ మాస్టర్ రాజ్ కృష్ణ కొరియోగ్రఫీ చూడచక్కగా ఉంది. ఈ సాంగ్ రిలీజ్ ఈవెంట్‌లో దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,'మేం విడుదల చేసిన టీజర్‌కు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ టీజర్‌లోనే ఇది ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ అని తెలియజేశాం. హీరో చిన్నతనం నుండి హీరోయిన్‌ను ప్రేమిస్తుంటాడు కానీ చెప్పలేక పోతాడు. ఆలా తన ఫీలింగ్‌ను సినిమాలో ఈ పాటతో చెప్పే ప్రయత్నం చేస్తాడు' అని అన్నారు.

వేసవిలో చల్లని చిరుగాలి లాంటి సినిమా..



నాని, సంతోష్ శోభన్, దుల్కర్ సల్మాన్

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకురాలిగా సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన చిత్రం 'అన్నీ మంచి శకునములే'. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ శిల్పకలావేదికలో ఆహ్లాదకరంగా జరిగింది. ఈ సందర్భంగా దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, వైజయంతి మా ఫ్యామిలీ లాంటి సంస్థ. వీరితో అవకాశం వస్తే వదులుకోను. సంతోష్ ఇందులో చాలా ఛార్మింగ్‌గా ఉన్నాడు. కామెడీ టైమింగ్ బాగుంది' అని అన్నారు.నాని మాట్లాడుతూ, 'దర్శకురాలు నందినీ స్పెషల్ మూవీ చేసింది. ఈ సినిమా ట్రైలర్ లడ్డూలా ఉంది. అన్ని శాఖలు బాగా కుదిరాయి. మాళవిక నటించిన 'ఎవడే సుబ్రహ్మణ్యం'కు మంచి పేరు వచ్చింది. సంతోష్‌లో చాలా ఈజ్ ఉంది. నందినికి మరో నాని సంతోష్ రూపంలో దొరికాడు. అందరికీ గుర్తుండేలా ఈ సినిమా స్పెషల్ మూవీ అవుతుంది.

18న మార్నింగ్ షోకు వస్తున్నాను. మీరూ రండి. రిలీజ్ కు ముందు అన్నీ మంచి శకునములే కనిపిస్తున్నాయి' అని చెప్పారు. నటి గౌతమి మాట్లాడుతూ,'సమ్మర్‌లో కూల్ సినిమా అంటున్నాం. కానీ ఫ్యామిలీలో గొడవలు ఉన్నాయి. అలాగే అన్నీ అంశాలు ఉన్న ఈ సినిమా హృదయాన్ని టచ్ చేస్తుంది' అని తెలిపారు. 'ఈ సినిమాతో 24 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇచ్చాను. సినిమా బాగా వచ్చింది. లెజెండ్రీ నటీనటులు నటించారు. ఇందులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు. నిర్మాత స్వప్నాదత్ మాట్లాడుతూ, 'ఈనెల 18న గొప్ప సినిమా మీ ముందుకు వస్తుంది. మన అమ్మమ్మగారి ఇంటికివెళ్లి మామిడికాయ తిన్నంత హ్యాపీ ఫీలింగ్ కలుగుతుంది' అని అన్నారు. 'నానితో 'అలా మొదలైంది' సినిమా తీశాను. ఈ రోజు తనతోపాటు దుల్కర్ ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉంది. వైజయంతిలో సినిమా చేయటం అదృష్టం. ఓ మంచి సినిమాని మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆశీర్వదించండి' అని చెప్పారు.

నాకు మొదటగా చెక్ ఇచ్చిన ప్రియాంక అక్కని మర్చిపోలేను. నా మొదటి సినిమాను నాని చూసినప్పుడు థియేటర్‌లో నిల్చుని చూశారు. అదేమిటంటే, తన సినిమా కూడా అలాగే చూస్తానని అన్నారు. ఆయన సపోర్ట్‌కు థ్యాంక్స్. ఇక దుల్కర్ సల్మాన్ చాలా నార్మల్‌గా ఉంటారు. నేను సీతారామం మ్యూజికల్ ఫేవరేట్ అయ్యాను. వైజయంతి మూవీస్ నుంచి చాలా నేర్చుకున్నాను. స్వప్న అక్క చాలా హార్డ్ వర్కర్. నందినీ రెడ్డి దర్శకత్వంలో నటించడం చాలా హ్యాపీగా వుంది. ఇంతమంది సీనియర్స్‌తో పనిచేయడం గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా చూశాక మీ మనసు తేలిక అవుతుంది.

- హీరో సంతోష్ శోభన్

నటిగా నాకు చక్కటి గౌరవాన్ని ఇచ్చారు. 'ఎవడే..' సినిమా నుంచి మంచి గ్రోత్ ఇచ్చారు. రాజేంద్రప్రసాద్, వాసుకీ, నరేష్ ఇలా అందరితో, ముఖ్యంగా సంతోష్‌తో నటించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా వేసవికి చిరుగాలిలా ఉంటుంది.

- హీరోయిన్ మాళవిక నాయర్

ప్రత్యక్ష దైవం షిర్డిసాయి

దత్త ఫిలిమ్స్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డిసాయిగా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ప్రత్యక్ష దైవం షిర్డిసాయి'. భానుచందర్, సీత ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్ర ఆడియో, వీడియో పాటల ప్రదర్శన ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. శ్రీభంసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత ఇన్ కంటాక్స్ ప్రిన్సిపల్ ఛీఫ్ కమీషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈ పాటల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దర్శకులు ఓం సాయి ప్రకాష్ మాట్లాడుతూ, 'సాయితత్వాన్ని ప్రచారం చేయడానికే తనను కర్ణాటక పంపించారు. మచ్చా రామలింగారెడ్డి సాయిపాత్రను ధరించి సాయిభక్తుల అనుభవాలతో చిత్రం తీయడం అభినందనీయం' అని చెప్పారు. చీఫ్ కమీషనర్ నరసింహప్ప మాట్లాడుతూ, 'సాయితత్వాన్ని జనంలోకి తీసుకొనిపోవడానికి సినిమా మీడియా బాగా ఉపయోగపడుతుంది. యువతరంలో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి ఈ చిత్రాన్ని మచ్చా రామలింగారెడ్డి నిర్మించడం గొప్ప విషయం. భక్తిరస చిత్రాన్ని యం.ఆర్.రెడ్డి నిర్మించడం అభినందనీయమని కమీషనర్ జీవన్ లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు కొండవీటి సత్యం, నిర్మాతలు వెంకట్, సుబ్బారావు, సంగీతదర్శకులు కిషన్ కవాడియా రేలంగి నరసింహారావు, పాటల రచయిత బిక్కికృష్ణ, ఎసిపి రామ్‌దాస్ తేజ, లయన్ డా.విజయ్ కుమార్, వి.డి.రాజగోపాల్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.



మచ్చా రామలింగారెడ్డి, సీత

ఛూ మంతర్ షురూ..

'ఛూ మంతర్' అంటూ మంత్రగాడు మంత్రం వేసి మాయ చేస్తాడని అందరికి తెలిసిన విషయమే. ఇలా మాయ చేయటానికి అద్వితీయ మూవీస్ పతాకంపై బి.కల్యాణ్ కుమార్‌ని దర్శకునిగా పరిచయం చేస్తూ వెంకట్ కిరణ్ కుమార్ కాళ్లకూరి నిర్మాతగా 'ఛూ మంతర్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చరణ్ లక్కరాజు, యశ శ్రీ జంటగా నటిస్తోన్న ఈ సినిమాని ఫిలింనగర్‌లోని కాఫీషాపులో లాంఛనంగా మేకర్స్ ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి 'ఎబిసిడి' చిత్ర దర్శకుడు సంజీవ్‌రెడ్డి క్లాప్‌నివ్వగా, నిర్మాత కిరణ్ తల్లి శ్రీలక్ష్మి కెమెరా స్విచ్చాన్ చేశారు. 'ఉరి' చిత్ర దర్శకుడు శ్రీనివాస్ తొలిషాట్‌కు దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'తొలిషెడ్యూల్ రెగ్యులర్ చిత్రీకరణ ఈ రోజునుండి స్టార్ట్ చేస్తాం. ఇదే బ్యానర్‌లో నిర్మించిన 'గ్రే' సినిమా ఈనెల 26న రిలీజ్ చేస్తున్నాం. రెండవ సినిమాగా 'హాష్‌టాగ్ కృష్ణారామ' చిత్రాన్ని, ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న 'ఛూ మంతర్'ని మా బ్యానర్లో మూడో సినిమాగా నిర్మిస్తున్నాం' అని చెప్పారు.



చరణ్ లక్కరాజు, యశ శ్రీ

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.